PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 80 | విజయవాడ, మంగళవారం 22 అక్టోబర్ 2024 | 6 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 22 October 2024 | Rs

సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యతనివ్వాలి

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించాలి : ఎంఎ గఫూర్
- 'అనంత' కలెక్టరేట్ ఎదుట మహాధర్నా

3



సత్తా చాటిన యువ భారత్

- యుఎఇపై ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం
- ఎమర్జింగ్ ఆసియాకప్

6



గుంటూరు విజ్ఞాన మందిరంలో మాట్లాడుతున్న బివి రాఘవులు

కార్పొరేట్ల కోసమే జమిలి

రాష్ట్రాల హక్కులను హరించడమే లక్ష్యం : బివి రాఘవులు

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

పెట్టుబడిదారులకు మేలు చేసేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జమిలి ఎన్నికల నినాదాన్ని తెచ్చారని సిపిఎం పోలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు అన్నారు. విఐ.లెనిన్ శత వర్ధంతి సందర్భంగా సమకాలీన రాజకీయ పరిణామాలపై సిపిఎం ఆధ్వర్యంలో గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సోమవారం నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. సభకు సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు అధ్యక్షత వహించారు. రాఘవులు ప్రసంగిస్తూ దేశంలో అన్ని రకాల ఎన్నికలనూ ఒకేసారి నిర్వహించేందుకు హేతుబద్ధతలేని సాకులను మోడీ ప్రభుత్వం చెబుతోందన్నారు. ప్రస్తుతం పార్లమెంటు ఎన్నికలను ఒకే దఫాలో నిర్వహించలేక ఏడు దఫాల్లో నిర్వహిస్తున్న ప్రభుత్వం అన్ని రాష్ట్రాల అసెంబ్లీ, పార్లమెంటు, స్థానిక సంస్థల ఎన్నికలు ఒకేసారి ఎలా నిర్వహించగలదని ప్రశ్నించారు. ఇప్పటికే పోలీసు బలగాలు సరిపోక ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి పంపుతున్నారని, జమిలి ఎన్నికలను మిలటరీ ఆధ్వర్యంలో జరుపుతారా అని ప్రశ్నించారు. ఒకే దేశం, ఒకే భాష, ఒకే సంస్కృతి, ఒకే వివాహ వ్యవస్థ ఉండేలా బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ కుట్రలు చేస్తున్నాయన్నారు. ఒకవైపు రాష్ట్రాల హక్కులను హరిస్తోన్న కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికలతో ప్రాంతీయ పార్టీలన్నింటినీ తమ గుప్పిట్లో పెట్టుకునేందుకు ఎత్తుగడ వేస్తోందన్నారు. కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు మేలు చేసేందుకు ఈ విధానాలు కొనసాగుతున్నాయని, ఇందులో భాగంగా అన్ని వ్యవస్థలకూ దేశం మొత్తం ఒకే కోడ్ నెంబరు కేటాయించే ప్రక్రియ జరుగుతోందని వివరించారు. తద్వారా పెట్టుబడిదారులు ఎక్కడి నుంచి అయినా ఏమైనా కొనుగోలు చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. తద్వారా స్థానిక మార్కెట్లను, రైతులను దెబ్బతీస్తారని తెలిపారు. జమిలీ ఎన్నికలు జరిగితే దేశంలో ప్రజాస్వామ్యం అంతరించిపోయి నియంతృత్వం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. హిట్లర్ మాదిరిగా ఒకే నాయకుడు ఉండేలా బిజెపి వ్యూహరచన చేస్తోందన్నారు. ఈ ఎన్నికలు అధ్యక్ష తరహా పాలనకు నాంది పలుకుతాయని తెలిపారు. వక్ఫ్ చట్టం సవరణల పేరుతో ముస్లిములను భయపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. మోడీ విదేశాంగ విధానం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోందన్నారు. క్రూడాయిల్‌ను 85 శాతం విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని, కానీ ఏ దేశంతోనూ మోడీ విధానం సరిగా లేదని తెలిపారు. ఒకవైపు రష్యాతో సఖ్యతగా ఉంటున్నట్టు నటిస్తూ మరోవైపు ఉక్రెయిన్ అధ్యక్షుడితో సయోధ్యగా ఉంటారని అన్నారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని వ్యతిరేకించకుండా అమెరికా సామ్రాజ్యవాదానికి మోడీ బలపరుస్తున్నారని తెలిపారు. పాలస్తీనాపై దాడి చేస్తున్న మిగతా 5లో

హడ్కో నుండి రూ.11 వేల కోట్లు

- అమరావతికి అప్పు
- ఇప్పటికే రూ.15 వేల కోట్ల ప్రపంచబ్యాంకు రుణం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అమరావతి రాజధాని నిర్మాణానికి సంబంధించి సిఆర్‌డిఎకు రూ.11 వేల కోట్లు ఇచ్చేందుకు హడ్కో ముందుకు వచ్చింది. ఇప్పటికే ప్రపంచ బ్యాంకు రూ.15 వేల కోట్లు ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. దీంతో మొత్తం రూ.26 వేల కోట్లు అమరావతి నిర్మాణం కోసం సమకూరనున్నాయి. సోమవారం పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ సింఘాల్ ఢిల్లీలో హడ్కో సిఎండి సింజయ్‌కులశ్రేష్ట, విజయవాడ రీజనల్ చీఫ్ బిఎస్‌ఎన్ మూర్తి పాల్గొన్నారు. అమరావతికి సంబంధించిన ప్రభుత్వ ఆలోచనను మంత్రి వారికి వివరించారు. దీనిపై సంతృప్తి చెందిన అధికారులు రూ.11 వేల కోట్లు సిఆర్‌డిఎకు ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు. మొత్తం అమరావతి నిర్మాణానికి రూ.54 వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. మొదటిదశ పనులకు రూ.26 వేల కోట్లు అవుతుందని నివేదిక తయారు చేశారు. దీనిలో ప్రభుత్వ కార్యాలయాల కాంప్లెక్స్ నిర్మాణం, ల్యాండ్ పూలింగులో రైతులకు ఇచ్చిన ప్లాట్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, రోడ్లు, డ్రెయినేజీ, తాగునీటి సదుపాయం వంటి పనులు ఉన్నాయి. చర్చల అనంతరం మంత్రి స్పందిస్తూ నిధుల విడుదలైతే పనులు వేగవంతం అవుతాయని ఆనందం వ్యక్తం చేశారు. అతి త్వరలో అమరావతి పూర్తిస్థాయి రూపురేఖలు సంతరించుకుంటుందని అన్నారు.

విచారణ, బెయిలు లేకుండా 1,500 రోజులుగా జైల్లోనే...

5

గత ప్రభుత్వ తప్పిదాలే..

- డయేరియా మరణాలపై పవన్ కల్యాణ్
- బహిరంగ మలవిసర్జన కూడా కారణమే
- గుర్లలో పర్యటన
- బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి- విజయనగరం ప్రతినిధి

'గత ప్రభుత్వ తప్పిదాలు మాకు వారసత్వంగా వచ్చాయి. అవి మమ్మల్ని వెంటాడుతున్నాయి. అందుకే రాష్ట్ర వ్యాప్తంగా ఈ దుస్థితి.' అని డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. డయేరియాతో మరణాలు సంభవించిన విజయనగరం జిల్లా గుర్ల గ్రామంలో సోమవారం ఆయన పర్యటించారు. తొలుత నెల్లిమర్ల మండలం ఎస్‌ఎస్‌ఆర్ పేట వద్ద చంపావతి నదిలోగల పంపుహౌస్‌ను ఆయన పరిశీలించారు. గుర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో చికిత్స పొందుతున్న డయేరియా బాధితులను పరామర్శించారు. గ్రామస్తులతో ముఖాముఖి మాట్లాడారు. అతిసార వ్యాప్తి కారణాలపై జిల్లా కలెక్టర్ ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ' గత ఐదు సంవత్సరాలుగా పంచాయతీ రాజ్ నిధులను, 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులను సద్వినియోగం చేసి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదు.' అని అన్నారు. గత ప్రభుత్వంమీద తప్పు నెట్టేసే ఉద్దేశ్యం లేదంటూనే ఆయన ఈ ఆరోపణలు చేశారు. 'మేం వచ్చి మూడు నెలలైంది. వంద రోజులు పూర్తి చేసుకున్నాం. ఈ క్రమంలో నేను చేసిన అనేక సమీక్షల్లో ప్రతి చోట ఇదే స్థితి. ఎందుకంటే, గత ప్రభుత్వం చేసిన తప్పులు, వారు చేసిన ఘోర తప్పిదాలు మాకు వారసత్వంగా సంక్రమించాయి. ఎక్కడి కెళ్ళినా వెంటాడుతున్నాయి.' అని అన్నారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో ఫిల్టర్ బెడ్స్ కూడా మార్చలేదని అన్నారు. '500 కోట్లో..700 కోట్లో పెట్టి రుషికొండ ప్యాలెస్ కట్టారు. అదే బడ్జెట్ ఉంటే ప్రతి చోటా ఫిల్టర్ బెడ్స్ పెట్టడానికి అకాశం ఉండేది . ప్రతిచోటా రక్షిత మంచినీరు అందేది.' అని అన్నారు. '15వ ఫైనాన్స్ కమిషన్ నిధులును దుర్వినియోగం చేశారు. ఏ విధంగా చేశారో బయటకు తీసుకురావాలి. పంచాయతీ నిధులను ఏ రోజూ మిగతా 5లో



గుర్ల సిహెచ్‌సిలో డయేరియా రోగులను పరామర్శిస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

ప్రభుత్వానిదే బాధ్యత

- గుర్లను రెడ్‌జోన్‌గా ప్రకటించాలి : బొత్స

ప్రజాశక్తి- విజయనగరం టౌన్

గుర్లలో డయేరియా మరణాలకు రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యతని మాజీ మంత్రి, శాసనమండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. పవన్ కల్యాణ్ పర్యటన అనంతరం మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య నివాసంలో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డయేరియా మరణాలకు ప్రభుత్వ నిర్లక్ష్యం, మానవ తప్పిదమే కారణమని చెప్పారు. సరైన సమయంలో ప్రభుత్వం స్పందించకపోవడం వల్లే సమస్య తీవ్రతరం దాల్చిందని తెలిపారు. డయేరియా ప్రబలిన గుర్ల, మరో ఏడు గ్రామాలను రెడ్ జోన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. గుర్లలో డయేరియా విజృంభణపై తెలుగుదేశం కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు ఖర్చు చేయక నిర్వహణ లోపం అని ఒక సారి, ఫిల్టర్ పాయింట్స్ కూడా మార్చలేదని మరోసారి చెబుతున్నారని అన్నారు. తాము డయేరియా మరణాల గురించి మాట్లాడుతుంటే పవన్ కల్యాణ్ రుషికొండ పర్యటించి అక్కడి భవనాల కోసం 500 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అంటున్నారని చెప్పారు. తక్షణమే డయేరియా వ్యాప్తి చెందిన గ్రామాల్లో ట్యాంకర్లతో నీటిని సరఫరా మిగతా 5లో

శాంతి భద్రతలకే తొలి ప్రాధాన్యత

- పోలీస్ సంక్షేమానికి ఏడాదికి రూ.20కోట్లు
- ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు హిందూపురం, బద్వేల్, బాపట్ల ఘటనలు : సిఎం చంద్రబాబునాయుడు



పోలీస్ అమర వీరులకు నివాళులర్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడటమే తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. విజయవాడ ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియంలో సోమవారం పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అమర వీరులకు ముఖ్యమంత్రి తొలుత నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ పోలీసుల సంక్షేమం అనేది తమ ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు. ఇకపై ప్రతి ఏడాది పోలీస్ సంక్షేమానికి రూ.20కోట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. తమ నాలుగు నెలల పాలనలోనే పోలీస్ శాఖకు రూ.100కోట్లు ఇచ్చామని, రానున్న రోజుల్లో 6100 పోలీస్ కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేస్తామని సిఎం వెల్లడించారు. పోలీస్ వ్యవస్థను పటిష్ట యంత్రాంగంగా తయారు చేస్తామని, దీనికోసం ఆధునిక సాంకేతికతను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రాష్ట్రంలో జీరో క్రైమ్ ఉండాలని, ఎవరైనా నేరాలు చేయాలంటే భయపడే పరిస్థితి రావాలని అన్నారు. పోలీస్ శాఖకు రాజకీయాల ముసుగును తొలగిస్తామని అన్నారు. విధి నిర్వహణలో సీనియర్ పోలీస్ అధికారులు సైతం ప్రాణ త్యాగం చేశారని చెబుతూ ఐపిఎస్ అధికారులు కెఎస్ వ్యాస్, పరదేశినాయుడు, ఉమేష్‌చంద్రలను ముఖ్య మంత్రి గుర్తుచేసుకున్నారు. హిందూపురం, బాపట్ల, బద్వేల్ ఘటనల్లో త్వరిత గతిన నేరస్తులను శిక్షించేందుకు వీలుగా ఈ మూడు సంఘటనలను ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు అప్పగిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం హయాంలో కక్ష సాధింపులు, రాజకీయ వేధింపులకు పోలీస్ వ్యవస్థను ఉపయోగించుకున్నారని, అలాంటి పనులకు ఐపిఎస్ వ్యవస్థను ఉపయోగిం చారని అన్నారు. గత ఐదేళ్ల పాలనలో అప్పటి సిఎం రూ.12కోట్లతో తన ఇంటికి కంచె వేసుకున్నారని చెప్పారు పోలీస్‌శాఖ లోనే రూ.763 కోట్లు బిల్లులు పెండింగ్‌లో పెట్టి వెళ్లిపోయిందని సిఎం తెలిపారు. రాష్ట్ర హోమ్‌శాఖమంత్రి అనిత మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాల ఫలితమే సమాజానికి స్వేచ్ఛ అని అన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకుని సైబర్ నేరాలను నియంత్రించడం జరుగుతుందన్నారు. ఈ సభలో డిజిపి ద్వారకా తిరుమల రావు ప్రసంగించారు.

నాలుగున్నరేళ్ల ప్రతిష్టంభనకు తెర!

- గాల్వాన్ ఘటనకు ముందున్న స్థితి పునరుద్ధరణ
- సరిహద్దుల్లో గస్తీపై భారత్, చైనా ఒప్పందం


న్యూఢిల్లీ : ఇరు దేశాల సరిహద్దుల్లో గస్తీకి సంబంధించి 2020 మేలో గాల్వాన్ ఘటనకు ముందున్న స్థితిని పునరుద్ధరించాలని భారత్, చైనా నిర్ణయించాయి. ఈ మేరకు ఇరు దేశాల మధ్య ఒక ఒప్పందం కుదిరిందని, సరిహద్దులకు ఇరువైపులా 50వేల నుండి 60వేల వరకు మోహరించి ఉన్న బలగాలను ఉపసంహరించుకునేందుకు అంగీకరించాయని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. "మేము పెట్రోలింగ్‌పై ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నాం. 2020 మే నెలకు ముందున్న స్థితికి తిరిగి వెళ్లాము" అని విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ అంతకు ముందు ఒక టీవీ చానెల్‌తో అన్నారు. భారత్, చైనా దౌత్యవేత్తలు, సైనిక ప్రతినిధులు వివిధ వేదికలపై చర్చలు జరుపుతూ వచ్చారని, వాటి ఫలితంగా వాస్తవాధీన రేఖ పొడవునా గస్తీ ఏర్పాట్లపై ఒప్పందం కుదిరిందని మిస్రి చెప్పారు. ఇప్పటివరకు అపరిష్కృతంగా వున్న డెమ్‌చాక్, డెప్సాంగ్ ప్రాంతాలపై కూడా ఇప్పుడు ఒప్పందం కుదిరింది. దీంతో 2020 ఏప్రిల్ నుండి రెండు దేశాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభన పరిష్కారమవుతుందని భావిస్తున్నారు. ఒప్పందం వివరాలను విదేశాంగ శాఖ వెల్లడించలేదు. 2020కి ముందు నాటి యథాతథ స్థితికి వస్తుందా లేదా అనేది కూడా తెలియరాలేదు. ఇటీవల ఏర్పాటు చేసిన బఫర్ జోన్‌లు గస్తీ ప్రయోజనాల కోసం కొనసాగుతాయా లేదా అనేది తెలియరాలేదు. చర్చించిన అంశాలపై ఒప్పందం కుదిరిందని మిస్రి చెప్పారు. మంగళవారం జరగనున్న బ్రిక్స్ సదస్సు కోసం భారత ప్రధాని మోడీ రష్యా వెళ్లనున్న నేపథ్యంలో మిస్రి ప్రకటన వెలువడింది. ఈ సదస్సుకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ కూడా హాజరు కానున్నారు. బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో మోడీ, జిన్‌పింగ్ భేటీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అందువల్లే ఈ ఒప్పందం వివరాలను ఇప్పుడు ప్రకటించినట్లు కనిపిస్తోంది.

బెంగాల్, ఒడిశాలకు తుపాను ముప్పు

- 24న తీరం తాకే అవకాశం

కొల్‌కతా: బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం వాయుగుండంగా మారనుందని న్యూఢిల్లీలోని తుపాను హెచ్చరికల విభాగం (ఐఎండి) తెలియజేసింది. ఈ తుపానుకు దానా అని నామకరణం చేశారు. ఇది గురువారం ఉదయం ఉత్తర ఒడిశా, బెంగాల్ మధ్య తీరం దాటే అవకాశముందని ఐఎండి తెలిపింది. ఈ దానా తుపాను ప్రభావం వల్ల పశ్చిమ బెంగాల్‌లో ఉత్తర, దక్షిణ 24 పరగణాలు, తూర్పు, పశ్చిమ మేదినిపూర్, హౌరా, హుగ్లీ, కొల్‌కతా, బంకూరా, ఒదిశాలోని పూరిలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయి. తుపాను తీరం తాకే సమయంలో గంటకు 100 నుంచి 120 కి.మీ వేగంతో గాలులు వీయవచ్చని వాతావరణ హెచ్చరికల విభాగం తెలిపింది. వరదలు వచ్చే ప్రమాదమున్నందున సముద్రంలో వేటకు వెళ్లినవారు 23వ తేదీలోగా తీరానికి చేరుకోవాలని అధికారులు సూచించారు.

వియత్నాం నూతన అధ్యక్షుడిగా లుయాంగ్ క్యూంగ్ ఎన్నిక



హనోయి: వియత్నాం సోషలిస్టు రిపబ్లిక్ కొత్త అధ్యక్షుడిగా లుయాంగ్ క్యూంగ్ ఎన్నికయ్యారు. పార్ల మెంటు సభ్యులు సోమవారం నాడిక్కడ సమావేశమై ఆయనను ఈ పదవికి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 67 ఏళ్ల లుయాంగ్ ప్రస్తుతం పార్టీ కేంద్ర కమిటీ, సెక్రటేరియట్‌లో శాశ్వత సభ్యుడిగాను, పొలిట్‌బ్యూరో సభ్యుడిగాను ఉన్నారు. ఆయన 1975లో సైన్యంలో చేరారు. 2011 జనరల్ డిపార్టు మెంట్ ఆఫ్ పాలిటిక్స్ వైస్ సడైరక్టర్‌గాను, 2016లో డైరక్టర్‌గాను బాధ్యతలు నిర్వహించారు. . ఈ ఏడాది మేలో త్రువాంగ్ తి మై స్థానంలో ఆయనను కేంద్ర కమిటీ సెక్రటేరియన్ శాశ్వత సభ్యునిగా పొలిట్‌బ్యూరో నియమించింది.. అధ్యక్షుడి హోదాలో ఆయన తొలి ప్రసంగం చేస్తూ, దేశ ప్రజలకు, రాజ్యాంగానికి కచ్చితంగా విధేయతతో ఉంటానని, రాజ్యాంగంలో పేర్కొన్న విధులను, పార్టీ , ప్రభుత్వం, ప్రజలు అప్పగించిన బాధ్యతలను నెరవేర్చడానికి శక్తి వంచనలేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



రాష్ట్రస్థాయి వర్కుషాపులో మాట్లాడుతున్న కృష్ణప్రసాద్

తీరుమారని మోడీ సర్కారు

- వ్యవసాయాన్ని కార్పొరేట్లకు వేగంగా కట్టబెట్టే ప్రయత్నం
- నవంబరు 26న దేశ వ్యాప్త ఆందోళనలు
- రైతులకు ప్రతినెలా రూ.10 వేల పింఛను ఇవ్వాలి
- ఎఐకెఎస్ నాయకులు కృష్ణప్రసాద్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రైతాంగ మహా పోరాటం తరువాత కూడా వ్యవసాయ రంగంపై కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వ తీరు ఏ మాత్రం మారలేదని అఖిల భారత కిసాన్ సభ సంయుక్త కార్యదర్శి పి.కృష్ణప్రసాద్ అన్నారు. విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఎపి రైతు సంఘం ఆధ్వర్యాన సోమవారం జరిగిన రాష్ట్రస్థాయి వర్కుషాపులో ఆయన మాట్లాడుతూ రైతుల పోరాటంతో మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేసినప్పటికీ, ఏదో ఒక రూపంలో ఆ విధానాలను కొనసాగిస్తోందని చెప్పారు. వ్యవసాయాన్ని కార్పొరేటకు వేగంగా కట్టబెట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. దేశవ్యాప్తంగా 9.3 కోట్ల మంది రైతులను కార్పొరేట్ వ్యవసాయం కిందకు తీసుకురానుందని చెప్పారు. రాష్ట్ర జాబితాలో ఉన్న సహకార మిగతా 5లో


ఆటోను ఢీకొన్న ప్రయివేట్ బస్సు

- నలుగురు దుర్మరణం
- చనిపోయిన బంధువును చూసి వస్తుండగా ప్రమాదం

ప్రజాశక్తి- కలకడ (అన్నమయ్య జిల్లా)




అన్నమయ్య జిల్లాలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం... సంబేపల్లి మండలం వంగిమళ్లవారిపల్లెలో చనిపోయిన తమ బంధువును చూసేందుకు రాయచోటి నుండి ఆటోలో కలికిరి మండలం దూదేకులవారిపల్లెకు చెందిన కొందరు, నెల్లిమందుకు చెందిన కొందరు వెళ్లారు. తిరిగి వస్తుండగా కలకడ మండలంలోని చిత్తూరు-కర్నూలు జాతీయ రహదారిలో ఇందిరమ్మ కాలనీ సమీపంలో వారి ఆటోను ప్రయివేటు ట్రావెల్ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలోని పకీర్ బి, బుజ్జమ్మ, ఖాదర్ వలీ, నూరుల్లా అక్కడికక్కడే మృతి చెందారు. యథానుల్లా, దిల్షాద్, సారాలకు తీవ్ర గాయాల య్యాయి. వారిని పోలీసులు 108 వాహనంలో ఆస్పత్రికి తరలించారు. దిల్షాదు, యథానుల్లా పరిస్థితి విషమంగా ఉంది. సంఘటనా స్థలాన్ని రాయచోటి డిఎస్‌పి కృష్ణమోహన్, సిఐ గురునాథ. ఎస్ఐ రామాంజనేయులు పరిశీలించి సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



అర్హులందరికీ ఉచిత సిలిండర్లు

- దీపావళి నుండి ప్రారంభిస్తున్నట్లు సిఎం ప్రకటన



ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

దీపావళి నుండి రాష్ట్రవ్యాప్తంగా అమలులోకి రానున్న ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని అర్హులందరికీ అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. సోమవారం ఉదయం సచివాలయంలో పౌరసరఫరాలశాఖ మీద ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాలుగు నెలల కాలంలో ఒకటి చొప్పున ఉచిత సిలిండర్‌ను ఎప్పుడైనా తీసుకోవచ్చని అన్నారు. ఈ పథకం అమలు గొప్ప ముందడుగు అని చెప్పారు. సిలిండర్ తీసుకున్న లబ్ధిదారులకు రెండు రోజుల్లో వారి ఖాతాల్లో సబ్సిడీ జమ చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. గతంలో మహిళలకు ఖర్చు తగ్గించాలని దీపం పథకం తెచ్చామని, ఇప్పుడు మూడు సిలిండర్ల పథకం కూడా వారికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. వంటగ్యాస్ కోసం వెచ్చించే డబ్బును గృహిణులు ఇతర అవసరాల కోసం వాడుకోవచ్చని అన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్కరికీ ఈ పథకం అందలేదనే విమర్శ లేకుండా కట్టుదిట్టంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని పేర్కొన్నారు. తొలుత పౌరసరఫరాలశాఖ కార్యదర్శి వీరపాండ్యన్ ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ఇచ్చారు. గ్యాస్ సిలిండర్ రిటైల్ మార్కెట్ ధర రూ.876 కాగా కేంద్ర ప్రభుత్వం సిలిండర్‌కు రూ.25 సబ్సిడీ ఇస్తోందని, దీంతో సిలిండర్ ధర రూ.851 అని పేర్కొన్నారు. ఏడాదికి మూడు ఉచిత సిలిండర్ల పంపిణీ వల్ల రూ.2684 కోట్లు ఐదేళ్లలో రూ.13,423 కోట్లు ఖర్చవుతుందని వివరించారు.

ఇసుక తవ్వకం, లోడింగ్‌లపై సమీక్షలు తప్పనిసరి

ఇసుక రీచ్‌లలో తవ్వకం, లోడింగ్ ప్రక్రియను ప్రైవేటు ఏజెన్సీలకు కేటాయించినందున అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ ప్రక్రియ మొత్తాన్ని జిల్లా స్థాయి శాండ్ కమిటీలు పారదర్శకంగా నిర్వహించేలా పర్యవేక్షించాలన్నారు. ఉచిత ఇసుకపై సచివాలయంలో గనులు, భూగర్భ వనరులశాఖ అధికారులతో ఆయన సోమవారం సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. ఇసుక పాలసీని ఎవరైనా, ఎక్కడైనా దుర్వినియోగం చేసినట్లయితే తీవ్ర చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇసుక అక్రమ తవ్వకాలపై సామాన్యులు సైతం ఫిర్యాదు చేసేలా ప్రత్యేక వ్యవస్థను తీసుకురావాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. అంతర్రాష్ట్ర ఇసుక సరఫరాను అడ్డుకోవడమే లక్ష్యంగా చెన్నై, హైదరాబాద్, బెంగళూరు మార్గాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటుచేసి, సిసిటివిల సహాయంతో నిరంతరం వీటిని పర్యవేక్షించాలన్నారు. ఇసుక అందుబాటులో లేని జిల్లాల్లో స్టాక్ యార్డుల నుంచి సరఫరా చేయాలన్నారు. ఉచిత ఇసుకను అందించడమే లక్ష్యంగా సీనరేజ్ రద్దు చేశామన్నారు. సొంత అవసరాలకు గ్రామ పంచాయతీల పరిధిలో మాత్రమే ట్రాక్టర్లతో ఇసుక తరలింపునకు అనుమతినిచ్చామన్నారు. వీరు గ్రామ సచివాలయాల్లో తప్పకుండా వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

రాష్ట్రాన్ని డ్రోన్ రాజధానిగా చేస్తాం

డ్రోన్ రంగంలో రాష్ట్రాభివృద్ధికి దిశానిర్దేశం చేసేలా అమరావతి డ్రోన్ సమ్మిట్ నిర్వహించాలని అధికారులకు చంద్రబాబు సూచించారు. డ్రోన్ కార్పొరేషన్‌పై సమీక్షను సచివాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సమ్మిట్‌లో యువతను పెద్ద సంఖ్యలో భాగస్వాములను చేయాలన్నారు. కీలక ఉపన్యాసాలను క్రోడీకరించి రాష్ట్రాన్ని డ్రోన్ రాజధానిగా చేయడానికి దోహదపడేలా కసరత్తు చేయాలన్నారు. డ్రోన్లు, సిసి కెమెరాలు, ఐఒటి, వాట్సాప్‌లను అనుసంధానం చేయడంతో రియల్‌టైమ్‌లో సమస్యలను పర్యవేక్షించడమే కాకుండా పరిష్కరించడం సాధ్యమవుతుందన్నారు. ఏఏ రంగాల్లో డ్రోన్లు ఉపయోగించుకోవచ్చనే అంశంపై స్పష్టత ఉండాలన్నారు. ఇందుకోసం డ్రోన్లను ఉపయోగించుకునే అవకాశాలున్న శాఖల ఉన్నతాధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేసి అధ్యయనం చేయాలన్నారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగంతో అద్భుత ఫలితాలు ఉంటాయని చెప్పారు. భూసార పరీక్షలు, దిగుబడి అంచనా, పంటంతా మందులు పిచికారి చేయకుండా తెగులు సోకిన చోటే పిచికారి చేయడంతో వ్యయాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. విద్యుత్ లైన్లు, రహదారుల పర్యవేక్షించడానికి, ఇతర పలు రంగాల్లో కూడా వీటిని వినియోగించుకోవచ్చన్నారు. ఈ సమావేశంలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పనశాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి, సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్, డ్రోన్ కార్పొరేషన్ కార్యదర్శి సురేష్ కుమార్, ఎమ్‌డి దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నెలలో డ్రోన్ పాలసీ సిద్ధం : డ్రోన్ కార్పొరేషన్ కార్యదర్శి సురేష్ కుమార్

ఎపి డ్రోన్ పాలసీని నవంబరు చివరి నాటికి సిద్ధం చేయనున్నట్లు డ్రోన్ కార్పొరేషన్ కార్యదర్శి ఎస్ సురేష్‌కుమార్ తెలిపారు. సచివాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. అమరావతి డ్రోన్ సమ్మిట్‌లో భాగంగా తొలిరోజు నిర్వహించే డ్రోన్ కాన్ఫరెన్స్‌లో రెండు ఎంఒయులపై సంతకాలు చేయనున్నట్లు తెలిపారు. క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియాతో చేసుకునే ఒప్పందంతో ఎపి డ్రోన్ కార్పొరేషన్ కూడా సర్టిఫైడ్ ఏజెన్సీగా రూపొందించి డ్రోన్ పైలెట్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. అదేవిధంగా తిరుపతి ఐఐటితో నాలెడ్జ్ ఎంఒయు కుదుర్చుకోనున్నట్లు చెప్పారు. ఎంఒయుల కోసం చాలా సంస్థల నుంచి దరఖాస్తులు వస్తున్నందున, వీటిని అధ్యయనం చేసి ఒక విధానం ప్రకారం ఎంఒయులు చేసుకోనున్నట్లు చెప్పారు. డ్రోన్ ఎకో సిస్టమ్ కోసం స్ట్రాటజీ ఫ్రేమ్ వర్క్ కాన్సెప్ట్ పేపర్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపారు.

'ఇక్కడ నుంచి సీ వ్యూ బాగుంది'

- రుషికొండ ప్యాలస్‌పై డిప్యూటీ సిఎం పవన్

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో, మధురవాడ

విశాఖ రుషికొండ ప్యాలెస్‌పైకి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె పవన్ కల్యాణ్ సోమవారం అడుగు పెట్టారు. రుషికొండ భవనాలకు ఎదురుగా సెల్ఫీ దిగారు. ఆయన సెల్ఫీ తీసుకుంటున్న సమయంలో వేరొకరు పవన్‌ను ఫొటోలు తీశారు. అకస్మాత్తుగా విశాఖ రుషికొండపైకి వచ్చిన పవన్ భవనాల లోపలకు వెళ్లకుండా కొండపై నుంచే ఏడు భవంతులను కాలినడకన తిరుగుతూ తిలకించారు. సీ వ్యూను చూస్తూ బాగుందంటూ కితాబిచ్చారు. జగన్ హయాంలో రాష్ట్ర టూరిజం శాఖ ఆధ్వర్యాన సుమారు రూ.500 కోట్లతో విశాఖలోని 'రుషికొండ'పై నిర్మాణమైన ఏడు భవంతుల ప్యాలెస్‌ను గుర్ల మండలం పర్యటన అనంతరం తిరుగు ప్రయాణంలో పవన్ పరిశీలించారు. కొండపై పనిచేస్తున్న కార్మికులతో కాసేపు ముచ్చటించారు.

పోలీస్ త్యాగాలు మరవలేనివి

శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు సిబ్బంది చేసే త్యాగాలు మరువలేనివని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పోలీసు సిబ్బంది సేవలను గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు.

ఎంవివి అక్రమాలపై లోతుగా దర్యాప్తు

- హయగ్రీవ భూముల అమ్మకాల్లో రూ.150 కోట్లు లావాదేవీలు
- రూ.300 కోట్లకు పైగా స్థిరాస్థి విక్రయ పత్రాలు లభ్యం : ఇడి

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ (విశాఖపట్నం)

విశాఖ మాజీ ఎంపి ఎంవివి సత్యనారాయణ అక్రమాలపై లోతుగా దర్యాప్తు చేస్తున్నామని డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు, అనాథల ఇళ్ల స్థలాల కోసం కేటాయించిన భూమిని మోసపూరితంగా ఎంవివి సత్యనారాయణ అన్యాక్రాంతం చేశారన్న కేసులో దర్యాప్తునకు సంబంధించి డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఇడి), విశాఖపట్నం సబ్ జోనల్ అధికారులు ఐదు ప్రాంతాల్లో శనివారం చేశారు. 12.51 ఎకరాల భూమిని కబ్జా చేయడానికి సంతకాలను ఫోర్జరీ చేసి, తప్పుడు అమ్మకపు పత్రాలు సృష్టించడంతో పాటు లబ్ధిదారులను బెదిరించినందుకు గద్దె బ్రహ్మాజీ, గన్నమనేని వెంకటేశ్వరరావు, ఎంవివి సత్యనారాయణలపై వివిధ సెక్షన్ల కింద విశాఖ ఆరిలోవ పోలీస్ స్టేషన్లో నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఇడి దర్యాప్తు ప్రారంభించిందని పేర్కొన్నారు.

తెలంగాణ తరహాలో జీతాలు

- సిసిఎల్ఎకు విఆర్ఎల సంఘం వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తెలంగాణలో అమలవుతున్న విధంగానే రాష్ట్రంలోనూ విఆర్‌ఎలకు పేస్కేలు జీతాలు చెల్లించాలని, ఇసుక, రైస్‌మిల్లుల వద్ద రాత్రిపూట విధులు నిలిపేయాలని ఎపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బందగీ సాహెబ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరావు, బి లక్ష్మణరావు సోమవారం సిసిఎల్ఎ జయలక్ష్మిని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం నేతలు మీడియాతో మాట్లాడుతూ.. రాత్రిపూట చేస్తున్న వారికి కనీసం భద్రతా సౌకర్యం కూడా కల్పించడం లేదన్నారు. విఆర్ఒ, అటెండర్, వాచ్‌మెన్, రికార్డు అసిస్టెంట్ ఖాళీలను విఆర్‌ఎలతో భర్తీ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం 15.09.24న ఇచ్చిన మెమో ప్రకారం ప్రమోషన్ల ప్రక్రియ కార్యరూపం దాల్చలేదన్నారు. సిసిఎల్ఎ స్పందిస్తూ.. మహిళలతో రాత్రిపూట విధులు చేయించకుండా ఆదేశాలిస్తామని, ప్రమోషన్లు అమలు చేయడానికి కొంత సమయం పడుతుందని తెలిపినట్లు నేతలు పేర్కొన్నారు. ఖాళీ పోస్టులు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని సిసిఎల్ఎ హామీ ఇచ్చిందన్నారు.

23న గుంటూరు, వైఎస్ఆర్ జిల్లాల్లో జగన్ పర్యటన

- అఘాయిత్యానికి, అత్యాచారానికి గురైన బాధిత కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 23న గుంటూరు, వైఎస్ఆర్ జిల్లాల్లో పర్యటించనున్నారు. అఘాయిత్యానికి, అత్యాచారానికి గురైన ఆడపిల్లల కుటుంబాలను ఆయన పర్యటించనున్నారు. టిడిపి కార్యకర్త, రౌడీషీటర్ దుర్మార్గం కారణంగా అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయిన తెనాలికి చెందిన యువతను బుధవారం ఉదయం పరామర్శిస్తారు. గుంటూరు జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న యువతిని, ఆమె కుటుంబాన్ని పరామర్శించనున్నారు. అనంతరం అదేరోజు మధ్యాహ్నం బద్వేలులో అత్యాచారానికి గురైన బాలిక కుటుంబాన్ని పరామర్శిస్తారు. అనంతరం ఆయన అక్కడ నుంచి నేరుగా పులివెందులకు వెళ్లనున్నారని వైసిపి కార్యాలయం వెల్లడించింది.

స్కిల్ సెన్సస్‌కు సహకారం అందించండి

- కేంద్ర మంత్రితో రాష్ట్ర మంత్రి లోకేష్ భేటీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రంలో ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రణాళికలు, దేశంలోనే మొదటిసారిగా జరుగుతున్న స్కిల్ సెన్సస్‌కు సహకారం అందించాలని రాష్ట్ర ఐటి, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. సోమవారం నాడిక్కడ కౌశల్ భవన్‌లో కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌శాఖ మంత్రి జయంత్ చౌధురి, సెక్రటరీ అతుల్ కుమార్ తివారి, నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సిఇఒ వేద్ మణి తివారీతో మంత్రి లోకేష్, ఉన్నతాధికారులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో చేపట్టనున్న స్కిల్ సెన్సస్‌పై మంత్రి లోకేష్ స్పెషల్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. స్కిల్ సెన్సస్ పైలెట్ ప్రాజెక్టు పూర్తికాగానే గుర్తించిన లోటుపాట్లు సరిచేసి రాష్ట్ర వ్యాప్తంగా చేపడతామని లోకేష్ మంత్రికి వివరించారు. ఐదేళ్లలో లక్షలాది ఉద్యోగాల కల్పనే ప్రధాన లక్ష్యంగా స్కిల్ డెవలప్‌మెంట్, స్కిల్ సెన్సస్‌ను ప్రభుత్వం చేపట్టిం దని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, మంత్రిత్వశాఖల నుంచి రాష్ట్రానికి ఏమేమి కావాలో వివరిస్తూ ఓ లేఖను మంత్రి నారా లోకేష్ అందజేశారు.

దళితులపై జరుగుతున్న దాడులపై చర్యల్లేవు

- జాతీయ ఎస్‌సి కమిషన్‌కు కెవిపిఎస్ ఫిర్యాదు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



జాతీయ ఎస్‌సి కమిషన్‌కు వినతిపత్రం అందిస్తున్న అంద్ర మాల్యాద్రి

రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దుర్మార్గమైన కులవివక్ష, దాడులు, హత్యలపై రాష్ట్ర ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకోవడం లేదని జాతీయ ఎస్‌సి కమిషన్‌కు కెవిపిఎస్ ఫిర్యాదు చేసింది. కమిషన్ ఛైర్మన్ కుసలవ కుమార్, డైరెక్టరు వడ్డేపల్లి రామచంద్రను సోమవారం ఢిల్లీలో కలిసి కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి ఫిర్యాదు చేశారు. దళితులపై జరుగుతున్న దాడుల కేసుల్లో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా కౌంటర్ కేసులు పెట్టి దళితులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వెల్లడించారు. బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయడం లేదని, ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పాటించడం లేదని పేర్కొన్నారు. ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ఈ చట్టం కింద బాధితులు ఫిర్యాదు చేసిన వెంటనే కేసులు నమోదు చేసి ఎఫ్ఐఆర్ ఇవ్వాలని కోరారు. విచారణ అధికారులు 60 రోజుల్లోగా చార్జ్‌షీట్లు దాఖలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, నిందితులకు స్టేషన్ బెయిల్ మంజూరు చేసే విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఈ చట్టం అమలు కోసం కొనసాగుతున్న చర్యలపై మూడు నెలలకోసారి రాష్ట్ర, జిల్లా, రెవెన్యూ డివిజనల్, మండల స్థాయిల్లో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను నిర్వహించేలా ఆదేశాలివ్వాలని కోరారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన ప్రతి ఆరు నెలలకోసారి నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి సంఘాల నాయకులను కూడా ఈ కమిటీల్లో అవకాశం ఇవ్వాలని కోరారు. ఎస్‌సి, ఎస్‌టిలకు చెందిన భూములు, ఇళ్లు, శ్మశాన వాటికలను ఆక్రమించిన వారిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసేలా చూడాలని కోరారు.

దళిత గిరిజనులపై దాడులు జరుగుతున్న ప్రాంతాలను పోలీసులు, రెవెన్యూ అధికారులు గుర్తించి స్పెషల్ విజిలెన్స్‌తోపాటు శాంతి కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని కోరారు. త్వరలో రాష్ట్ర పరిశీలనకు వస్తామని కమిషన్ డైరెక్టర్ రామచంద్ర హామీ ఇచ్చారన్నారు. ఛైర్మన్‌ను కలిసిన వారిలో సుప్రీంకోర్టు న్యాయవాది పొత్తూరి సురేష్ కుమార్, రైల్వే ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి జి పాపారావు, డిఎస్ఎంఎం జాతీయ నాయకులు శైలేంద్ర ఉన్నారు.

ప్రజల దృష్టిని మరల్చేందుకే జమిలి రాగం

- 8 నుంచి ప్రజాపోరు : వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - తిరువూరు (ఎన్‌టిఆర్ జిల్లా)

పెరుగుతున్న ధరలతో సామాన్యులు కకావికలం అవుతుంటే మోడీ ప్రభుత్వం మాత్రం జమిలి రాగం తీస్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక పేరుతో ప్రజల దృష్టిని పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. జమిలి ఎన్నికల పేరుతో రాష్ట్రాల హక్కులను కాలరాసేలా వ్యవహరిస్తున్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి టిడిపి, జనసేన, వైసిపి మద్దతు తెలపటం బాధాకరమన్నారు. మోడీకి లొంగిపోయిన ఈ మూడు పార్టీలను ఆయా పార్టీల శ్రేణులు మేల్కొల్పి హెచ్చరించాలని సూచించారు. జమిలి ఎన్నికలు జరిగితే ప్రాంతీయ పార్టీల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ప్రస్తుత ఎన్నికల విధానంలో కార్పొరేట్లకు ఎన్నికల ఫండు ఇవ్వడం భారమవుతోందన్న ఉద్దేశంతో.. వారికి ఆ భారాన్ని తగ్గించేందుకు జమిలి ఎన్నికలు తీసుకొస్తున్నారని తెలిపారు. అంతేగానీ దేశానికి ఖర్చు తగ్గించటానికి కాదని స్పష్టం చేశారు.

పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ నవంబరు 8 నుండి వారం రోజులపాటు ప్రజాపోరు చేపడుతున్నట్లు, 15న అన్ని మండల కేంద్రాల్లో ఆందోళన చేయనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేరుతో సుమారు రూ.8,114 కోట్ల భారాన్ని విద్యుత్ వినియోగదారులపై మోపేందుకు ప్రయత్నిస్తోందన్నారు. మరో రూ.20 వేల కోట్ల విద్యుత్ భారాలను వేయడానికి ప్రణాళిక రూపొందిస్తోందని విమర్శించారు. ఇసుక లేక భవన నిర్మాణ యజమానులు, కార్మికులు, ఇతర రంగాల కార్మికులు, చేతివృత్తిదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎన్నికల సందర్భంగా టిడిపి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ యజమానులు ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తీసుకొచ్చుకునేందుకు ఆటంకాలు కలిగించొద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేకల నాగేంద్రప్రసాద్, కోట కల్యాణ్, పివి.ఆంజనేయులు, సీనియర్ నాయకులు ఎస్.నాగేశ్వరరెడ్డి, గుళ్లపల్లి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

వైద్యసేవ ఫీల్డ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత

- ముఖ్యమంత్రికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్యసేవ ఫీల్డ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సోమవారం లేఖ రాశారు. డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్యసేవ ఫీల్డ్ సిబ్బంది (వైద్య మిత్ర, టీమ్ లీడర్, ఆఫీసు అసోసియేట్ జిల్లా మేనేజర్లు) ఉద్యోగులుగా 2007 నుండి పనిచేస్తున్నారని తెలిపారు. వీరికి ఏకైక జీవనోపాధి చిరుద్యోగం మాత్రమేనని, నెలవారీ జీతభత్యాలు రూ.13,087తో యావత్ కుటుంబం ఆధారపడి జీవిస్తోందన్నారు. అందరూ డిగ్రీ, పిజి, బిఎస్‌సి నర్సింగ్, ఎమ్మెస్సీ నర్సింగ్, బి ఫార్మసీ చదువుకున్న వారేనని పేర్కొన్నారు. గత 18 ఏళ్లుగా పనిచేస్తున్నా ఉద్యోగ భద్రత లేదని తెలిపారు. పత్రికల్లో, మీడియాలో వస్తున్న దాన్ని బట్టి డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్యసేవ ట్రస్టును ట్రస్టు పరిధి నుండి మినహాయించి హెల్త్ బీమా అమలు పథకం మార్పుకోసం ప్రభుత్వ యోచన చేస్తున్నట్లు తెలుస్తోందని వివరించారు. ఫలితంగా ఉద్యోగాలు కోల్పోతామనే ఆందోళనలో ఉన్నారని తెలిపారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.


ధర్నాలో పాల్గొన్న కెఎస్ లక్ష్మణరావు తదితరులు

అధికారుల దృష్టికి సిహెచ్‌ఒల సమస్యలు

- ధర్నాలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ (సిహెచ్‌ఒ)లకు సంబంధించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పేర్కొన్నారు. విజయవాడలోని ధర్నా చౌక్‌లో సోమవారం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఎపి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్స్ (విలేజ్ హెల్త్ క్లినిక్స్)లో వైద్యసేవలందిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ (సిహెచ్‌ఒ)ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర స్థాయి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న సిహెచ్‌ఒలకు గత ఐదేళ్లుగా వైసిపి ప్రభుత్వం వేతనాలు పెంచలేదని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అందరికీ మినిమమ్ టైమ్ స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. హెల్త్ క్లినిక్స్ అద్దెలు, విద్యుత్ బిల్లుల మొత్తం తక్షణం విడుదల చేయాలన్నారు.

ఎన్‌హెచ్‌ఎం జెఎసి ఛైర్మన్ దయామణి మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాల తరహాలో సిహెచ్‌ఒలు, ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, అందరికీ సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ప్రావిడెంట్ ఫండ్ పునరుద్ధరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ప్రియాంక, ప్రేమ్‌కుమార్, మధుసుధాకర్, ప్రమోద్, దుర్గా భవానీ, తుంగా సిద్ధయ్య, నీలిమ, రాజేశ్వరి, వర్మ, అహ్మద్‌బాషా, సుజాత పాల్గొన్నారు.

విద్యుత్ పరికరాల ధరలు అదుపు చేసేందుకు చర్యలు

- విద్యుత్ సమన్వయ ఫోరంలో నాగార్జున రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే రాష్ట్రంలో విద్యుత్ పరికరాల అంచనా వ్యయాలు ఎక్కువగా ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) ఛైర్మన్ జస్టిస్ నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. వీటిని అదుపు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ సంస్థల అధికారులను ఆదేశించారు. రాష్ట్ర విద్యుత్ సమన్వయ ఫోరమ్ సమావేశం ఛైర్మన్ అధ్యక్షతన కర్నూలులోని ఎపిఇఆర్‌సి కార్యాలయంలో సోమవారం జరిగింది. ఇఆర్‌సి తరపున ఒక ప్రత్యేక అధికారిని ప్రతి పంపిణీ సంస్థ పరిధిలో నియమించాలని నాగార్జున రెడ్డి ఆదేశించారు. సంస్థల పరిధిలోని లైన్లు, ఉపకేంద్రాలు తనిఖీ చేసి భద్రతా చర్యల నిమిత్తం తగు సూచనలు, సలహాలు చేస్తారని చెప్పారు. వీటిని కమిషన్ ఆదేశాలుగా భావించి పంపిణీ సంస్థలు అమలు చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. వినియోగదారుల సేవే పరమావధిగా భావించి పూర్తి అంకిత భావంతో సంస్థలు పనిచేయాలని చెప్పారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేలా పంపిణీ సంస్థలను ఇఆర్‌సి బలోపేతం చేస్తోందన్నారు. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ విడుదల చేసిన 2024-25 నుంచి 2028-29 వరకు అమలుచేయాల్సిన విద్యుత్ ప్రణాళిక ఉద్దేశాలను సమావేశంలో చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ప్రభావం ఈ ప్రణాళికపై చాలా ఉంటుందని, కావున దీనిని పున:సమీక్షించాల్సిన అవసరం ఉందని ఛైర్మన్ నాగార్జున రెడ్డి చెప్పారు. పాలసీలోని ముఖ్యఅంశాలను పరిగణనలోకి తీసుకుని కావాల్సిన మార్పులు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఇఆర్‌సి టెక్నికల్ సభ్యులు ఠాకూర్ రామసింగ్, మెంబర్ ఫైనాన్స్ పి వెంకటరామరెడ్డి, వర్చువల్‌గా జెన్‌కో ఎమ్‌డి కెవిఎన్ చక్రధర్‌బాబు, ట్రాన్స్‌కో జెఎమ్‌డి కీర్తి చేకూరి, పంపిణీ సంస్థల సిఎమ్‌డిలు పట్టన్‌శెట్టి రవి, సంతోషరావు తదితరులు పాల్గొన్నారు.

వెలిగొండ ఆలస్యానికి గత ప్రభుత్వమే కారణం

- జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు
- నవంబరులో హంద్రీనీవా కాలువ పనులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తవలేదని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. వెలిగొండ, హంద్రీనీవా, పోలవరం ప్రాజెక్టు, పోలవరం ఎడమకాలువ పనులపై ఇరిగేషన్ అధికారులతో వెలగపూడి సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి సాయిప్రసాద్, ఇఎన్‌సి ఎం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. దీనిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. వెలిగొండ ప్రాజెక్టులో రెగ్యులేటర్ల మధ్యన వాల్ కట్టాల్సి ఉందని అధికారులు వివరించారు. దీంతో పాటు సొరంగాలు తవ్వడం ద్వారా వచ్చిన మట్టి దాదాపు నాలుగు లక్షల క్యూబిక్ మీటర్లు ఉండగా దీన్ని టన్నెల్ చివరన కొత్తూరు దగ్గరకు తరలించాల్సి ఉందని పేర్కొన్నారు. అదే విధంగా మొదటి టన్నెల్ 15 మీటర్లు మాత్రమే లైనింగ్ పనులు మిగిలి ఉన్నాయని, రెండో సొరంగంలో 9.2 మీటర్ల డయాకు గానూ ఏడు మీటర్ల డయాతో ఐదు కిలోమీటర్ల పొడవున బెంచింగ్ కట్ చేయాలని తెలిపారు. మరో ఏడు కిలోమీటర్ల లైనింగ్ పనులు చేయాల్సి ఉందని వివరించారు. వీటితోపాటు లింక్ కెనాల్ పనులు, కాంక్రీటు నిర్మాణాలు, నాలుగు డిస్ట్రిబ్యూటరీలకు గానూ ఒక్కటే పూర్తయిందని, మిగతావాటి పనులు పూర్తి చేయాల్సి ఉందని మంత్రికి తెలిపారు. దీనిపై మంత్రి మాట్లాడుతూ.. చంద్రబాబు ఆదేశాలతో ఈ వారంలో వెలిగొండ ప్రాజెక్టు సందర్శించి పనులను వేగవంతం చేస్తామని, వెనుకబడిన ప్రకాశం జిల్లా ప్రజలకు తాగు, సాగునీరు అందించడమే చంద్రబాబు లక్ష్యమని అన్నారు. పనుల పూర్తికి సంబంధించి వెంటనే నివేదిక తయారుచేసి అందించాలని కోరారు. హంద్రీనీవా ప్రధాన కాలువకు సంబంధించి లైనింగ్ పనులు నవంబర్లో మొదలుపెట్టేలా ప్రణాళికలు సిద్ధం చేసి షెడ్యూలు ఇవ్వాలని అధికారులకు సూచించారు. పోలవరం డయాఫ్రం వాల్‌కు సంబంధించి వెంటనే పనులు మొదలు పెట్టేలా నివేదిక తయారు చేయాలని సూచించారు. అలాగే పోలవరం లెఫ్ట్ కెనాల్‌పై గత ఐదేళ్లలో ఒక్క పనీ చేయలేదని, ఉత్తరాంధ్ర ప్రజలకు తాగు, సాగునీరు అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలోనే పనులు ప్రారంభిస్తున్నారని వివరించారు.


నంద్యాల జిల్లా గడివేములలో మద్యం షాపు వద్దంటూ ధర్నా చేస్తున్న మహిళలు

మద్యం షాపులకు వ్యతిరేకంగా ఆందోళనలు

ప్రజాశక్తి-యంత్రాంగం

నంద్యాల, విశాఖ జిల్లాల్లోని పలు చోట్ల మద్యం షాపులను వ్యతిరేకిస్తూ మహిళలు సోమవారం ఆందోళనలు చేశారు. తమ ప్రాంతాల్లో మద్యం షాపులు వద్దంటూ నినాదాలు చేశారు. నివాసాల మధ్య మద్యం షాపులను ఏర్పాటు చేస్తే ఇబ్బంది పడతామని, మహిళలకు రక్షణ ఉండదని, వెంటనే షాపులను తొలగించాలని డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లా గడివేముల మండల కేంద్రంలోని ఐక్య సంఘం కార్యాలయం వద్ద వైన్ షాప్‌ను ఏర్పాటును వ్యతిరేకిస్తూ పొదుపు మహిళలు ప్రధాన రహదారిపై రాస్తారోకో, ధర్నా చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ వెంకటరమణకు వినతి పత్రం అందజేశారు. పొదుపు మహిళా ఐక్య సంఘం నాయకులు ఎల్లమ్మ, లలిత మాట్లాడుతూ.. పొదుపు ఐక్య సంఘం కార్యాలయ ఆవరణలో ఇప్పటికే రాత్రి సమయంలో కొందరు మద్యం తాగి సీసాలు, వాటర్ ప్యాకెట్లు పడేస్తుంటారని తెలిపారు. ఇప్పుడు ఇక్కడ ఏకంగా మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే మహిళలకు రక్షణ ఉండదన్నారు. మద్యం దుకాణం ఏర్పాటుకు అనుమతి ఇవ్వొద్దని డిమాండ్ చేశారు. విశాఖలోని జివిఎంసి 34వ వార్డులోని భూపేష్‌నగర్‌లో మద్యం షాపు ఏర్పాటు చేయొద్దంటూ మహిళలు విశాఖ కలెక్టరేట్ ఆవరణలో నిరసన తెలిపారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. తమ ప్రాంతాలను మందు బాబులకు అడ్డాగా మార్చొద్దని కోరారు.

హత్యకేసులో మాజీ మంత్రి
విశ్వరూప్ కుమారుడు అరెస్ట్

ప్రజాశక్తి - అమలాపురం, రామచంద్రపురం(కోనసీమ జిల్లా)

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రెండున్నరేళ్ల క్రితం హత్యకు గురైన వలంటీర్ జనుపల్లి దుర్గాప్రసాద్ హత్య కేసులో మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ కుమారుడు శ్రీకాంత్‌ను పోలీసులు అరెస్టు చేశారు. తమిళనాడులోని మధురైలో ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడ న్యాయమూర్తి ముందు హాజరుపరిచి ట్రాన్సిట్ వారెంట్‌పై మన రాష్ట్రాన్ని తరలించారు. శ్రీకాంత్ అరెస్ట్ వ్యవహారంపై ఎపి పోలీసులు ఇంకా ఎటువంటి వివరాలు వెల్లడించలేదు. వైసిపి సర్కారు హయాంలో ఈ కేసును విచారణ చేయకుండానే మూసేశారు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఈ కేసుపై విచారణ వేగవంతమైంది. కోనసీమ ప్రాంతానికి అంబేద్కర్ పేరు పెట్టిన సమయంలో పెద్ద ఎత్తున అల్లర్లు జరిగాయి. అదే సమయంలో అయినవిల్లికి చెందిన వలంటీరు దుర్గాప్రసాద్ 2022 జూన్ 6న హత్యకు గురయ్యారు. ఈ కేసుకు సంబంధించి ఉప్పలగుప్తం మండలానికి చెందిన నిందితుడు, వైసిపి సోషల్ మీడియా కన్వీనర్, మృతుడికి స్నేహితుడైన రమేష్‌ను పోలీసులు విచారించారు. విచారణలో మరో నలుగురు నిందితులతో పాటు శ్రీకాంత్ కూడా ఉన్నట్టు పోలీసులు గుర్తించి అరెస్టు చేశారు.

విశ్వరూప్‌వి అసత్య ఆరోపణలు : మంత్రి సుభాష్

వలంటీర్ హత్యపై కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పందించారు. రామచంద్రపురంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వలంటీర్ హత్యపై మాజీ మంత్రి విశ్వరూప్ అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. శ్రీకాంత్‌కు వలంటీర్ ప్రధాన అనుచరుడని చెప్పారు. కేసును నీరు గార్చేందుకు విశ్వరూప్ ఆ సయమంలో మంత్రి పదవిని అడ్డు పెట్టుకున్నారని విమర్శించారు. కేసు పెట్టకుండా ఉండేందుకు మృతుడు భార్యతో మంతనాలు జరిపారన్నారు. రెండెకరాలు పొలం ఆఫర్ చేశారని, వైసిపి ప్రభుత్వ హయాంలో ఈ హత్య కేసుపై విచారణ చేయకుండా క్లోజ్ చేయించారని తెలిపారు. వలంటీర్ హత్యపై క్లియర్ ఇన్వెస్టిగేషన్ జరుగుతుందని, వాస్తవాలు బయటకు వస్తాయని ఆయన చెప్పారు.

భావితరాలకు స్ఫూర్తి పింగళి వెంకయ్య

- డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో :మచిలీపట్నం ప్రభుత్వ వైద్యకళాశాలకు జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య పేరును ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. స్వాతంత్ర్య పోరాటం సమయంలో ప్రజల్లో స్ఫూర్తి నింపేలా పింగళి వెంకయ్య మువ్వన్నెల జెండాను జాతికి అందించారన్నారు. పింగళి వెంకయ్య పేరును నిర్ణయించిన సిఎం చంద్రబాబు, వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యతనివ్వాలి

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించాలి : ఎంఎ గఫూర్
- 'అనంత'కలెక్టరేట్ ఎదుట మహాధర్నా

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలోని సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పాలకులు సాగునీరు ఇవ్వాలని ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్ డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా రైతులకు సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా జన్మయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా జన్మయాత్ర ద్వారా దృష్టికి వచ్చిన భాగంగా సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించారు. ముందుగా సంగమేష్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు రైతులతో కలిసి ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బాలరంగయ్య అధ్యక్షతన మహాధర్నా కొనసాగింది. ఈ కార్యక్రమానికి ఎంఏ గఫూర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలోనే అత్యల్ప వర్షపాతం కలిగిన అనంతపురం జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణ అధ్వానంగా మారిందన్నారు. తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ఆధునీకరణ పనులను దశాబ్దాలుగా పూర్తి చేయకుండా పాలకుల నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. హంద్రీనీవా వెడల్పు చేస్తామన్న హామీని విస్మరించారని దుయ్యబట్టారు. ఈ ప్రాజెక్టులకు నిధులు కేటాయించకపోవడంతో రాబోయే రోజుల్లో సాగునీటి లభ్యత మరింత తగ్గిపోయే ప్రమాదముందని హెచ్చరించారు. ఇప్పటికైనా కూటమిగా ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ రాయలసీమ జిల్లాల్లోని సాగునీటి ప్రాజెక్టులకు రూ.పది వేల కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లాకు చెందిన కేంద్ర మంత్రి పయ్యావుల కేశవ్ చొరవ చూపాలని కోరారు. మానవ హక్కుల వేదిక నాయకులు ఎస్ఎం బాషా మాట్లాడుతూ తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ఆధునీకరణకు 14 ఏళ్ల అయినా పూర్తి చేయకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రతి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం సీనియర్ నాయకులు జి.ఓబులు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ మాట్లాడుతూ సాగునీటి కోసం చేస్తున్న పోరాటం ప్రభుత్వంలో చలనం తీసుకొచ్చే వరకు సాగుతుందని చెప్పారు. అధికార టిడిపి, ప్రతిపక్ష వైసిపి నాయకులు సాగునీటి నిధుల కేటాయింపులపై స్పందించాలని డిమాండ్ చేశారు. సాగునీటి వసతి లేకపోవడం, గిట్టుబాటు ధరల్లేక జిల్లాలో వ్యవసాయం మరింత సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని కోరుతూ జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపిలకు వినతిపత్రాలు అందజేస్తామన్నారు. రెండు లక్షల మంది రైతులతో సంతకాలు సేకరించి బడ్జెట్ సమయానికి రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు. ప్రభుత్వం స్పందించి వచ్చే బడ్జెట్‌లో తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు ఆధునీకరణ, హంద్రీనీవా వెడల్పునకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాలరంగయ్య, ఒ.నల్లప్ప, సావిత్రి, నాగేంద్రకుమార్, బి.శ్రీనివాసులు, నగర కార్యదర్శులు రామిరెడ్డి, ఆర్‌వి నాయుడు, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మహాధర్నాలో ప్రసంగిస్తున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఎంఎ.గఫూర్

ముగిసిన టెట్

- 23న ప్రాథమిక 'కీ'

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) సోమవారంతో ముగిసింది. ఈ నెల 3వ తేదీ నుంచి ప్రారంభమైన పరీక్షలకు సుమారు 4 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. 15 రోజులపాటు జరిగిన ఉపాధ్యాయ అర్హత పరీక్షల ప్రశాంతంగా ముగిశాయని టెట్ కన్వీనర్ ఎంవి కృష్ణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. పేపర్-2ఎ సాంఘిక శాస్త్ర, పేపర్-2బి ప్రత్యేక ఉపాధ్యాయ అర్హత పరీక్షల రెస్పాన్స్ షీట్లు, ప్రాథమిక 'కీ' ఈ నెల 23న వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ 'కీ'పై ఈ నెల 25వ తేదీ వరకు aptet.apcfss.in వెబ్‌సైట్ ద్వారా అభ్యర్థులు అభ్యంతరాలు ద్వారా స్వీకరిస్తామని వెల్లడించారు.

టిడిపి ఆఫీసు, చంద్రబాబు ఇళ్లపై దాడి కేసు విచారణ వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

టిడిపి కార్యాలయం, చంద్రబాబు నివాసంపై దాడి కేసులో సుప్రీంకోర్టు విచారణను డిసెంబర్ 17కు వాయిదా వేసింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ వైసిపి నేతలు దేవినేని అవినాష్, జోగి రమేష్, లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురామ్, గవాస్కర్ సహా 21 మంది దాఖలు చేసిన పిటిషన్లను జస్టిస్ సుధాన్షు దులియా, జస్టిస్ అహసనుద్దీన్ అమానుల్లాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. వీరికి సెప్టెంబర్ 13న ముందస్తు బెయిల్ ఇచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అఫిడవిట్ సాయంత్రమే కౌంటర్ దాఖలు చేసింది. ఈ కౌంటర్‌పై రిజాయిండర్ దాఖలు చేస్తామని, అందుకోసం తమకు సమయం కావాలని వైసిపి నేతల తరపున సీనియర్ న్యాయవాదులు ధర్మాసనాన్ని కోరారు. దీంతో ధర్మాసనం వైసిపి నేతల రిజాయిండర్ దాఖలు చేసేందుకు సమయం ఇచ్చింది. తదుపరి విచారణ జరుగనున్న డిసెంబరు 17 వరకు మధ్యంతర ఉత్తర్వుల్లో పేర్కొన్న ఉపశమనం కొనసాగుతుందని ధర్మాసనం స్పష్టం చేసింది.

రికార్డు స్థాయిలో పొగాకు కొనుగోళ్లు : బోర్డు చైర్మన్

ప్రజాశక్తి -గుంటూరు : రాష్ట్రంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో పొగాకు కొనుగోళ్లు జరిగాయని టుబాకో బోర్డు చైర్మన్ సిహెచ్.యశ్వంత్ కుమార్ తెలిపారు. గుంటూరులోని బోర్డు కార్యాలయంలో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఈ ఏడాది ఫిబ్రవరి 29 నుండి అక్టోబర్ 14 వరకు 16 వేలం కేంద్రాల్లో 215.35 మిలియన్ కిలోలు ఎఫ్‌సివి పొగాకు కొనుగోళ్లు జరిగినట్లు తెలిపారు. మరో 9.46 మిలియన్ కిలోల స్క్రాప్, బిట్స్ కూడా కొను గోలు చేశామన్నారు. రైతులకు ధర అత్యధికంగా సగటున కిలోకు రూ.288.65లు వచ్చిందని తెలిపారు. నాణ్యమైన పొగాకుకు కిలోకు అధికంగా రూ.411 వచ్చిందన్నారు. ఈ కొనుగోళ్ల ద్వారా రైతులు రూ.6,313.58 కోట్లు పొందారని తెలిపారు. అంతర్జాతీయంగా డిమాండ్ ఉండటంతో రైతుల నుండి కొనుగోలు చేసిన పొగాకులో 70 శాతం ఎగుమతి చేస్తున్నామని పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ.12 వేల కోట్ల ఎగుమతులు చేయగా, ప్రస్తుత ఆర్థిక సంవత్స రంలో మార్చి నుండి సెప్టెంబర్ వరకు ఆరు నెలల కాలంలోనే రూ.8243 కోట్ల ఎగుమతులు జరిగాయన్నారు. రాష్ట్రంలో వరద బాధితులకు బోర్డు అధికారులు, సిబ్బంది, రైతులు అందజేసిన రూ.92.70 లక్షలు త్వరలోనే సిఎం సహాయ నిధికి ఇవ్వనున్నట్లు తెలిపారు. తెలంగాణాకూ రూ.3.17 లక్షలు ఇస్తామని తెలిపారు.

తెలంగాణకు అడిగేది ఏడు గ్రామాలనే.. : తుమ్మల

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

పోలవరం నిర్మాణ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో విలీనమైన ఏడు మండలాలను తిరిగి అడగడంలేదని కేవలం ఏడు గ్రామాలనే ఇవ్వాలని కోరుతున్నామని తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఒక ప్రయివేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆయన సోమవారం గుంటూరు వచ్చారు. మాజీ ఎంపి ఎలమంచిలి శివాజీని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ పూర్తిగా ఎపి భూభాగంలో ఉందని, ఈ ప్రాజెక్టుపై తెలంగాణ అభ్యంతరాలేమీ చెప్పలేదని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ ముంపు వల్ల తెలంగాణకు నష్టం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరామని తెలిపారు. బ్యాక్ వాటర్ వల్ల వరద వచ్చినప్పుడు భారీగా ముంపు వస్తోందని, భద్రాచలం పట్టణం ఎగువన ఉన్న గ్రామాలను మాత్రమే తెలంగాణలో కలపాలని కోరుతున్నామని చెప్పారు.

కేసు కొట్టేయండి : అల్లు అర్జున్

ప్రజాశక్తి-అమరావతి: ఎన్నికలప్పుడు నమోదైన కేసుల్ని కొట్టేయాలంటూ హైకోర్టులో సినీనటుడు అల్లు అర్జున్, మాజీ ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. తదుపరి చర్యలన్నీ నిలిపేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని, డిప్యూటీ తహశీల్దార్ అత్యుత్సాహంతో ఫిర్యాదు చేశారని పిటిషన్లలో పేర్కొన్నారు. వీటిపై హైకోర్టు విచారణ బుధవారానికి వాయిదా పడింది. తమపై మే 11న కేసు నమోదైందని, దీనిని కొట్టేయాలని, స్నేహపూర్వకంగా రవిచంద్ర ఇంటికి వచ్చానని అల్లు అర్జున్ తెలిపారు.

వంద ఎకరాలివ్వండి: రాష్ట్ర హైకోర్టు న్యాయవాదుల సంఘం సభ్యులకు ఇళ్ల స్థలాల నిమిత్తం వంద ఎకరాలు ఇవ్వాలని సిఎం చంద్రబాబును సంఘం అధ్యక్షులు కలిగినీడి చిదంబరం కోరారు. అంత భూమి లేనిపక్షంలో అపార్టుమెంట్స్ కోసం 50 ఎకరాల భూమినైనా ఇవ్వాలని సిఎంకు వినతిపత్రం సమర్పించారు. న్యాయవాదుల సంక్షేమం కోసం రూ.10 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలని కోరారు.

పలువురు అధికారులకు వారెంట్లు: కోర్టు ఆదేశాల్ని అమలు చేయకపోవడమే కాకుండా వ్యక్తిగతంగా విచారణకు హాజరుకాని పలువురు ఐఎఎస్ అధికారులకు హైకోర్టు బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. గతంలో జల వనరులశాఖ ముఖ్య కార్యదర్శిగా చేసిన శశిభూషణ్ కుమార్, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ఎస్ రావత్, కాకినాడ జిల్లా కలెక్టరు కృతిక శుక్లా, అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జల వనరులశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ డివి రాంగోపాల్‌కు వారెంట్ జారీ చేసింది. విచారణను నవంబరు 27కు వాయిదా వేస్తూ జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు. కాలువగట్లపై ఉన్న పిచ్చి మొక్కలను తొలగించినందుకు పివిఆర్ స్ట్రక్చర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు రూ.66.36 లక్షలు చెల్లించాలన్న గత ఆదేశాల్ని అధికారులు అమలు చేయకపోవడంతో కోర్టు ధిక్కరణ పిటిషన్‌లో బెయిలబుల్ వారెంట్లు జారీ అయ్యాయి.

బిజెపివి మహిళా వ్యతిరేక 'త్రిశూల్' విధానాలు

- వాటితో ముప్పేట దాడి
- మనువాదం, పెట్టుబడిదారీ విధానాలను తిప్పికొట్టాలి
- ఐద్వా బహిరంగ సభలో బృందా కరత్

ప్రజాశక్తి-హైదరాబాద్ బ్యూరో

ఆర్ఎస్ఎస్ నాయకత్వంలో నడుస్తోన్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహిళా వ్యతిరేక 'త్రిశూల' విధానాలను అవలంభిస్తోందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జాతీయ నేత, రాజ్యసభ మాజీ సభ్యులు బృందా కరత్ ఆందోళన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారులు, కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరించ డం, మతోన్మాదం, మహిళలను తిరోగమన భావజాలం వైపు నడిపించడం త్రిశూల విధానాలని ఆమె విశ్లేషించారు. వీటిద్వారా దేశంలోని మహిళలపై బిజెపి ముప్పేట దాడి కొనసాగిస్తోందని అన్నారు. చైతన్యవంతమైన, సంఘటిత, సమరశీల పోరాటాల ద్వారా ఆయా విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మూడు రోజులపాటు జరిగే ఐద్వా రాష్ట్ర నాలుగో మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెంలో సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో బృందా కరత్ ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు. దేశంలో ఒక్క శాతంగా ఉన్న కార్పొరేట్ అధిపతులు 40 శాతం సంపదను శాసిస్తున్నారని తెలిపారు. దీంతో, అసమానతలు తీవ్రస్థాయిలో పెరుగుతున్నాయన్నారు. దీనికి బిజెపి విధానాలే కారణమని తెలిపారు. నేటి పురుషాధిక్య సమాజంలో ఆ పార్టీ మహిళలను తిరోగమన భావజాలం వైపు నడిపిస్తోందన్నారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ సర్కార్ సంపన్నులకు రూ.40 లక్షల కోట్ల మేర రాయితీలిచ్చిందిగానీ, దేశంలోని వితంతువులు, ఒంటరి మహిళలు, అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి పాలనలో 65 వేల మంది మహిళలు వరకట్న హత్యలకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరిలో అత్యధిక మంది హిందూ మహిళలేనని తెలిపారు. వీరిని హత్య చేసింది కూడా హిందువులేనని వివరించారు. హిందూ మతం కోసమే ఉన్నామని చెప్పుకునే ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకులకు వరకట్న సమస్యపై పోరాడే దమ్ము లేదా అని ప్రశ్నించారు. బిజెపి పాలనలో మహిళలపై నేరాలు 28 శాతం పెరిగాయని వివరించారు. మహిళ స్వేచ్ఛ, సమానత్వం కోసం పోరాటాలను ఉధృతం చేయాలన్నారు. ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు ఆర్.అరుణజ్యోతి అధ్యక్షత వహించిన ఈ సభలో ఆ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సుధా సుందరరామన్, జాతీయ నాయకులు ఎస్.పుణ్యవతి, డి.రమాదేవి, టి.జ్యోతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, మాజీ ఎంపి మిడియం బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ నిర్వహించిన మంత్రి పార్థసారధి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారధి టిడిపి కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి వారి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. భూ, ఆస్తి తగాదాలను పరిష్కరించాలని అర్జీలు వచ్చాయన్నారు. మంత్రితో పాటు టిడిపి నేతలు వైకుంఠం ప్రభాకర్ చౌదరి, జంగా కృష్ణమూర్తి, ఆచంట సునీత, అన్నాబత్తుల జయలక్ష్మి వినతులు స్వీకరించారు.

ఫీజు రీయంబర్స్‌మెంట్‌పై నిర్లక్ష్యం : షర్మిల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కళాశాల విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకాన్ని నాడు వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, నేడు టిడిపి కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల విమర్శించారు. నిధుల విడుదలలో పెండింగ్‌కు ఎవరు కారణమైనా, అవి విడుదల చేయాల్సిన బాధ్యత ఇప్పుడు మీపై ఉన్నందున, వెంటనే నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును డిమాండ్ చేశారు. ఈ పథకం అమలులో ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని 'ఎక్స్'లో సోమవారం పోస్టు చేశారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం పేద బిడ్డల జీవితాల్లో వెలుగులు నింపి ఎంతో మందిని ఉన్నత విద్యావంతులుగా చేసిందన్నారు. జగన్ హయాంలో ఈ పథకానికి రూ.3,500 కోట్లు పెండింగ్ పెట్టడం సిగ్గు చేటన్నారు. బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడారని తెలిపారు. దాచుకుని దోచుకోవడంపై ఉన్న శ్రద్ధ విద్యార్థుల సంక్షేమంపై పెట్టలేదన్నారు.

మాజీ ఎంపి సురేష్‌కు 4 వరకు రిమాండ్

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా)

వైసిపి మాజీ ఎంపి నందిగం సురేష్‌కు నవంబర్ నాలుగవ తేదీ వరకు కోర్టు రిమాండ్ విధించింది. ఇప్పటికే ఓ కేసులో పోలీస్ కస్టడీలో ఉన్న ఆయనకు ఆ కస్టడీ ముగియడంతో సోమవారం గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీసులు మంగళగిరి కోర్టులో హాజరు పరిచ్చారు. మరియమ్మ అనే మహిళ హత్యకేసులో కూడా నిందితుడు గా ఉండడంతో ఆయనకు మరోసారి కోర్టు రిమాండ్ విధించింది. ఈ నేపథ్యంలో సురేష్‌ను పోలీసులు గుంటూరు జిల్లా జైలుకు తరలించారు.

అత్యాచారాలు, దాడులకు కారణం జగనే : వర్ల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఆడబిడ్డలపై అత్యాచారాలు, దాడులకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డినే అని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య విమర్శించారు. జగన్ ఐదేళ్ల పాలనలో మహిళలపై 2 లక్షల నేరాలు జరిగితే నోరు మెదప కుండా, ఇప్పుడు సిఎం చంద్రబాబును వేలెత్తి చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జగన్ తన పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో వెనకపడేసి గంజాయి, డ్రగ్స్, విషపూరిత మద్యంతో యువతను సైకోలుగా మార్చారని విమర్శించారు. మాదకద్రవ్యాల కంటైనర్ వెనుక జగన్ బినామీ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఉన్నారనేది జగమెరిగిన సత్యమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం మహిళా రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. అనకాపల్లి జిల్లాలో బాలిక హత్య ఘటనలో నిందితుడిని పట్టుకోవడానికి 20 ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసిందని వెల్లడించారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఘటనలపై ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాటు ద్వారా దోషులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. మహిళల భద్రత గురించి జగన్ ఏనాడైనా డిజిపితో మాట్లాడారా? అని ప్రశ్నించారు.

మహిళలు, బాలికలకు రక్షణ కరువు : వైసిపి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

శాంతి భద్రతల విషయంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని, పాలన గాడి తప్పిందని, అరాచకాలను సిఎం చంద్రబాబు అదుపుచేయడం లేదని, మహిళలపై దాడులను పట్టించుకోవడం లేదని వైసిపి అధికార ప్రతినిధి టిజెఆర్ సుధాకర్‌బాబు ఆరోపించారు. వైసిపి కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. దిశ యాప్ ఉండి ఉంటే ఇన్ని ఘటనలు జరిగేవి కాదని పేర్కొన్నారు.తప్పుడు వాంగ్మూలాలతో వైసిపి నాయకులను వేధిస్తున్నారని, ప్రతీకారేచ్ఛతో వైసిపి దళిత నాయకులపైనా కేసులు పెడుతున్నారని అన్నారు. హోంమంత్రికి మహిళల రక్షణ మీద శ్రద్ధ లేదన్నారు. బద్వేల్ ఘటనలో బాలిక చేతిలో దిశ యాప్ ఉంటే ఆమె ప్రాణాలు పోయేవి కావని అన్నారు. మాజీ ఎంపి నందిగం సురేష్, మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ కుమారుడిపై కేసులు బనాయించి వేధిస్తున్నారని పేర్కొన్నారు.

విమానాలకు బెదిరింపులు వస్తే నోఫ్లై జాబితాలో చేర్చేలా చట్టాలు : కేంద్ర మంత్రి రామ్మోహన్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

విమానాలకు బెదిరింపులు వస్తే వారిని నోఫ్లై జాబితాలో చేర్చేలా చట్టాలను సవరిస్తున్నామని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఆయన సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు వచ్చిన బెదిరింపులు మొత్తం బూటకమని తేలిందన్నారు. పౌర విమానయాన శాఖకు కఠినమైన ప్రొటోకాల్ ఉందని, దానినే తమ శాఖ, విమానయాన సంస్థలు అనుసరిస్తున్నాయని వివరించారు. ఇలాంటి బెదిరింపులు వచ్చిన సమయంలో పరిస్థితి చాలా సున్నితంగా ఉంటుందన్నారు. బెదిరింపు కాల్స్, సోషల్ మీడియా పోస్టులకు పాల్పడేవారికి జీవిత ఖైదు విధించేలా చట్టపరమైన మార్పులు తెచ్చేందుకు యత్నిస్తున్నామన్నారు.

షాపులపై సర్వే : రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని చిన్న, మధ్య తరహా దుకాణాలున్నాయి? వాటి ద్వారా ఎందరు ఉపాధి పొందతున్నారు? ఎంత వ్యాపారం జరుగుతోంది అన్న అంశాలపై పూర్తిస్థాయిలో వివరాలు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సాధ్యమైనంత త్వరలో క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించడానికి కసరత్తు జరుగుతున్నట్లు తెలిసింది. ఈ సర్వే ద్వారా అసంఘటిత కార్మికుల వివరాలు కూడా తెలుసుకోవచ్చని భావిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా నగరాలు, పట్టణాలతోపాటు చిన్న చిన్న గ్రామాల్లో కూడా వేల సంఖ్యలో దుకాణాలు, దుకాణ సముదాయాలు ఉన్నాయి. వాటిల్లో కేవలం కొన్ని పెద్ద దుకాణాల వివరాలు మాత్రమే కార్మిక, వాణిజ్య పన్నుల శాఖల వద్ద అందుబాటులో ఉండగా, మిగిలిన వాటి వివరాలు అందుబాటులో లేవని అధికారులు అంటున్నారు. ఇలా అందుబాటులో లేని వాటి సంఖ్యే ఎక్కువగా ఉంటోందని కూడా వారు చెబుతున్నారు. అందుకే వీటిపై దృష్టి సారించాలని యోచిస్తున్నట్లు తెలిసింది. అయితే నేరుగా దుకాణాల సర్వే చేస్తే వ్యతిరేకత వస్తుందన్న భావన కారణంగా బాల కార్మికుల వివరాలు సేకరణ పేరిట ఈ సర్వే చేయించాలని యోచిస్తున్నట్లు తెలిసింది. ఈ సర్వే ద్వారా ఆదాయాన్ని కూడా పెంచుకునే అవకాశాలు ఉంటాయని ప్రభుత్వం భావిస్తోంది. పెద్ద దుకాణాలు, రిజిస్టర్ అయిన దుకాణాల ద్వారా వాణిజ్య పన్నుల శాఖలకు ఆదాయం భారీగానే సమకూరుతోంది. అయితే రిజిస్టర్ కాని, లెక్కల్లో లేని దుకాణాల వల్ల మాత్రం జిఎస్‌టి రావడం లేదని అధికారులు అంటున్నారు. అందుకే రిజిస్ట్రేషన్ జరిగిన జాబితాలోకి మధ్య తరహా దుకాణాలను కూడా తీసుకువస్తే ఎంతో కొంత ఆదాయం సమకూరుతుందన్న భావానికి కూడా అధికారులు వచ్చినట్లు తెలుస్తోంది.రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కాలంలో పెద్ద సంఖ్యలో ఏర్పాటైన షాపింగ్ మాల్స్‌లో పనిచేసే సిబ్బందికి సంబంధించిన వివరాలు కూడా ప్రస్తుతం ప్రభుత్వం వద్ద లేవు. ఈ సర్వేతో ఆ వివరాలు కూడా సేకరించవచ్చని భావిస్తున్నారు. . కార్మికుల సంక్షేమ బోర్డులో ప్రస్తుతం 18 లక్షల వరకు మాత్రమే నమోదై ఉన్నారని సమాచారం.

విద్య నాణ్యత పెంచేందుకు ఎఫ్ఎల్ఎన్ శిక్షణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా నాణ్యత పెంచేందుకు ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) శిక్షణ ప్రధాన లక్ష్యమని సమగ్రశిక్షా డైరెక్టరు బి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆరు రోజులపాటు ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమాన్ని ఆంధ్రా లయోలా కళాశాలలో సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రేడ్ 1, 2 ఉపాధ్యాయులకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని డైరెక్టరు శ్రీనివాసరావు తెలిపారు. 1, 2 తరగతులపై దృష్టి సారించడానికి శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్య నాణ్యత మెరుగుపడితే పిల్లలు ప్రైవేట్ పాఠశాలలను ఎంచుకోవాల్సిన అవసరం ఉండదని చెప్పారు. రాష్ట్రంలో గ్రేడ్-1, 2 విభాగాల్లో ఉన్న ఉపాధ్యాయులు 14 విడతలుగా ఈ శిక్షణలో పాల్గొంటారన్నారు. ఎఫ్ఎల్ఎన్ మాడ్యూళ్లను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సమగ్రశిక్షా అడిషనల్ డైరెక్టరు సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఎన్ఎఫ్ఎస్‌యు ఏర్పాటుకు కృషి

- అమిత్ షాకు ఎంపి శ్రీకృష్ణదేవరాయలు వినతి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రంలో నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ (ఎన్ఎఫ్ఎస్‌యు) క్యాంపస్ ఏర్పాటుకు కృషి చేయాలని టిడిపి ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు. ఈ మేరకు సోమవారం నాడిక్కడ కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ఆయన వినతిపత్రం అందజేశారు. విశాఖపట్నం లేదా అమరావతిలో నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ క్యాంపస్ ఏర్పాటు చేయాలని కోరారు. 2014లో అశాస్త్రీయ విభజనతో తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొన్న ఆంధ్రప్రదేశ్, అనేక కేంద్ర సంస్థలను కోల్పోయిందని, కనుక ఎన్ఎఫ్ఎస్‌యును మంజూరు చేయాలని కోరారు. బుడగ జంగాలకు సంక్షేమ పథకాలు, విద్య, ఉపాధి అవకాశాలతో సహా వారి సామాజిక, ఆర్థిక అవసరాలను తీర్చడానికి సమగ్ర విధానాన్ని రూపొందించాలన్నారు. రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల (ఎస్‌సి) కేటగిరిలో సరైన గుర్తింపు కోసం వారి డిమాండ్‌లను ప్రాధాన్యతా ప్రాతిపదికన పరిశీలించాలన్నారు. ఆయన చేసిన విజ్ఞప్తికి కేంద్ర మంత్రి అమిత్ షా సానుకూలంగా స్పందించారని తెలిపారు.

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు : 11వ అంతస్తు, టవర్-ఎ, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావ్ కదం మార్గ్, లోయర్ పరేల్, ముంబయి-400013. సంప్రదించు నం. (022) 61827414, (022) 61827375.

సాధికారత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ పేర్కొన్న తేది నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీతలను సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది. రుణగ్రహీత, మొత్తాలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యిన్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత, మరియు సర్వజనులకు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదువబడే సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని ప్రకటించడమైనది. ప్రత్యేకించి, రుణగ్రహీత మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి నోటీసు తేది నుండి దిగువ పేర్కొన్న మొత్తాలు తోపాటు వడ్డీ & ఇతర చార్జీల చెల్లింపునకు లోబడి ఉంటుంది. సెక్యూర్డ్ అసెట్స్ విడిపించుకోవడానికి అందుబాటులోని సమయానికి సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నిబంధనలపై రుణగ్రహీతల దృష్టికి తీసుకురావడమైనది.

రుణ ఖాతా నెం.	బాధ్యులు / చట్టబద్ధ వారసులు / చట్టబద్ధ ప్రతినిధుల పేరు	మొత్తాలు & డిమాండ్ నోటీసు తేది	స్వాధీనతా తేది
TCHHL0803000100201969, TCHHF0803000100218660, TCHIN0803000100204138 & TCHIN0803000100219983	శ్రీ మువ్వల అరుణ్ కుమార్ (రుణగ్రహీత) మరియు సోమ బ్యాగ్ వర్క్స్ & శ్రీమతి మువ్వల సరిత రాణి (సహ-రుణగ్రహీత)	15.03.2024 నాటికి మొత్తాలు రూ. 40,50,512/- (రూపాయలు నలభై లక్షల యాభై వేల ఐదు వందల పన్నెండు మాత్రమే)	18 అక్టోబర్, 2024

స్థిరాస్తి షెడ్యూలు : కృష్ణా జిల్లా, ప్రస్తుతం ఎన్‌టిఆర్ జిల్లా యొక్క ఎస్ఆర్ఓ విజయవాడ పరిధుల్లో, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధుల్లో వించిపేట్ లోగల రెవెన్యూ వార్డు నం.8, బ్లాక్ నం.11, ఎన్.టి.ఎస్.నం.405, మున్సిపల్ వార్డు నం.13ఎ, అసెస్మెంట్ నం.69649, కొత్త అసెస్మెంట్ నం.1073028032, కొత్త వార్డుల నం.40, డోర్ నం.8-23-11/1 లో 39.0చ.గ.లు లేదా 32.60చ.మీ.ల విస్తీర్ణంలో నిర్మించిన గ్రౌండ్ & మొదటి అంతస్తుతో కలిగియున్న ఆర్‌సిసి రూఫ్డ్ భవనము యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు : తూర్పు :** ఈ ఆస్తి & పి/ఓ సుబ్రమణ్యం ఆస్తిల మధ్య ఉమ్మడి గోడ; **దక్షిణం :** రహీం ఖాన్ ఆస్తి; **పడమర :** షేక్ రేష్మా ఆస్తి; **ఉత్తరం :** మున్సిపల్ రోడ్.

తేది : 18 అక్టోబర్2024, సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : విజయవాడ టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున.

KVB Karur Vysya Bank Smart way to bank

ది కరూర్ వైశ్యాబ్యాంకు లిమిటెడ్

వుయ్యూరు బ్రాంచ్, వుయ్యూరు, కృష్ణా జిల్లా. ఫోన్ : 08676-233 393

బంగారు నగల వేలము ప్రకటన

ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారుడు బంగారు నగలపై మా శాఖలో అప్పు తీసుకొని సకాలంలో తమ బకాయిలు చెల్లించని కారణంగా బ్యాంక్ నిబంధనలు ప్రకారం **తేది.30.10.2024 అనగా బుధవారం సాయంత్రం 3.00 గం॥లకు** మా బ్రాంచ్ ఆవరణలో వేలం వేసి బాకీలు వసూలు చేసుకుందామని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

షరతులు నిబంధనలు : 1) వేలంలో పాల్గొనదలచినవారు **రూ.5,000/-లు** ధరావత్తు కట్టి వేలంలో పాల్గొనవలెను. 2) హెచ్చు పాటదారుడు మొత్తం సొమ్ము అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 3) నగలు బరువునకు, నాణ్యతకు బ్యాంకు వారి పూచీ ఏమాత్రం లేదు. 4) ఏ విధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుకొనుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ, వేలం ఆపుటకు గానీ, రద్దు చేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 5) అడ్రస్ నిర్ధారించు ఆధార్ కార్డు కాపీని గాని, పాన్‌కార్డు కాపీని జతచేయవలెను. 6) ఈ ఖాతాదారులలో ఎవరైననూ మరణించిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకముగా తెలియపరచినట్లుగా భావించవలెను. 7) అప్పు వసూలు నోటీసు అందనివారు మరియు నోటీసులు తిరస్కరించినవారు ఈ ప్రకటన తుది నోటీసుగా భావించి వేలం తేదీలోగా సొమ్ము చెల్లించవలెను. 8) జి.ఎస్.టి. వర్తించబడును., 9) ఆన్‌లైన్ బిడ్స్ కూడా స్వీకరించబడును.

వ. నెం.	ఖాతా నెం.	ఋణగ్రస్తుని పేరు మరియు చిరునామా	ఆభరణాలు	బంగారం స్థూల బరువు గ్రా॥లో
1	1487902000004768	మరియమ్మ చదలవాడ, డి.నెం.3-169, శివాలయం వెనుక, గంగానమ్మ గుడి దగ్గర, వుయ్యూరు, ఆంధ్రప్రదేశ్ 521165.	3 (మూడు)	35.3
2	1487948000002345		2 (రెండు)	8.1
3	1487950000006065		2 (రెండు)	31
4	1487950000006162		1 (ఒకటి)	4.9
5	1487950000006229		1 (ఒకటి)	24.1
6	1487951000004675		2 (రెండు)	26

తేది : 21.10.2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : వుయ్యూరు ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, వుయ్యూరు బ్రాంచ్

DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM

Ground & 1st Floor, D.No.31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam - 530020.

O.A. No. 870/23

SUMMONS TO DEFENDANT NO.1 BY WAY OF PAPER PUBLICATION UNDER SUB SECTION (4) OF SECTION 19 OF THE ACT READ WITH SUB-RULE (2A) OF RULE 5 OF THE DEBTS RECOVERY TRIBUNAL (PROCEDURE) RULE, 1993

BETWEEN :
Union Bank of India, Kothapet Branch, GUNTUR. ...Applicant Bank
And
M/s. Eswar Tobaccos and others ...Defendants
To
Def.No.1:
M/s. Eswar Tobaccos, Rep. by its Partner, Kantyhamani Naga Mounika, W/o. Kancheti Raghadev, R/o. Door No. 5-8-70/7A, 2nd Floor, Sai Plaza, Chandra Mouli Nagar, 1st Lane, Guntur-522 006.

SUMMONS TO DEFENDANT NO.1 BY WAY OF PAPER PUBLICATION

Whereas, OA 870/23 is filed by Union Bank of India before Debt Recovery Tribunal, Visakhapatnam and the same is posted to 20-12-2024 For service of summons.Whereas the Hon'ble Tribunal is pleased to issue summons on the said application under section 19 (4) of the Act, filed against you for Recovery of debt. In accordance with Sub-Section 4 of Section 19 of the Act, you the Defendants are directed as under :
(i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted.
(ii) To disclose particulars of assets other than properties and assets specified by applicant under serial number 3A of the Original Application.
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the Original Application, pending hearing and disposal of the application for attachment of properties.
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in ordinary course of his business, any other assets over which security interest is created and/or other assets and properties specified by applicant under serial number 3A of the Original Application without the prior approval of the Tribunal.
(v) You are liable to account for the sale proceeds realized by the sale of the secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with bank or financial institution holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof the applicant before Registrar on **24-12-2024 at 10.30 AM.** failing which the application shall be heard and decided in your absence.
Given under my hand and seal of the Tribunal on this day of the 4th day of October 2024.

Signature of the officer
Authorized to issue Summons.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

IBC, 2016 క్రింద గోయింగ్ కన్సర్న్‌గా విక్రయం కోసం ఇ-వేలం అమ్మకపు ప్రకటన

M/s. ఎతినిక్ స్పైసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో)

రిజిష్టర్డ్ చిరునామా: 6-23-6/బి, జయ టవర్స్, 5/4, అరండల్‌పేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, ఇండియా-522002.

లిక్విడేటర్: కాశి శ్రీనివాస్, (IBBI Registration: IBBI/IPA-003/IPAICAI-N-000237/2019-2020/12840). సంప్రదించు నెం. +91 8008022887; Email:cirp.ethnicspices@gmail.com, srinivaskashyap111080@gmail.com

IBC కోడ్, 2016 క్రింద లిక్విడేషన్ ఎస్టేట్‌లో భాగమైన ఆస్తులు లిక్విడేటర్ రూపొందించిన సంబంధిత నిబంధనలతో చదవబడే, IBBI లిక్విడేషన్ రెగ్యులేషన్స్, 2016 ప్రకారం **M/s.ఎతినిక్ స్పైసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో) గోయింగ్ కన్సర్న్‌గా** కార్పొరేట్ రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇ-వేలం విక్రయ నోటీసు ఇవ్వడమైనది. ఆస్తులను **''ఎక్కడ ఉంది అక్కడే'', ''ఎలా ఉంది అలాగే'', ''ఏది ఉందో అదే'' మరియు ''సహాయం లేకుండా''** పద్ధతిలో **22-11-2024** ఇ-వేలం ప్రక్రియలో విక్రయించబడునని తెలియజేయడమైనది. ప్రతిపాదిత ఇ-వేలం వివరాలు ఈ దిగువ పేర్కొనబడినవి.

చరాస్తులు: ఫైనాన్షియల్ ఆస్తులు	స్థిరాస్తులు: లేవు
రిజర్వుధర:	రూ.2,66,000/- (రెండు లక్షల అరవై ఆరు వేల రూపాయలు)
డిపాజిట్ చేయవలసిన బయానా:	రూ.26,600/- (ఇరవై ఆరు వేల ఆరు వందల రూపాయలు)
అర్హత పొందిన డాక్యుమెంట్లు సమర్పించుటకు చివరి తేది:	05-11-2024
సైట్ సందర్శన మరియు సమాచారాన్ని పంచుకోవడం	07-11-2024 నుండి 14-11-2024
బయానా దాఖలుకు చివరి తేది:	20-11-2024
ఇ-వేలం తేదీ మరియు సమయం:	22-11-2024 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ వరకు
బిడ్ పెంపుదల మొత్తం	రూ.10,000/- పది వేల రూపాయల మల్టిపుల్‌తో

ఎ) ఆస్తులు ఉమ్మడిగా విక్రయించబడతాయి మరియు వ్యక్తిగత ఆస్తుల కోసం వేలం అనుమతించబడవు.
బి) ఇ-వేలం ప్రక్రియ కోసం వివరణాత్మక నిబంధనలు & షరతులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా www.sbi.co.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఇ-వేలం ప్రక్రియ మెమోరాండమ్‌లో అందుబాటులో ఉంటాయి.
సి) వివరణాత్మక నిబంధనలు & షరతులు మరియు పూర్తి ఇ-వేలం ప్రక్రియ పత్రం అనగా ఆస్తుల వివరాలతో కూడిన ఇ-వేలం ప్రక్రియ మెమోరాండం, ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ మరియు అండర్‌టేకింగ్ ఫారం, ఆన్‌లైన్ వేలం విక్రయం యొక్క సాధారణ నిబంధనలు మరియు షరతులు వెబ్‌సైట్ https://bankauctions.in/ లో అందుబాటులో కలవు. **సంప్రదించండి:** టి.జయ ప్రకాష్‌రెడ్డి, prakash@bankauctions.in, 8142000062/64/66
పై షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తులను, కాబోయే బిడ్డర్లు తనిఖీ చేసుకొనుటకు, మరిన్ని వివరాల కోసం దయచేసి రిజల్యూషన్ ఏజెంట్ మెస్సర్స్ రఘు అసోసియేట్స్, శ్రీ వి.యస్.వి.సత్యనారాయణ (మొబైల్: 9440836500/8885552284)ను సంప్రదించగలరు.

ప్రదేశము: హైదరాబాద్ కాశి శ్రీనివాస్, లిక్విడేటర్
తేది: 22-10-2024 M/s. ఎతినిక్ స్పైసెస్ ప్రైవేట్ లిమిటెడ్

ఇ-వేలం అమ్మకం ప్రకటన

IBC, 2016 క్రింద గోయింగ్ కన్సర్న్‌గా విక్రయం కోసం ఇ-వేలం అమ్మకపు ప్రకటన

M/s. ఎతినిక్ ఆగ్రోస్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో)

రిజిష్టర్డ్ చిరునామా: 6-23-6/సి, జయ టవర్స్, 5వ లైను, 4వ క్రాస్ రోడ్డు, అరండల్‌పేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, ఇండియా-522002.

లిక్విడేటర్: కాశి శ్రీనివాస్, (IBBI Registration: IBBI/IPA-003/IPAICAI-N-000237/2019-2020/12840). సంప్రదించు నెం. +91 8008022887; Email: cirp.ethnicagros@gmail.com, srinivaskashyap111080@gmail.com

IBC కోడ్, 2016 క్రింద లిక్విడేషన్ ఎస్టేట్‌లో భాగమైన ఆస్తులు లిక్విడేటర్ రూపొందించిన సంబంధిత నిబంధనలతో చదవబడే, IBBI లిక్విడేషన్ రెగ్యులేషన్స్, 2016 ప్రకారం **M/s.ఎతినిక్ ఆగ్రోస్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో) గోయింగ్ కన్సర్న్‌గా** కార్పొరేట్ రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇ-వేలం విక్రయ నోటీసు ఇవ్వడమైనది. ఆస్తులను ''ఎక్కడ ఉంది అక్కడే'', ''ఎలా ఉంది అలాగే'', ''ఏది ఉందో అదే'' మరియు ''సహాయం లేకుండా'' పద్ధతిలో **22-11-2024** ఇ-వేలం ప్రక్రియలో విక్రయించబడునని తెలియజేయడమైనది. ప్రతిపాదిత ఇ-వేలం వివరాలు ఈ దిగువ పేర్కొనబడినవి.

చరాస్తులు: ఫైనాన్షియల్ ఆస్తులు	స్థిరాస్తులు: లేవు
రిజర్వుధర:	రూ.1,52,000/- (ఒక లక్ష యాభై రెండు వేల రూపాయలు)
డిపాజిట్ చేయవలసిన బయానా:	రూ.15,200/- (పదిహేను వేల రెండు వందల రూపాయలు)
అర్హత పొందిన డాక్యుమెంట్లు సమర్పించుటకు చివరి తేది:	05-11-2024
సైట్ సందర్శన మరియు సమాచారాన్ని పంచుకోవడం	07-11-2024 నుండి 14-11-2024
బయానా దాఖలుకు చివరి తేది:	20-11-2024
ఇ-వేలం తేదీ మరియు సమయం:	22-11-2024 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ వరకు
బిడ్ పెంపుదల మొత్తం	రూ.10,000/- పది వేల రూపాయల మల్టిపుల్‌తో

ఎ) ఆస్తులు ఉమ్మడిగా విక్రయించబడతాయి మరియు వ్యక్తిగత ఆస్తుల కోసం వేలం అనుమతించబడవు.
బి) ఇ-వేలం ప్రక్రియ కోసం వివరణాత్మక నిబంధనలు & షరతులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా www.sbi.co.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఇ-వేలం ప్రక్రియ మెమోరాండమ్‌లో అందుబాటులో ఉంటాయి.
సి) వివరణాత్మక నిబంధనలు & షరతులు మరియు పూర్తి ఇ-వేలం ప్రక్రియ పత్రం అనగా ఆస్తుల వివరాలతో కూడిన ఇ-వేలం ప్రక్రియ మెమోరాండం, ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ మరియు అండర్‌టేకింగ్ ఫారం, ఆన్‌లైన్ వేలం విక్రయం యొక్క సాధారణ నిబంధనలు మరియు షరతులు వెబ్‌సైట్ https://bankauctions.in/ లో అందుబాటులో కలవు. **సంప్రదించండి:** టి.జయ ప్రకాష్‌రెడ్డి, prakash@bankauctions.in, 8142000062/64/66
పై షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తులను, కాబోయే బిడ్డర్లు తనిఖీ చేసుకొనుటకు, మరిన్ని వివరాల కోసం దయచేసి రిజల్యూషన్ ఏజెంట్ మెస్సర్స్ రఘు అసోసియేట్స్, శ్రీ వి.యస్.వి.సత్యనారాయణ (మొబైల్: 9440836500/8885552284)ను సంప్రదించగలరు.

ప్రదేశము: హైదరాబాద్ కాశి శ్రీనివాస్, లిక్విడేటర్
తేది: 22-10-2024 M/s. ఎతినిక్ ఆగ్రోస్ లిమిటెడ్

సంపాదకీయం

అఘాయిత్యాల పరంపర

రాష్ట్రంలో మహిళలు, బాలికలపై హత్యాచారాలు, దాడులు, లైంగిక వేధింపులు మిక్కిలి గగుర్పాటుకు గురి చేస్తున్నాయి. ఒక ఘాతుకం మర్చిపోకముందే మరొకటి చోటు చేసుకొని స్త్రీలను బెంబేలెస్తున్నాయి. ఒక్కో ఘటన చూస్తుంటే వింటుంటే మనం ఉన్నది నాగరిక సమాజంలోనా మధ్య యుగాల్లోనా అనేంత పాశవికంగా జరుగుతున్నాయి. వారం రోజుల్లోనే రాష్ట్రంలో ఇద్దరిపై గ్యాంగ్ రేప్, మరో ఇద్దరిపై ఘోర దాడులు ముంచుకొచ్చాయి. శ్రీసత్యసాయి జిల్లాలో అత్తా కోడళ్లపై దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. కడప జిల్లా బద్వేలులో ఇంటర్ విద్యార్థినిపై ఆమె స్నేహితుడే పెట్రోలు పోసి తగలబెట్టగా, 90 శాతం గాయాలతో ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడి చివరికి ప్రాణాలు విడవడం అత్యంత బాధాకరం. తెనాలిలో నర్సు దాడికి గురై బ్రెయిన్ డెడ్ స్టేజిలో గుంటూరు జనరల్ ఆస్పత్రిలో కొట్టుమిట్టాడుతోంది. ఇటీవలే నంద్యాల జిల్లాలో ఎనిమిదేళ్ల బాలిక అత్యాచారానికి, హత్యకు గురైంది. జూన్‌లో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన వారానికే బాపట్ల జిల్లా చీరాల వద్ద పంట పొలాల్లో మహిళ మృతదేహాన్ని గుర్తించగా ఆమె సామూహిక అత్యాచారం, హత్యకు గురైందని ప్రాథమికంగా పోలీస్ దర్యాప్తు చేపట్టారు. ఇవి లోకానికి తెలిసొచ్చిన అఘాయిత్యాల్లో కొన్ని మాత్రమే. బయటికి రానివి ఇంకా ఎన్ని ఉన్నాయో తెలీదు.

మహిళలపై నేరాలు ఇంతగా పెచ్చుమీరడానికి ఉన్మాదులు యథేచ్ఛగా చెలరేగి పోవడానికి ప్రధాన కారణం నేరం చేయకూడదన్న భయం లేకపోవడమే. సత్వర దర్యాప్తు, నిందితులకు చట్ట ప్రకారం శిక్షలు పడితేనే నేరాలు అదుపులోకి వస్తాయి. ఉదాహరణకు జూన్‌లో బాపట్ల జిల్లాలో మహిళ హత్యాచారానికి గురైతే ఇప్పటికీ కేసు అతీగతీ లేదు. అలాంటిదే ఇంకో ఘటన జరిగాక తీరిగ్గా ఇప్పుడు ప్రత్యేక కోర్టులని, హైకోర్టుకు లేఖ రాస్తామంటున్నారు ముఖ్యమంత్రి, హోం మంత్రి. ఆడపిల్లపై చేయి వేసిన వాడికి అదే చివరి రోజవతుందని సి.ఎం, హోం మంత్రి నాలుగు మాసాల్లో ఎన్నో సార్లు హూంకరించినా ఘోరాలు ఆగింది లేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళలపై, చిన్న పిల్లలపై నేరాలు 74 జరిగాయన్నది ఒక లెక్క. ఆరుగురు హత్యకు గురికాగా, మరో ఐదుగురు బలవన్మరణాలకు పాల్పడ్డారు. అలాగని ఈ ప్రభుత్వం వచ్చాకనే మృగాళ్లు పుట్టుకొచ్చారని కాదు. గత ప్రభుత్వంలోనూ మహిళలపై కిరాతకాలు జరిగాయి. దిశ పోలీస్‌స్టేషన్లు, యాప్ అన్నా ఘోరాలు నిరాటంకంగా జరిగాయి. ప్రస్తుత ప్రభుత్వం వల్లిస్తున్న ఫాస్ట్ ట్రాక్, స్పెషల్ కోర్టులు, నేరస్తులపై ఉక్కుపాదం వంటివి కూడా ఆ కోవలోనివే. అప్పుడూ ఇప్పుడూ మహిళలే సమిధలవుతున్నారు.

కేంద్రంలో మోడీ పాలన వచ్చాక దేశ వ్యాప్తంగా, ముఖ్యంగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో మహిళలపై అఘాయిత్యాలు ఒక ధోరణిగా మారిపోయాయి. నయా-ఉదారవాదం, మతోన్మాదాలే మహిళలపై హింసను ప్రేరేపిస్తున్నాయన్నది వాస్తవం. మణిపూర్‌లో కొన్ని నెలలపాటు కీచకపర్వం నడిచింది. ఇంకా నడుస్తోంది. అందుకు బాధ్యుడైన తమ సి.ఎం ను మార్చకుండా బిజెపి, మోడీ వెనకేసుకొచ్చారు. గుజరాత్‌లో ఆరేళ్ల బాలికపై స్కూలు హెడ్ మాస్టర్ లైంగికంగా హింసించి హత్య చేశాడు. మహారాష్ట్రలో ఇద్దరు విద్యార్థినులపై లైంగిక దాడి జరిగింది. 'బేటీ పఢావ్ బేటీ బచావ్' అంటే ఇదేనా? స్త్రీలకు ఎటువంటి విలువ లేదని చెప్పే సనాతన, మనువాదుల ఏలుబడిలో మహిళలకు రక్షణ ఉంటుందా? వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 30 వేల మంది మహిళలు, పిల్లలు అదృశ్యమయ్యారని బాధపడ్డ జనసేనాని, తాను పాలనలోకొచ్చాక ఆ విషయాన్ని మర్చిపోవడానికి, ప్రస్తుతం రాష్ట్రంలో స్త్రీలపై జరుగుతున్న దుర్మార్గాలపై మౌనం బిజెపి సనాతన ధర్మాన్ని భుజానేసుకున్నందుకేనేమో! ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు చరిస్తారన్నది ఒక శ్లోకం. పూజించటం మాటేమోగాని స్త్రీలను బతకనివ్వని చెరబట్టే విపత్కర రోజులు దాపురించాయి. మహిళలకు రక్షణ కల్పించడం ప్రభుత్వాల బాధ్యత. ప్రభుత్వాలకు ఆ బాధ్యత తెలియజెప్పేందుకు ఉద్యమాలే శరణ్యం.

మహనీయుల మాట



మాట్లాడాల్సిన చోట
మౌనంగా వుండడం...
మౌనంగా వుండాల్సిన చోట
మాట్లాడడం...
రెండూ తప్పే.
- డా॥ బి.ఆర్. అంబేద్కర్,
భారత రాజ్యాంగ నిర్మాత.

పేదరికాన్ని గణించడం ఇలానా...



రోజుకు తలసరి ఖర్చు రూ.53 కన్నా తక్కువ చేస్తున్నవారి శాతం 2011-12 లో 12 ఉంటే 2022-23లో అది 2 శాతానికి తగ్గిందని ఆ నివేదికలు అంటున్నాయి! ఆ యా దేశాల ప్రభుత్వాలు అనుసరిస్తున్న లోపభూయిష్టమైన ప్రమాణాలనే ప్రాతిపదికగా తీసుకుని ప్రపంచబ్యాంక్ ఈ నిర్ధారణలకు వచ్చింది. తద్వారా పలు మూడవ ప్రపంచ దేశాల ప్రభుత్వాలు పేదరికం తగ్గిపోయిందంటూ చేసుకుంటున్న ప్రచారానికే వంత పాడుతోంది. కోట్లాది మంది ప్రజలు పేదరికం లోంచి విముక్తి చెందారంటూ సాగుతున్న ఈ ప్రచారం కేవలం క్రూరమైన అవహేళన మాత్రమే. ఐరాస నిర్దేశించిన అభివృద్ధి లక్ష్యాలను ఎంత వరకూ ఆ యా దేశాలు చేరుకోగలిగాయన్న విషయం రాబోయే రోజుల్లో ముందుకు రానుంది. అందుచేత ఇటువంటి తప్పుడు ప్రచార హోరు మరి కాస్త పెరుగుతుంది.



ప్రభాత్ పట్నాయక్

'పేదరికం' అని వాళ్ళు పరిగణించేదానిని అంచనా కట్టే పనిలో అనేక అంతర్జాతీయ సంస్థలు ఇప్పుడు మునిగివున్నాయి. కొంత కాలం వరకూ ఈ పని ప్రపంచ బ్యాంక్ చూసేది. ఇప్పుడు ఐరాస అభివృద్ధి ప్రాజెక్టు, హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇనీషియేటివ్ అనే ఆక్స్‌ఫర్డ్ సంస్థ ఆ పనిలో ఉన్నాయి. ఇవేవీ వాస్తవంగా పేదరికాన్ని అంచనా కట్టే లక్ష్యంతో లేవు. నయా ఉదారవాదాన్ని అందంగా చిత్రించే పనిలో ఉన్నాయి. "కడు పేదరికం" అంటే 2011 నాటి డాలర్ కొనుగోలుశక్తి ప్రాతిపదికన రోజుకు 1.90 డాలర్లు తలసరి వినియోగం కన్నా హీన స్థాయిలో ఉండడం. అంటే తలసరి రోజుకు దాదాపు రూ.53 ఖర్చు చేయగలిగే పరిస్థితి ఉంటే అది 'కడు పేదరికం' స్థాయికి ఎగువన ఉన్నట్టే. ప్రపంచబ్యాంక్ అంచనా ప్రకారం 1990 దశాబ్దం చివరి భాగంలో ఈ స్థాయి కన్నా దిగువన సుమారు 30 శాతం ప్రపంచ జనాభా ఉండేవారు. 2022 నాటికి ఆ స్థాయికి దిగువన కేవలం 10 శాతం కన్నా కూడా తక్కువే ఉన్నారని ప్రపంచబ్యాంక్ తెలిపింది. అంటే నయా ఉదారవాద విధానాల అమలు తర్వాత కోట్లాదిమంది ప్రపంచ జనాభా కడు పేదరిక స్థాయి నుండి బైట పడ్డారు అన్నది ప్రపంచబ్యాంక్ చెప్పదలచుకుంది. ఇది పూర్తిగా లోపభూయిష్టమైన అంచనా. ఎలాగో ఇప్పుడు చూద్దాం.

ప్రపంచబ్యాంక్ అంచనా కట్టే పద్ధతిలో మూడు పొరపాట్లు ఉన్నాయి. **మొదటిది:** ఒక వ్యక్తి దగ్గర ఉన్న సంపద పెరిగిందా, తరిగిందా అన్నది ప్రపంచబ్యాంక్ లెక్కలోకి తీసుకోకుండా కేవలం ఆ వ్యక్తి ఆదాయం పరిస్థితిని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటుంది. **రెండవది:** ఒక వ్యక్తి ఆదాయాన్ని అంచనా కట్టడానికి ఆ వ్యక్తి చేసే వ్యయాన్ని ప్రాతిపదికగా తీసుకుంటుంది. **మూడవది:** వాస్తవ వ్యయాన్ని అంచనా కట్టడానికి అది ధరల సూచికను ప్రాతిపదికగా తీసుకుంటుంది. ఈ ధరల సూచిక వాస్తవ జీవన వ్యయాన్ని సక్రమంగా ప్రతిబింబించడం లేదని అందరికీ తెలుసు. ఈ మూడు పొరపాట్ల ఫలితంగా వచ్చే నిర్ధారణలు చాలా పెద్ద పొరపాటు అంచనాలకు దారి తీస్తాయి. ఇప్పుడు ఒక్కొక్క అంశాన్నీ చూద్దాం.

ఒక వ్యక్తి ఆర్థిక స్థాయిలో వచ్చిన మార్పులను పరిశీలించడానికి ఆ వ్యక్తికి వస్తున్న ఆదాయాన్ని, ఆ వ్యక్తి వద్దనున్న సంపదలో పెరుగుదల లేదా తరుగుదలను- ఈ రెండింటినీ లెక్కలోకి తీసుకోవాలి.

ఉదాహరణకు: ఒక వ్యక్తికి ఏడాది క్రితం ఎంత ఆదాయం వస్తోందో. ఇప్పుడూ అంతే ఆదాయం వస్తోందనుకోండి. కాని ఇదే ఏడాది కాలంలో ఆవ్యక్తి దగ్గరున్న సంపద కాస్తా హరించుకు పోయిందనుకోండి. అటువంటి వ్యక్తి ఆదాయంలో ఏ మార్పూ లేదు కనుక ఆర్థిక స్థాయిలోనూ ఏ మార్పూ లేదని మనం చెప్పగలమా? ఉన్న సంపద కాస్తా హరించుకుపోయినప్పుడు ఆ వ్యక్తి మరింత పేదరికంలోకి జారిపోయినట్టు కాదా? కాని ప్రపంచబ్యాంక్ పద్ధతిలో ఆ వ్యక్తి సంపద పరిస్థితి ఏమార్పులకు లోనైంది అన్న అంశం పరిశీలనలోనే ఉండదు. నయా ఉదారవాద విధానాలు అంటేనే సంపదను కొల్లగొట్టి పోగేసుకోవడం. అంటే చాలామంది వ్యక్తులను వారి వారి సంపదకు దూరం చేసి దానిని స్వాహా చేయడం. ఇటువంటి విధానాలను ఒకపక్క అమలు చేస్తూ మరొకపక్క కోట్లాది మంది పేదరికం లోంచి బైట పడ్డారని చెప్పుకోవడం అవహేళన చేయడమే.

రెండవది: ఆదాయాన్ని లెక్కించడంలో కూడా వాస్తవ ఆదాయాన్ని లెక్కించకపోవడం. భారతదేశంతో సహా చాలా దేశాల్లో వ్యక్తుల వాస్తవ ఆదాయాలకు సంబంధించిన వివరాలు లేవు. ఆదాయం అంటే ఏ యే అంశాలను పరిశీలించాలి అన్నదే ఒక సంక్లిష్టమైన విషయం. అందుచేత వ్యయాన్ని పరిగణనలోకి తీసుకోవడం పరిపాటి అయింది. వ్యయానికి సంబంధించి లెక్కలు లభిస్తున్నాయి గనుక దానినే ప్రాతిపదికగా తీసుకుని వ్యక్తుల ఆదాయాలను లెక్కించడం జరుగుతోంది.

వ్యయాన్ని బట్టి ఆదాయం లెక్కించాలనుకున్నప్పుడు ఆ వ్యక్తి సంపద లో వచ్చిన మార్పులను పరిశీలించకపోవడం ఏమాత్రమూ క్షంతవ్యం కాదు. ఎందుకంటే ఒక వ్యక్తి ఆదాయం పడిపోయినా, ఆ వ్యక్తి తన వద్దనున్న ఇతర సంపదను అమ్ముకుని ఆ సొమ్ముతో గతంలో మాదిరిగానే తన వ్యయాన్ని కొనసాగించవచ్చు. వాస్తవానికి ఆ వ్యక్తి పేదరికం పెరిగింది అని నిర్ధారించాలి. కాని వ్యయం స్థాయి యథాతథంగా నిలబడింది గనుక ఆ వ్యక్తి పేదరికం పెరగలేదు అని నిర్ధారించడం అర్ధరహితం కాదా ?

> **నయా ఉదారవాద విధానాలు అంటేనే సంపదను కొల్లగొట్టి పోగేసుకోవడం. అంటే చాలామంది వ్యక్తులను వారి వారి సంపదకు దూరం చేసి దానిని స్వాహా చేయడం. ఇటువంటి విధానాలను ఒకపక్క అమలు చేస్తూ మరొకపక్క కోట్లాది మంది పేదరికం లోంచి బైట పడ్డారని చెప్పుకోవడం అవహేళన చేయడమే.**

మూడవది: వ్యయాన్ని లెక్కించినప్పుడు కూడా వాస్తవ వ్యయం ఎంతో నిర్ధారించడానికి ఆ వ్యయాన్ని ధరల సూచీతో పోల్చి సరి చేస్తారు. ఈ ధరల సూచీ వాస్తవ ధరల పెరుగుదలను ప్రతిబింబించదు. ప్రజలకు గల సాధారణ అవసరాలను బట్టి కొన్ని వస్తువులను మాత్రం లెక్కలోకి తీసుకుని వాటి ధరల్లో వచ్చే మార్పులను మార్కెట్ సర్వే ద్వారా నిర్ధారిస్తారు. దానిని బట్టి ధరల సూచీ లో మార్పులను నిర్ధారిస్తారు. ఐతే, ఎప్పటినుంచి పెరుగుదలను పరిశీలించాలి అన్నదానికి ఒక సంవత్సరాన్ని ప్రాతిపదికగా తీసుకుంటారు (ఉదా: 1960, 1982, 2011-ఈ సంవత్సరాలను బేస్ సంవత్సరాలుగా తీసుకుని వివిధ ధరల సూచికలు రూపొందుతాయి). అయితే, అప్పటికీ, ఇప్పటికీ అవే సరుకులను అదే ప్రాధాన్యతతో ప్రజలు ఉపయోగించరు. వినియోగంలో వచ్చే మార్పులను ఈ ధరల సూచీ పరిగణనలోకి తీసుకోదు. అదే మాదిరిగా బేస్ సంవత్సరం నాడు లభించిన సరుకులు ఇప్పుడు లభించవు కూడా. ఈ మార్పులను ధరల సూచీ లెక్కలోకి తీసుకోదు.

ఉదాహరణకి: నయా ఉదారవాద విధానాలు వచ్చాక చాలా సేవలు ప్రైవేటుపరం అయ్యాయి. ముఖ్యంగా విద్య, వైద్యం. ఇవి అంతకు మునుపు ప్రభుత్వ వ్యవస్థ ద్వారా అందేవి. ఇప్పుడు వాటి ఖరీదు విపరీతంగా పెరిగిపోయింది. వాటిని వినియోగించడం ప్రజలకు అనివార్యం. కాని ధరల సూచీ ఈ రెండింటినీ ఇప్పటికీ ఉచితంగానే లభిస్తున్నవిగా పరిగణిస్తుంది. ఉదాహరణకు ఒక ప్రభుత్వ ఆస్పత్రిలో ఒక ఆపరేషన్‌కు బేస్ సంవత్సరంలో రూ.1000 వసూలు చేసినది ఇప్పుడు రూ.2000 వసూలు చేస్తే, ఈ తేడాను మాత్రమే ధరల సూచీ లెక్కలోకి తీసుకుంటుంది. ప్రభుత్వ వైద్య వ్యవస్థ విస్తరించనందు వలన ప్రైవేటు వైద్యానికి అనివార్యంగా ప్రజలు పోవలసివస్తోంది. అక్కడ ఇదే ఆపరేషన్‌కు రూ.10,000 వసూలు చేస్తారు. కాని ధరల సూచీలో ప్రభుత్వ ఆస్పత్రులలో పెరిగిన ఫీజులను మాత్రమే లెక్కలోకి తీసుకుంటారు. వాస్తవ జీవన వ్యయం ధరల సూచీలో చూపుతున్న దానికన్నా ఎన్నో ఎక్కువ రెట్లు పెరిగింది. కాని దానిని లెక్కించనందు వలన అధికారిక ధరల సూచీని మాత్రమే పరిగణనలోకి తీసుకుని ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డట్టు చిత్రిస్తారు.

నిజానికి జీవన వ్యయం పెరిగిన ప్రతీ సందర్భంలోనూ ప్రజలు సర్దుబాటుకు రెండు విధాలుగా ప్రయత్నిస్తారు. మొదటిది: ఉన్న ఆస్తులను, సంపదను అమ్ముకోవడం. లేదా అప్పులు చేయడం.

రెండవది: వినిమయాన్ని తగ్గించుకోవడం. అలా వినిమయాన్ని తగ్గించుకోవలసి వచ్చినప్పుడు అత్యంత అవసరమైన వాటికి మాత్రమే ఖర్చు చేస్తారు. వైద్యం అటువంటి అత్యవసరమైన ఖర్చు. ప్రైవేటీకరణ కారణంగా దాని ఖర్చు బాగా పెరిగింది. ఐనా ఖర్చు చేయక తప్పదు. అందుకోసం ప్రజలు తమ తిండి ఖర్చులను సైతం తగ్గించుకోవలసి వస్తోంది. పిల్లల చదువు నిమిత్తం చేసే ఖర్చుకు కూడా అటువంటి ప్రాధాన్యతే ఉంటుంది. ఈ రెండు సేవలనూ ప్రైవేటు రంగం నుండి పొందవలసి వస్తున్నందున భారతదేశంలో అత్యధిక కుటుంబాలలో తమకున్న బంగారాన్ని, ఇల్లును, లేదా పొలాన్ని అమ్ముకునో, తాకట్టు పెట్టో సర్దుబాటు చేసుకోడం సర్వసాధారణం అయిపోయింది. ఇది గ్రామీణ ప్రాంతాల్లో మరీ ఎక్కువగా జరుగుతోంది. దాని ఫలితంగా ఆ కుటుంబాల ఆహార వినియోగంలో తీవ్ర మార్పులు వచ్చాయి. తిండి ఖర్చులు తగ్గించుకోవడం వలన ఆర్థిక స్థితిగతుల్లో పెద్ద మార్పులు రావన్న సంగతిని వారు గమనించడం లేదు. ప్రజల ఆస్తులు, అప్పులను సర్వే చేసే అఖిల భారత వ్యవస్థ ఎఐఆర్‌డిఐఎస్ 2013 కు, 2019 కి మధ్య కాలంలో గ్రామీణ ప్రాంతంలో అప్పుల పాలైన కుటుంబాల సంఖ్య 11 శాతం పెరిగినట్టు తేల్చింది. దానితోబాటు సగటు కుటుంబ రుణం 43 శాతం పెరిగినట్టు కూడా తేల్చింది. అంతేగాక సగటు ఆస్తుల విలువ 39 శాతం తగ్గినట్టు నిర్ధారించింది. ఇదంతా కేవలం 7 సంవత్సరాల మధ్య కాలంలో మాత్రమే సుమా. ఇక పట్టణాలలో పరిస్థితి కూడా ఏమంత మెరుగ్గా లేదు. స్వయం ఉపాధి ద్వారా జీవించే కుటుంబాల రుణం 24 శాతం పెరిగింది. సగటు ఆస్తుల విలువ 29 శాతం తగ్గింది. అంటే దేశంలో ప్రజల సంపద నయా ఉదారవాద కాలంలో క్షీణించింది అన్నది స్పష్టం.

ఇక రెండో విధంగా సర్దుబాటు చేసుకునేవారి విషయం చూద్దాం. తమ వినిమయాన్ని తగ్గించుకోవడం ద్వారా జీవన వ్యయ భారాన్ని తగ్గించుకోవాలనుకునేవారి విషయంలో కనీస పోషకాహారం 2200 క్యాలరీలు కూడా పొందలేకపోతున్నవారి శాతం 1993-94లో 58 ఉంటే 2011-12 నాటికి అది 68 శాతానికి పెరిగింది. ఇది గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి. ఇక పట్టణాలకు వస్తే కనీసం 2100 క్యాలరీల శక్తినిచ్చే ఆహారాన్ని పొందలేనివారి శాతం 57 నుండి 65కి పెరిగింది. 2017-18లో మళ్ళీ సర్వే జరిపితే వచ్చిన గణాంకాలు మరీ ఘోరంగా ఉన్నాయి. దాంతో ఆ గణాంకాల వివరాలను బహిరంగ పరచడానికి మోడీ ప్రభుత్వం సాహసించలేదు. ఆ సర్వేలో గ్రామీణ ప్రాంతంలో కనీసపు స్థాయిలో పౌష్టికాహారం పొందలేకపోతున్నవారి శాతం 80 దాటింది.

వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే ప్రపంచ బ్యాంక్ నివేదికలు మాత్రం దానికి పూర్తి భిన్నంగా ఉంటున్నాయి.

రోజుకు తలసరి ఖర్చు రూ.53 కన్నా తక్కువ చేస్తున్నవారి శాతం 2011-12 లో 12 ఉంటే 2022-23లో అది 2 శాతానికి తగ్గిందని ఆ నివేదికలు అంటున్నాయి! ఆ యా దేశాల ప్రభుత్వాలు అనుసరిస్తున్న లోపభూయిష్టమైన ప్రమాణాలనే ప్రాతిపదికగా తీసుకుని ప్రపంచబ్యాంక్ ఈ నిర్ధారణలకు వచ్చింది. తద్వారా పలు మూడవ ప్రపంచ దేశాల ప్రభుత్వాలు పేదరికం తగ్గిపోయిందంటూ చేసుకుంటున్న ప్రచారానికే వంత పాడుతోంది. కోట్లాది మంది ప్రజలు పేదరికం లోంచి విముక్తి చెందారంటూ సాగుతున్న ఈ ప్రచారం కేవలం క్రూరమైన అవహేళన మాత్రమే. ఐరాస నిర్దేశించిన అభివృద్ధి లక్ష్యాలను ఎంత వరకూ ఆ యా దేశాలు చేరుకోగలిగాయన్న విషయం రాబోయే రోజుల్లో ముందుకు రానుంది. అందుచేత ఇటువంటి తప్పుడు ప్రచార హోరు మరి కాస్త పెరుగుతుంది.

(స్వేచ్ఛానుసరణ)


మగువా... ! మేలుకో... !

ఆడది అంటే...! అమ్మోరు అంటారు
ఇలవేల్పని గొప్పగా చెబుతారు
ఆదిపరాశక్తి అంటూ...!
దీక్షలు పట్టి భజనలు చేస్తారు
అర్ధ నగ్న విన్యాసాలతో...
జనం కళ్ళకు గంతలు కడతారు
ఇన్ని వేషాలు వేసినాక
ఆడపిల్ల కంటికి కనపడితే చాలు...
అచ్చోసిన ఆంబోతు మాదిరి
అత్యాచారానికి తెగపడతారు
విచక్షణ పట్టని మృగంలా
పశు బలం ప్రయోగిస్తారు.
భక్తి ఓ నటన, భయం ఓ ముసుగు
మనువాద మూర్ఖత్వానికి పుట్టిన
వికృత శిశువులు వీళ్ళు
రాజ్యం ఇప్పుడు నకిలీ భక్తుల
ఏలుబడిలో శవ రాజకీయాలు
నడుపుతోంది.
ధన మదాంధుల నెయ్యంతో
రేబిస్ సోకిన కుక్కలా
రెచ్చిపోతోంది.
వ్యవస్థలన్నీ మౌఢ్యం గుమ్మం
ముందు
కావలి కుక్కల్లెక్క ఊడిగం చేస్తున్నవేళ
మగువల రక్షణ నేడొక ఎండమావి
కంచే చేను మేస్తున్నప్పుడు
కాపాడేదెవరు...?
సాంప్రదాయం ముసుగులో
చావమని
సిగ్గు లేని రాజ్యం శాసనాలు చేస్తోంది
వంటింటి కుందేలులా పడి
వుండమని
ప్రవచన పురాణాలు వల్లె వేయిస్తోంది.
బేల హరిణివై వణికిపోతే కుదరదు తల్లీ!
నువ్వే ఒక సైన్యంగా మారితేనే మనుగడ
సివంగిలా తలపడినప్పుడే భద్రత
ప్రశ్నించే సత్తా నీ వశమైనప్పుడు
నిలదీసే ధైర్యం నీ సొంతమైనప్పుడు
తోక ముడవకపోదు పురుషాధిక్యం
మట్టి కరవకమానదు ఆధిపత్య
భావజాలం.

- వి.రాజగోపాల్, విజయనగరం.

బీమా రంగంలో కార్పొరేట్ అనుకూల మార్పులు

> **నూతన ఆర్థిక విధానాల ప్రధాన లక్ష్యం ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడం. కేంద్రంలో మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది ప్రైవేటీకరణ దశ దాటి కార్పొరేటీకరణ స్థాయికి చేరింది. పంచభూతాలతో సహా రైల్వే, విమాన, పోర్టులు, బొగ్గు, స్టీల్ అన్నింటినీ కార్పొరేట్లకు దోచి పెడుతున్నారు. అందులో భాగంగానే ఐ.ఆర్.డి.ఎ.ఐ ని శిఖండిలా అడ్డుపెట్టుకొని ఎల్.ఐ.సి ని నాశనం చేసి ప్రైవేటు కార్పొరేట్ కంపెనీలకు ఎల్.ఐ.సి ని, బీమా మార్కెట్ మొత్తాన్ని కట్టబెట్టడానికి కేంద్ర ప్రభుత్వం వెనుక వుండి కథ నడిపిస్తున్నది.**



వ్యాసం



బి. వెంకట్రావు

దేశంలోని పౌరులందరికీ 2047 నాటికి ఇన్సూరెన్స్ అందించడమే లక్ష్యమని మాస్టర్ సర్కులర్ (12.6.2024) విడుదల సందర్భంగా 'ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా' (ఐ.ఆర్.డి.ఎ.ఐ) చెప్పింది. కానీ ఈ సర్క్యులర్‌లో పేర్కొన్న అంశాలు అందుకు విరుద్ధంగా ఉన్నాయి.

లాభనష్టాల దృష్టితో ఎల్.ఐ.సి ని చూడకూడదు, దేశంలోని మారుమూల ప్రజలకు కూడా బీమా సౌకర్యం కల్పించాలి, ప్రజల డబ్బు ప్రజలకే చెందాలి, ఇన్సూరెన్స్ అంటే దీర్ఘకాలిక పెట్టుబడి, ప్రజా సంక్షేమం ప్రధానం అనే ప్రధాన ఉద్దేశాలతో 1956లో ఎల్.ఐ.సి ని ఏర్పాటు చేశారు.

ఐ.ఆర్.డి.ఎ.ఐ ఏర్పాటు నేపథ్యం

భారతదేశంలో 1991లో ప్రారంభమైన నూతన ఆర్థిక విధానాలను ఆసరా చేసుకొని ఇన్సూరెన్స్ మార్కెట్‌లో ఉన్న లాభాలను సొంతం చేసుకోవడానికి ప్రైవేట్ వ్యాపారస్తులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చారు. దీని ఫలితంగానే కేంద్రం 1999లో ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐ.ఆర్.డి.ఎ.ఐ) ఏర్పాటు చేసింది. అంతకు ముందే టెలికం రంగంలో సంస్కరణల కోసం టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (టి.అర్.ఎ.ఐ) 1997లో ఏర్పాటయింది.

ఇవి నిజంగా స్వతంత్ర సంస్థలేనా?

ఇవి పేరుకు మాత్రమే స్వతంత్ర సంస్థలు. ఆచరణలో మాత్రం కేంద్ర ప్రభుత్వ కీలుబొమ్మలు. ట్రాయ్ అమలులోకి వచ్చిన తర్వాత టెలికం రంగంలో అతి పెద్ద సంస్థగా ఉన్న ప్రభుత్వ రంగ బి.ఎస్.ఎన్.ఎల్ ను నాశనం చేసి ఆ స్థానాన్ని అంబానీ కంపెనీ అయిన జియో ఎలా ఆక్రమించిందో మనం ప్రత్యక్షంగా చూస్తున్నాము. ఇన్సూరెన్స్ రంగంలో కూడా ఐ.ఆర్.డి.ఎ.ఐ పెత్తనం కొనసాగితే అంతిమంగా ఎల్.ఐ.సి పరిస్థితి కూడా బి.ఎస్.ఎన్.ఎల్ మాదిరిగానే మారిపోతుంది.

ఐ.ఆర్.డి.ఎ.ఐ మాస్టర్ సర్క్యులర్‌తో ఎల్.ఐ.సి లో ముఖ్యంగా వచ్చిన పలు మార్పుల గురించి తెలుసు కోవాల్సి వుంది.

కనీస బీమా, ప్రీమియం పెంపు

ప్రాచుర్యం పొందిన అన్ని పాలసీల కనీస బీమా రూ. ఒక లక్ష నుండి రూ. రెండు లక్షలకు పెంచారు. అదేవిధంగా ప్రీమియం రూ. ఒక లక్షకు రూ.300 నుండి రూ.500 వరకు పెరిగింది.

సరెండర్ విలువ పెంపు, గడువు తగ్గింపు

ఇది ఎల్.ఐ.సి ఏర్పాటు సందర్భంగా పెట్టుకున్న ప్రాథమిక నియమంగా వున్న 'దీర్ఘకాలిక పెట్టుబడి' అనే సూత్రానికి పూర్తిగా విఘాతం కలిగించేది. ఇప్పటి వరకు ఎల్.ఐ.సి లో పాలసీ తీసుకున్న వారు తమ డబ్బును దీర్ఘకాలం పాటు ఎల్.ఐ.సి లో కొనసాగించేందుకు మానసికంగా సిద్ధపడి పాలసీ తీసుకునేవారు. ఒకవేళ ఏదైనా అత్యవసరమైతే లోన్ తీసుకునే వారు తప్ప సరెండర్ చేసుకోవడానికి ఇష్టపడేవారు కాదు. కానీ ఇప్పుడు ఐ.ఆర్.డి.ఎ.ఐ నిబంధనను అనుసరించి ఒక సంవత్సరం తర్వాత పాలసీ రద్దు చేసుకున్నా కూడా కట్టిన డబ్బులో ఎక్కువ మొత్తం పాలసీదారుడికి చెల్లించాలన్న నిబంధన ఎల్.ఐ.సి సంస్థను స్థిరమైన అభివృద్ధి నుండి ఒడిదుడుకుల వైపు నెడుతుంది.

ఏజెంట్లపై ప్రత్యక్ష దాడి

ఫస్ట్ ప్రీమియం కమిషన్ తగ్గుతుంది. 35 నుండి 28 శాతానికి తగ్గించారు. రెన్యువల్ కమీషన్‌లో 5 శాతం పెంచారు. సరెండర్ విలువ పెంచి ఒక సంవత్సరం తర్వాత సరెండర్‌కు అవకాశం ఇచ్చి నాలుగైదు సంవత్సరాలలో కమీషన్ పెంచడమంటే దీనిని ఎంతమంది పొందగలరు. మరో 2 శాతం కమీషన్ ఆరవ సంవత్సరం ప్రీమియం చెల్లించిన తర్వాత ఇస్తామంటున్నారు. ఇది కూడా రూ.5 లక్షల సమ్ అస్యూర్డ్ ఆ పైన పాలసీలకి మాత్రమే వర్తిస్తుంది. అంటే ఆలోపు పాలసీలకు 2 శాతం కమీషన్ వుండదని అర్థం.

ఏజెంట్ల మెడపై కత్తి

క్లా బ్యాక్ ఆఫ్ కమీషన్ అనేది విదేశాలలో ఇప్పటికే అమలులో ఉంది. ఇన్సూరెన్స్ రంగంలో 'క్లా బ్యాక్ ఆఫ్ కమీషన్' అంటే 'బీమా ఏజంట్ లేదా బ్రోకర్ ఒక పాలసీపై వారు సంపాదించిన కమీషన్‌లో కొంత భాగాన్ని లేదా మొత్తాన్ని బీమా కంపెనీకి తిరిగి చెల్లించాలి". ఇందువల్లనే ఐ.ఆర్.డి.ఎ.ఐ దీని గురించి ఎక్కడా స్పష్టత ఇవ్వలేదు. కానీ సెంట్రల్ ఆఫీస్ మార్కెటింగ్ విభాగపు సూచనల మేరకు చర్యలు వుంటాయని మాత్రమే పేర్కొంది. ఇది ఏజెంట్లను మోసగించటమే.

ఎల్.ఐ.సి పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరికి కారణం?

1991 నుండి ప్రారంభమైన నూతన ఆర్థిక విధానాల ప్రధాన లక్ష్యం ప్రైవేటు రంగాన్ని ప్రోత్స హించడం. కేంద్రంలో మోడీ నేతృత్వం లోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది ప్రైవేటీకరణ దశ దాటి కార్పొరేటీకరణ స్థాయికి చేరింది. ఫలితంగా అన్ని రంగాలలో ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేయడమే ప్రభుత్వం పని అయినట్లుగా కేంద్ర ప్రభుత్వ విధానాలు కొనసాగుతూ వచ్చాయి. పంచభూతాలతో సహా రైల్వే, విమాన, పోర్టులు, బొగ్గు, స్టీల్ అన్నింటినీ కార్పొరేట్లకు దోచి పెడుతున్నారు. అందులో భాగంగానే ఐ.ఆర్.డి.ఎ.ఐ ని శిఖండిలా అడ్డుపెట్టుకొని ఎల్.ఐ.సి ని నాశనం చేసి ప్రైవేటు కార్పొరేట్ కంపెనీలకు ఎల్.ఐ.సి ని, బీమా మార్కెట్ మొత్తాన్ని కట్టబెట్టడానికి కేంద్ర ప్రభుత్వం వెనుక వుండి కథ నడిపిస్తున్నది.

ప్రభుత్వ దూకుడుకు అడ్డుకట్ట వేయలేమా!

ఈ ప్రభుత్వ ఉద్దేశపూర్వక కుట్రను ఎదుర్కోవాలంటే ఏజెంట్లు, ఉద్యోగులు పాలసీదారుల సహకారంతో ప్రభుత్వం తన నిర్ణయాలను వెనక్కి తీసుకునే విధంగా ఉద్యమాలు నిర్వహించాలి. మూడు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని దేశ రాజధానిలో రైతులు చేసిన పోరాటం, స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం గత 1400 రోజుల నుండి అక్కడి కార్మికులు చేస్తున్న పోరాటంలా ఎల్.ఐ.సి ఏజెంట్లు కూడా పట్టుదలతో పోరాటం నిర్వహించాలి. అప్పుడు మాత్రమే ఎల్.ఐ.సి ని కాపాడుకోగలం. అందుకు ఎల్.ఐ.సి ఏజెంట్లు అందరూ సన్నద్ధం కావాల్సి వుంటుంది.

/ వ్యాసకర్త ఎ.పి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా, ఆంధ్ర ప్రదేశ్ కమిటి, సెల్ : 9700113397 /

జనవాక్యం

భారతీయుల 'గల్ఫ్' ఇక్కట్లు

పొట్ట కూటి కోసం, కుటుంబాన్ని పోషించుకోవడం కోసం ఏజెంట్ల మాటలు నమ్మి, గల్ఫ్ దేశాలకు వెళ్లి భారతీయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా ఓ యువకుడు సోషల్ మీడియా వేదికగా వ్యక్తం చేసిన బాధలు అందుకు నిదర్శనం. యజమాని ఏ మాత్రం మానవత్వం చూపకుండా తన చేత వెట్టిచాకిరి చేయించుకుంటున్నాడని గోడు వెళ్ల బోసుకున్నాడు. తాను అనుకున్నది ఒక పని అయితే, ఇక్కడ చేయించేది వేరే పని అని, ప్రస్తుతం ఒంటరిగా ఎడారిలో ఓ షెడ్డు దగ్గర పశువులను మేపేందుకు ఉంచారని, వాటికోసం అనేక మైళ్ళ నడిచివెళ్లి నీళ్లు తేవాల్సి వుంటుందని, తన పరిస్థితి దయనీయంగా ఉందని చెప్పాడు. ఇక ఆ గొడ్డుచాకిరి చేయలేనని, తిరిగి దేశానికి వచ్చేద్దామంటే ఏజెంట్లు డబ్బులు కట్టమంటున్నారని, ప్రస్తుతం తన దగ్గర అంత డబ్బులు లేవని, ఇక ఆత్మహత్యే శరణ్యమని వాపోవడం ప్రతి ఒక్కరి హృదయాలను కదిలించింది. తనను ఎలాగైనా అక్కడి నుంచి దేశానికి రప్పించేందుకు సహాయం చేయాలని కన్నీటి పర్యంతరం కావడం బాధాకరమైన విషయం. ఇలా ఏజెంట్ల కపట మాటలు నమ్మి...అక్కడికి వెళ్లి, ఒక పని బదులు మరో పని చేస్తూ అష్ట కష్టాలు పడేవారు ఎందరో! కేంద్రంలోని మోడీ అండ్ కో నిరుద్యోగం తగ్గిందని డబ్బు కొట్టుకోవడం మానాలి. ముఖ్యంగా గ్రామాలలో సామాన్య ప్రజల జీవన, ఆర్థిక స్థితిగతులు మారేలా చర్యలు చేపట్టాలి. వారందరికి బతుకు తెరువు చూపించాలి.

- బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల.

కోప్రి అడవుల్లో కాల్పులు

- ఐదుగురు మావోయిస్టులు మృతి
- ఒక కానిస్టేబుల్‌కు గాయాలు

ప్రజాశక్తి - చర్ల

ఇటు ఛత్తీస్‌గఢ్ సరిహద్దు అటు మహారాష్ట్రను ఆనుకుని ఉన్న భమ్రాగఢ్ తాసిల్‌లోని కోప్రి అడవుల్లో పోలీసులు, మావోయిస్టులకు మధ్య సోమవారం జరిగిన ఎదురుకాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మరణించారు. ఒక జవానుకు తీవ్రగాయాలైనట్లు పోలీసు ఉన్నతాధికారులు ధ్రువీకరించారు. పోలీసు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. కోప్రి అడవుల్లో మావోయిస్టుల ఉనికిపై పక్కా సమాచారంతో ఆపరేషన్ ప్రారంభించారు. ఎన్‌కౌంటర్ స్థలం వైపు యాంటి మావోయిస్టు స్పెషల్ స్క్వాడ్ కంపెనీ 60ని పోలీసు ఉన్నతాధికారులు పంపించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టులకు భారీ నష్టం జరిగే అవకాశం ఉంది. వచ్చే నెలలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల తరుణంలో ఈ ఎన్‌కౌంటర్‌ను కీలకంగా పరిగణించాల్సి ఉంది.

109మందితో ఇండోనేషియాలో జంబో కేబినెట్!

జకార్తా : కొత్తగా ఎన్నికైన ఇండోనేషియా కొత్త అధ్యక్షుడు ప్రబో సుబియంతో 109మంది సభ్యులతో జంబో మంత్రివర్గాన్ని ఏర్పాటు చేశారు. మాజీ రక్షణ మంత్రిగా ఉన్న సమయంలో సుబియంతో మానవ హక్కులను కాలరాశారన్న ఆరోపణలున్నాయి. కేబినెట్ మంత్రులు, ఉప మంత్రులు, ప్రభుత్వ సంస్థల అధిపతుల పేర్లను ఆదివారం పొద్దుపోయిన తర్వాత ఆయన ప్రకటించారు. గత అధ్యక్షుడు జోకో విడోడ్ ప్రభుత్వంలో 34మంది మంత్రులే వుండేవారు. తనకు బలమైన పాలనా యంత్రాంగం కావాలని, అందువల్ల తాను ఎక్కువ మంది తోనే మంత్రివర్గాన్ని ఏర్పాటు చేస్తానని సుబియంతో చెప్పారు. ఏడు పార్టీల సంకీర్ణంతో కూడిన ప్రభుత్వంలో అన్ని పార్టీలకు చెందిన ప్రతినిధులు మంత్రివర్గంలో వున్నారు. మాజీ అధ్యక్షుడు విడోడో కుమారుడు రాకాను కొత్త ఉపాధ్యక్షుడిగా సుబియంతో ప్రకటించారు. దీంతో పూర్వపు ప్రత్యర్థులు మిత్రులుగా మారారు.

కోచింగ్ సెంటర్లలో ఒకే రకమైన ప్రమాణాలు వుండాలి

- స్పష్టం చేసిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ : కోచింగ్ సెంటర్లలో చదివే విద్యార్థుల భద్రత, రక్షణకు హామీ కల్పించేందుకు వీలుగా సార్వత్రికమైనవంటి ఒకే రకమైన ప్రమాణాలు వుండాలని సుప్రీంకోర్టు సోమవారం స్పష్టం చేసింది. దేశ రాజధానిలో జులై 27న ఒక భవనం బేస్‌మెంట్‌లోకి అకస్మాత్తుగా వరద నీరు రావడంతో ఆ భవనంలోని కోచింగ్ సెంటర్‌లో చదువుతున్న ముగ్గురు విద్యార్థులు మరణించారు. అందుకు సంబంధించిన పిటిషన్‌ను జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన బెంచ్ విచారించి పై వ్యాఖ్యలు చేసింది. రెండు వారాల తర్వాత విచారణను వాయిదా వేసింది.

పవన్ కల్యాణ్‌కు నాంపల్లి సిటీ సివిల్ కోర్టు సమన్లు

- లడ్డూ వివాదంలో అనుచిత వ్యాఖ్యలు చేశారని అడ్వకేట్ పిల్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తిరుమల లడ్డూ వివాదంలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని న్యాయవాది రామారావు దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై సోమవారం హైదరాబాద్ నాంపల్లి సిటీ సివిల్ కోర్టులో విచారణ జరిగింది. జనవరి నెలలో అయోధ్యకు పంపిన లడ్డూలో కల్తీ నెయ్యి వాడినట్లు పవన్‌కల్యాణ్ ఆరోపించారని, ఆయన వ్యాఖ్యలతో హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయని పిటిషనర్ పేర్కొన్నారు. సెక్షన్ 91 ప్రకారం పవన్‌పై చర్యలు తీసుకోవాలని పిటిషనర్ కోర్టును కోరారు. లడ్డూ వ్యవహారంలో పవన్‌కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను సోషల్ మీడియా నుంచి తొలిగించేలా సంబంధిత ఏజెన్సీలకు ఆదేశాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. పిటిషన్‌ను పరిశీలించిన న్యాయమూర్తి... నవంబర్ 22న పవన్‌కల్యాణ్ వ్యక్తిగతంగా కోర్టుకు హాజరు కావాలని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేశారు.

విచారణ, బెయిలు లేకుండా
1,500 రోజులుగా జైల్లోనే...

- పిహెచ్‌డి స్కాలర్ ఉమర్ ఖలీద్ విడుదలకు నెటిజన్ల డిమాండ్



న్యూఢిల్లీ : స్వేచ్ఛ గురించి భారతదేశ అత్యున్నత న్యాయస్థానం గొప్పగా పేర్కొన్నప్పటికీ, ఓ ప్రసంగం కారణంగా ఓ పిహెచ్‌డి స్కాలర్ ఉమర్ ఖలీద్‌ను అరెస్టు చేసి 1500 రోజులుగా బెయిలు , విచారణ లేకుండా జైలులో మగ్గేలా చేయడం చర్చనీయాంశమైంది. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తు ఉక్కుపాదంతో అణచివేస్తూ పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాస్తుంటే న్యాయ వ్యవస్థ ప్రేక్షక పాత్ర వహించడం సబబా? బెయిలు, విచారణ లేకుండా ఇలా ఎంతకాలం జైలులో ఉంచుతారు? అని ఉమర్ ఖలీద్ భాగస్వామి బానో జ్యోత్స్న లాహిరి ఎక్స్‌లో పెట్టిన పోస్ట్‌లో ప్రశ్నించారు. ఆమె వారానికి ఒకసారి జైలుకెళ్లి ఉమర్‌ను కలుసుకుంటారు. లాహిరి పెట్టిన పోస్ట్‌పై చాలా మంది నెటిజన్లు, కార్యకర్తలు స్పందిస్తూ, ఉమర్ ఖలీద్‌ను వెంటనే విడుదలచేయాలని డిమాండ్ చేశారు. అలా డిమాండ్ చేసిన వారిలో చరిత్ర కారుడు రామచంద్ర గుహ కూడా ఉన్నారు. "1,500 రోజుల్లో, ఒకరు గ్రాడ్యుయేషన్‌ను పూర్తి చేయవచ్చు, ఉద్యోగాల్లో అనుభవం సాధించవచ్చు, యువకులు వయోజనులుగా మారవచ్చు, పరిశోధన పూర్తి చేయవచ్చు. ఒక మనిషి జీవితంలో ఇది అత్యంత విలువైన కాలం. "అని లాహిరి పేర్కొన్నారు.ఆప్‌కి చెందిన సత్యేందర్ జైన్‌కు ఢిల్లీ కోర్టు బెయిల్ మంజూరు చేసిన రోజు, బెంగాల్‌కు చెందిన బిజెపి అగ్రనేత ఒక ప్రైవేట్ సమావేశంలో బెయిల్‌పై తన అభిప్రాయాన్ని స్పష్టంగా వ్యక్తం చేశారు.'బెయిలు అనేది నిబంధన, మినహాయింపు కాదు . అనుబ్రత మొండల్ రెండేళ్లు కటకటాల వెనక ఉన్నారు. ఆతని కేసులో గరిష్టంగా ఆరేళ్ల జైలు శిక్ష పడే అవకాశముంది. సిబిఐ సత్వరమే దర్యాప్తు పూర్తి చేసి కేసు విచారణకు వెళ్లేలా చూడాలి' అని చెప్పారు.ఒకసారి కాదు రెండు సార్లు కాదు 14 సార్లు ఉమర్‌కు బెయిలు నిరాకరించబడింది. సెషన్స్ కోర్టు రెండుసార్లు, ఢిల్లీ హైకోర్టు ఒకసారి ఆయన బెయిల్‌ను తిరస్కరించింది. భారత ప్రధాన న్యాయమూర్తి డి వై చంద్రచూడ్ హయాంలోనే ఉమర్ ఖలీద్ మరియు ఎల్గార్ పరిషద్ సెవెన్ ఇప్పటికీ జైలులో ఉన్నారు, కాని జగ్గీ , రామ్ రహీమ్ లేరు. రామ్ రహీమ్ తరువాత చాలా సార్లు పెరోల్ వచ్చారు. నిజానికి ఆతను జైలులో లేడనే చెప్పాలి." అని అమెరికాలోని స్టీవెన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో అసోసియేట్ ప్రొఫెసర్ గౌరవ్ సబ్నీస్ పేర్కొన్నారు. ఢిల్లీ అల్లర్లలో నిందితులుగా ఉన్న ఉమర్‌కు , మరి కొందరికి బెయిల్‌ను పదే పదే నిరాకరించడం పట్ల సమాజంలోని వివిధ సెక్షన్లకు చెందిన ప్రజలు న్యాయవ్యవస్థ దృష్టికి దీనిని తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. "ఉమర్ ఖలీద్ విచారణ లేకుండా నాలుగేళ్లుగా జైల్లో ఉన్నాడు. ఆతనిపై ఆరోపణలు అసంబద్ధమైనవి. బెయిల్, జైలు మినహాయింపు అనే నిబంధన ఆతనికి వర్తించదు, ఎందుకంటే సహేతుకమైన సమయంలో విచారణ ముగిసే అవకాశం లేనప్పుడు వారిని జైలు నుంచి విడుదలచేయాలి. .అలా జరగకపోవడం న్యాయవ్యవస్థ గట్టి ఎదురుదెబ్బ" అని ప్రముఖ న్యాయవాది, హక్కుల కార్యకర్త ప్రశాంత్ భూషణ్ నెల రోజుల క్రితమే ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

మరో హక్కుల కార్యకర్త కవితా కృష్ణన్, అంతకుముందు ఒక వీడియో సందేశంలో, ఉమర్‌ను బెయిల్, ట్రయల్ లేకుండా జైలులో ఏళ్ల తరబడి ఉంచడాన్ని ప్రజాస్వామ్యానికి పరీక్షగా అభివర్ణించారు.

" తాను ఎవరినీ రెచ్చగొట్టలేదని, నిరసన తెలియజేయమని మాత్రమే ప్రజలను కోరామని వారు కోర్టుకు చెప్పారు అక్కడ ఉగ్రవాద కార్యకలాపం అన్న ప్రశ్నే రాదు. అయినప్పటికీ, వారిపై తీవ్రవాద వ్యతిరేక చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా) కింద కేసు బనాయించారు. ఈ ఉపా కేసుల్లో బెయిల్ పొందడం దాదాపు అసాధ్యం. బెయిల్, విచారణ లేకుండా నేరం రుజువుచేయకుండా నాలుగేళ్లపాటు కటకటాల వెనక్కి ఎవరినైనా నెట్టగలగడం ఏ తరహా ప్రజాస్వామ్యం?" అని ఆమె పేర్కొన్నారు.

నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించే స్టాండ్-అప్ కమెడియన్ కునాల్ కమ్రా స్పందిస్తూ, "నేను హిందువుని, అందుకే మీ ముందు మాట్లాడగలుగుతున్నాను. నేను ముస్లిం అయితే ఉమర్ ఖలీద్ , ఇతరుల మాదిరిగానే నేను ఫోటోలో ఉండేవాడిని, "అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. 2020లో దేశ రాజధానిలో వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం, జాతీయ పౌర రిజిస్టర్‌కు వ్యతిరేకంగా నెలల తరబడి సాగిన భారీ నిరసనల తరువాత 53 మంది మృతికి కారణమైన అల్లర్లలో "కీలక కుట్రదారు" ఉమర్ అని ఢిల్లీ పోలీసులు ఆరోపించారు. ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసిన 20 మందిలో చివరి వ్యక్తి ఆయనే.

ఢిల్లీ పోలీసులు ఉమర్‌పై రెండు కేసులు నమోదు చేశారు, వాటిలో ఒకటి ఎత్తివేయబడింది .మరొక కేసులో అభియోగాలు ఇప్పటికీ మోపబడలేదు.అయినా, కోర్టులు ఆయనకు బెయిల్ నిరాకరిస్తూనే ఉన్నాయి.

కేంద్రం హామీతో సోనమ్ వాంగ్‌చుక్‌దీక్ష విరమణ

- డిసెంబరు 3న చర్చలు

న్యూఢిల్లీ : లడఖ్ ప్రాంతానికి చెందిన పౌర సమాజ నాయకులతో చర్చలు పునరుద్ధరించేందుకు కేంద్రం హామీ ఇవ్వడంతో సామాజిక ఉద్యమ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ప్రభృతులు సోమవారం నిరశన విరమించారు. 16రోజుల పాటు వారు తమ డిమాండ్ల సాధన కోసం నిరాహార దీక్ష జరిపారు. డిసెంబరు 3న హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీ సమావేశం ఏర్పాటు చేయడానికి అంగీకరించారు. నాలుగు పాయింట్ల ఎజెండా నుండి తాము వెనక్కు మళ్లడం లేదని, వాటిపైనే చర్చలు జరుగుతాయని కొత్త డిమాండ్లు పెట్టలేదని, వున్న వాటిని తొలలించలేదని లడఖ్ బౌద్ధ సమాఖ్య అధ్యక్షుడు, లేహ్ అపెక్స్ బాడీ (ఎల్ఎబి) కో కన్వీనర్ చెరింగ్ డోర్జే లక్రాకక్ చెప్పారు.

తీరుమారని మోడీ సర్కారు

(మొదటిపేజీ తరువాయి)

రంగాన్ని లాగేసుకున్న విధంగానే వ్యవసాయ చట్టాలను సైతం కేంద్రం కబ్జా చేస్తోందన్నారు. దీనిలో భాగంగా మార్కెటింగ్, కోల్డ్ స్టోరేజి వ్యవస్థలను కబళించే ప్రయత్నం చేస్తోందని చెప్పారు. పంట రుణాలపైన కూడా జిఎస్‌టి విధిస్తున్నారని తెలిపారు. ఈ తరహా టాక్సుల వల్ల పంటలకు ధరలు రావని అన్నారు. కేంద్రం అమెజాన్, సింజెంటా వంటి సంస్థలతో ఒప్పందాలు చేసుకుంటోందని, దీనివల్ల ప్రభుత్వ రంగంలో జరగాల్సిన పరిశోధనలు కార్పొరేట్ల చేతుల్లోకి వెళ్తున్నాయని తెలిపారు. ఇప్పటికే పంటల బీమా ప్రైవేటు కంపెనీల చేతుల్లో ఉన్న విషయాన్ని గుర్తుచేశారు. పంటల బీమా ప్రభుత్వ రంగంలోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. కేంద్రం నుండి రావాల్సిన రాష్ట్ర వాటా నిధులను, గ్రాంట్లను సాధించుకోవాల్సి ఉండగా ఇక్కడి ప్రభుత్వాలు దేబిరిస్తున్నాయని విమర్శించారు. ప్రస్తుతం ఇస్తున్న కనీస మద్దతు ధర ఏ మాత్రం చాలదన్నారు. ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పులు తెచ్చుకున్న వారు వాటిని తీర్చడానికి మరో మార్గం లేక పంటలను అమ్ముకుంటున్నారని చెప్పారు. అవసరమైన చోట 2013 చట్టం ప్రకారం భూసేకరణ జరపాలని, పరిహారమూ అలాగే చెల్లించాలన్నారు. ప్రతి రైతుకు పింఛనుగా ప్రతి నెలా రూ.పది వేలు చెల్లించాలని కోరారు. రైతాంగ, వ్యవసాయ సమస్యల పరిష్కారానికి రైతులను సమీకరించి గ్రామస్థాయి నుండి ఆందోళనలు చేపట్టాలన్నారు. నవంబరు 26న దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా, ట్రేడ్ యూనియన్లు, వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్త ఆధ్వర్యాన జిల్లా కేంద్రాల్లో సమావేశాలు, సభలు, ప్రదర్శనలు, ధర్నాలు నిర్వహించాలని ఆయన కోరారు. సభకు అధ్యక్షత వహించిన రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ రైతాంగ ఆత్మహత్యలను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని అన్నారు. జగన్ ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదని, ఐదేళ్లలో ఆరువేలమంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు దాటినా ఇచ్చిన వాటిల్లో ఒక్కటి మాత్రమే అమలు చేసిందని తెలిపారు. రైతులకు రూ.13 వేల నుండి రూ.20 వేలకు పెంచి ఇస్తామన్న సాయం వచ్చే ఏడాదికి వాయిదా వేస్తున్నట్లు చెబుతున్నారని విమర్శించారు. వ్యవసాయంపై 63 శాతం మంది ప్రజలు జీవిస్తుంటే వారి గురించి ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. 300 మండలాల్లో కరువుతో అల్లాడుతుంటే ఒక్క ఎకరానికీ పంటల బీమా అమలు చేయలేదని చెప్పారు. స్మార్ట్ మీటర్ల విషయంలో వైసిపి, టిడిపి ఒకే విధానంతో ఉన్నాయని తెలిపారు. తొలుత ఎపి రైతు సంఘం ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ ఉద్యమంలో అశువులు బాసిన రైతులకు, రైతు నేతలకు, వరదల్లో చనిపోయిన వారికి సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా నిముషం పాటు మౌనం పాటించి సంతాపం తెలిపారు. సభకు వి.కృష్ణయ్య, హేమలత, బి.రామకృష్ణ, వి.రాంబాబు అధ్యక్షవర్గంగా వ్యవహరిం చారు. తొలుత సీనియర్ నాయకులు వై.కేశవరావు రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. సభలో ప్రజానాట్యమండలి గాయకులు రైతు గీతాలను ఆలపించారు.

కార్పొరేట్ల కోసమే జమిలి

(మొదటిపేజీ తరువాయి)

ఇజ్రాయిల్‌కు మోడీ అండగా ఉంటున్నారని అన్నారు. ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ వారే 29 రాష్ట్రాల్లో అధికారంలో ఉండాలి... లేదా తాము చెప్పిన పార్టీయే ఉండాలన్న లక్ష్యంతో బిజెపి విధానాలు ఉన్నాయన్నారు. జమిలి ఎన్నికల వల్ల ఫెడరల్ వ్యవస్థకు ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. ఇప్పటికే దేశంలో న్యాయవ్యవస్థ స్వతంత్రంగా వ్యవహరించలేకపోతోందన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఎంపికలో కూడా కొలిజయంపై కేంద్రం ఒత్తిడి ఉందని పేర్కొన్నారు. రంజన్ గగోయ్, అబ్దుల్ నజీర్ గతంలో బిజెపి ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇవ్వడం వల్ల వారికి రాజ్యసభ, గవర్నర్ పదవులు ఇచ్చారన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు తదితరులు ప్రసంగించారు.

గత ప్రభుత్వ తప్పిదాలే..

(మొదటిపేజీ తరువాయి)

విడుదల చేయలేదు. పంచాయతీ అధికారులతో, సచివాలయ అధికారులతో గట్టిగా మాట్లాడదామంటే వారు నిధులు ఇవ్వలేదని చెబుతున్నారు.' అని అన్నారు. కనీసం క్లీనింగ్ కూడా సరిగా చేయలేదని చెప్పారు. గత ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌కు ఇయ్యవలసిన నిధులు కూడా ఇవ్వలేదని తాము ఇటీవలే రూ.580 కోట్లు విడుదల చేశామని అన్నారు.

ప్రజల బాధ్యత కూడా

కేవలం ప్రభుత్వాల చర్యల వల్లే డయేరియా వంటి వ్యాధులు పూర్తిగా తగ్గవని అన్నారు. గుర్ల సంఘటన నేపథ్యంలో అధికారులు చేసిన పరిశీలనలో ఈ ప్రాంతంలో బహిరంగ మల విసర్జన అధికంగా ఉన్నట్లు తేలిందని అన్నారు. మంచినీటి సోర్సు పాయింట్ నుండి రెండు మూడు గ్రామాలకు మంచినీటి సరఫరా జరుగుతుంటే ఒక్క గుర్ల , పరిసర గ్రామాల్లోనే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇక్కడ డయేరియా తీవ్రం కావడానికి బహిరంగ మలవిసర్జనే కారణమని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారని చెప్పారు. స్థానిక పంచాయతీ పాలకులు, అధికారులు ఇతరులు ఈ విషయమై దృష్టి సారించాలని పవన్ కల్యాణ్ కోరారు. ప్రజలకు కూడా ఈ విషయంలో బాధ్యత ఉందని, వారు కూడా ఆలోచించాలని, బహిరంగ మల విసర్జన వంటి అలవాట్లను మానుకోవాలని కోరారు.

పదిమందికి ఒక్కోకరికి లక్ష

డయేరియా కారణంగా మృతి చెందిన పదిమందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున తాను వ్యక్తిగతంగా పరిహారం ప్రకటిస్తున్నట్లు ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ వ్యవహారంపై ఇప్పటికే విచారణా ధికారిగా ఐఎఎస్ అధికారి విజయానంద్‌ను నియమిం చిందని, ఆ నివేదిక రాగానే ప్రభుత్వం తరపున ఎక్స్‌గ్రేషియా కోసం ముఖ్యమంత్రితో మాట్లాడతానని అన్నారు. పవన్ కల్యాణ్ పర్యటన సందర్భంగా ఆయన సెక్యూరిటీ సిబ్బంది అత్యంత దురుసుగా ప్రవర్తించారు. దీంతో, జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సహా మీడియా ప్రతినిధులు, పవన్ అభిమానులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

ప్రభుత్వానిదేబాధ్యత

(మొదటిపేజీ తరువాయి)

చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ తరహా సంఘటనలు తలెత్తకుండా ఏం చర్యలు తీసుకుంటున్నారో ముఖ్యమంత్రి ప్రకటించాలని డిమాండ్ చేశారు.

మృతులు ఎందరు?

మృతుల కుటుంబాలకు వెంటనే ఎక్స్‌గ్రేషియో ప్రకటించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి సమీక్షించి ఎనిమిది మంది చనిపోయారని చెప్పారని, ఉప ముఖ్యమంత్రి గుర్ల వెళ్లి ప్రజలతో కలిసి మాట్లాడిన తర్వాత పది మంది చనిపోయారని అన్నారని, మరోవైపు అధికారులు రోజుకొక ప్రకటన చేస్తున్నారని చెప్పారు. అధికారులు, పాలకుల మధ్య సమన్వయం ఎలా ఉందో అర్థం అవుతోందని అన్నారు. అదే మండలంలోని మరో పది గ్రామాల్లో డయేరియా బాధితులున్నారని తెలిపారు. గుర్లతోపాటు చుట్టు పక్కల గ్రామాల్లో 16 మంది చనిపోయారని చెబుతున్నారని, వీరందరికీ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియో ప్రకటించాలని డిమాండ్ చేశారు. నీటి కాలుష్యం వల్లే సమస్య వస్తే వెంటనే నీటి సరఫరా ఆపి, ట్యాంకర్ల ద్వారా సరఫరా చెయ్యలేరా అని ప్రశ్నించారు. మరణాలను తక్షణం ఆపాలని ప్రభుత్వానికి సూచించారు. పది రోజుల తర్వాత నాగలవలసలో మరో రెండు కేసులు నమోదు అయ్యాయని, దీనికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ప్రభుత్వానికి చేత కాకపోతే తాము తాగునీరు సరఫరా చేస్తామన్నారు. ప్రజల ప్రాణాలతో ఆడుకుంటారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సాయిబాబా పోరాటాలు కొనసాగించడమే నివాళి

- ఎన్‌పిఆర్‌డి సంస్మరణ సభలో వక్తలు



సంస్మరణ సభలో మాట్లాడుతున్న ఎన్‌పిఆర్‌డి ప్రధాన కార్యదర్శి మురళీధరన్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రొఫెసర్ సాయిబాబా పోరాటాలు కొనసాగుతాయని, అదే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని వక్తలు పేర్కొన్నారు. మానవ హక్కుల కోసం మాట్లాడినందుకు మోడీ ప్రభుత్వం పదేళ్లపాటు జైల్లో పెట్టడంతో చిత్రహింసలకు గురై, ఇటీవల మరణించిన ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా సంస్మరణ సభ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి) సోమవారం నాడిక్కడ హరికిషన్ సింగ్ సూర్జిత్ భవన్‌లో జరిగింది. మానవ హక్కుల కార్యకర్తలు, సామాజిక కార్యకర్తలు, సాయిబాబా సహచరులు ఆయనను స్మరించుకున్నారు. ఆయన చేపట్టిన పోరాటాలు కొనసాగుతాయని సమావేశంలో మాట్లాడిన వారు తెలిపారు. ఎన్‌పిఆర్‌డి ప్రధాన కార్యదర్శి మురళీధరన్ మాట్లాడుతూ.. దేశంలో లెక్కలేనన్ని విభిన్న సంస్థలున్నప్పటికీ సాయిబాబాకు అండగా నిలిచేది ఎన్‌పిఆర్‌డి ఒక్కటేనని గుర్తు చేశారు. సాయిబాబాతో భావోద్వేగ, వ్యక్తిగత సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సాయిబాబా లాంటి అనేక మందిని ఇప్పటికీ ప్రభుత్వం తప్పుడు కేసులుపెట్టి జైల్లో పెట్టిందని అన్నారు. 90 శాతం అంగవైకల్యంతో బాధపడుతున్న సాయిబాబా మనసును జైలు నిర్వీర్యం చేయకపోయినా, ఆయన శరీరం తట్టుకోలేకపోయిందని సామాజిక కార్యకర్త హర్ష్ మందార్ వీడియో సందేశంలో తెలిపారు. సాయిబాబా వికలాంగుల ప్రజాసేవకుడని ప్రొఫెసర్ అమిత దండా గుర్తు చేసుకున్నారు. వికలాంగులను ఒంటరిగా కారాగారంలో బంధించడం దారుణమని అన్నారు. ఆయన సహచరురాలు, ఢిల్లీ యూనివర్సిటీ టీచర్స్ యూనియన్ (డియుటియు) మాజీ అధ్యక్షులు ప్రొఫెసర్ నందితా నారాయణ్ మాట్లాడుతూ.. సాయిబాబా నివాసంపై దాడి చేసి అరెస్టు చేయడం చట్టబద్ధమైనది కాదని, ఇది రాజ్యం చేసిన హత్య అని అన్నారు. సాయిబాబాతో పాటు ఏ ఒక్క వికలాంగుల సమస్యలను యూనివర్సిటీ, అడ్మినిస్ట్రేషన్‌లు వినడం లేదని ప్రొఫెసర్ వికాస్ గుప్తా అన్నారు. యూనివర్సిటీ ఆయనకు ర్యాంప్ కూడా లేని ఇల్లు ఇచ్చిందని, సాయిబాబా కేసులో కోర్టులు కూడా అసాధారణ వైఫల్యం చెందాయని అన్నారు. మానవ అంతరిక్ష కార్యకర్త జాన్ దయాల్ కూడా సాయిబాబా లేవనెత్తిన ఆలోచనలు ఔచిత్యాన్ని పొందుతున్నాయని గుర్తు చేశారు. సభకు సీమా కాకర్ల అధ్యక్షత వహించారు. సాయిబాబా రచించిన పద్యాన్ని కూడా ఆలపించారు.

ది గాంధీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

హెడ్ ఆఫీస్ : నెం. హెచ్.948, మ్యూజియం రోడ్, గవర్నర్‌పేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520002. ఫోన్ : 0866-2433379, 2436365

స్వాధీనతా ప్రకటన (అనుబంధం - 4 - స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్ 8(1) క్రింద. సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద ఏర్పాటు కాబడినది. SARFAESI చట్టం 2002 క్రింద బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/రుణగ్రహీతల యొక్క న్యాయవారసులకు డిమాండు నోటీసు జారీచేసి సదరు నోటీసులో పేర్కొనబడిన మొత్తంతో పాటు చెల్లించు వరకు తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు మొదలగు వాటిని తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది.రుణగ్రహీతలు దిగువ పేర్కొనబడిన మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఇందుమూలముగా ప్రత్యేకించి పైన పేర్కొనబడిన రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 9తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ పేర్కొనబడిన ఆస్తిని దిగువ సంతకందారు **లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకున్నారు.** ప్రత్యేకించి పైన పేర్కొనబడిన రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదు మరియు ఆస్తులతో ఏవేని లావాదేవీలు జరిపితే లోన్ రీకాల్ డిమాండ్ నోటీసులో పేర్కొనబడిన మొత్తంతో పాటు తదుపరి వడ్డీలు, ఛార్జీలు మొదలగు వారి కొరకు బ్యాంకు యొక్క ఛార్జీకి లోబడి ఉండగలదు. హామీగల ఆస్తులు విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) నిబంధనలను రుణగ్రహీతల దృష్టికి తీసుకురావడం జరుగుచున్నది.

1	**రుణగ్రహీతల వివరాలు: ప్రధాన రుణగ్రహీత: చందు రామ కృష్ణ ప్రభు, S/o సత్యనారాయణ రావు. 2. సహ రుణగ్రహీత: చందు లీలా రాణి, W/o చందు రామ కృష్ణ ప్రభు. డిమాండ్ నోటీసు తేదీ:** 30-07-2024. **బకాయి మొత్తం రూ.1,11,17,879/-** ది.30.07.2024 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **మెయిన్ బ్రాంచ్** నందలి **లోన్ నెం. 01-2213-006313**లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్: చందు రామ కృష్ణ ప్రభు** డోర్ నెం. 41-18-15, ఆర్.వార్డ్ నెం.10, బ్లాక్ నెం.10, తిరుమలరావు వీధి, కృష్ణలంక, విజయవాడ. 214-24Sq.Yds + 26-25 Sq.Yds అంటే., 240.49Sq.Yards సర్వే నెం.NTS-362లో ఆస్తి (G+1) RCC బిల్డింగ్‌ను కలిగి ఉంటుంది. అసెస్‌మెంట్ నెం.231057. పటమట సబ్ రిజిస్ట్రీ, డాక్ నెం. 4618/2008 మరియు MODT నెం.8348/2012తో. **ఆస్తి సరిహద్దులు:** 214-24Sq.Yds RCC భవనం సరిహద్దులు: తూర్పు: పుప్పాల కుమారి,& పోతుల బుజ్జి (35 అడుగులు), దక్షిణం: B.G.ప్రకాష్ రావు (55-4 అడుగులు), పశ్చిమం: గన్నమనేని లక్ష్మీకాంతం& 2వ అంశం (35 అడుగులు), ఉత్తరం: జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు (55-1 అడుగులు). **26-25 చదరపు గజాల సరిహద్దులు మార్గం:** తూర్పు: 1వ అంశం (10-8 అడుగులు), దక్షిణం: గన్నమనేని లక్ష్మీకాంతం (22-2 అడుగులు), పశ్చిమం: తిరుమలరావు వీధి రోడ్డు (10-8 అడుగులు), ఉత్తరం: జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు (22-2 అడుగులు) **స్వాధీనం చేసుకున్న తేదీ: 15-10-2024.**
2	**రుణగ్రహీతల వివరాలు: ప్రధాన రుణగ్రహీత: సూరపనేని అనిల్ కుమార్, S/o శివాజీ రావు (లేట్). 2. సహ రుణగ్రహీత: సూరపనేని కనక దుర్గ, W/o సూరపనేని అనిల్ కుమార్ డిమాండ్ నోటీసు తేదీ:** 27-05-2024. **బకాయి మొత్తం రూ.10,41,855/-** ది.1.05.2024 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **హనుమాన్‌జంక్షన్ బ్రాంచ్** నందలి **లోన్ నెం. 06-2213-000282**లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్: సూరపనేని అనిల్ కుమార్,** డోర్ నెం.6-43/C, సాయిబాబా టెంపుల్ దగ్గర, కొత్త వేలేరు, బాపులపాడు మండలం, కృష్ణాజిల్లా-521105. సర్వే నెం.266/6లో 232 చదరపు గజాల స్థలంలో ఆస్తి RCC బిల్డింగ్‌ను కలిగి ఉంది. అసెస్‌మెంట్ నం.539. కనుమోల్ సబ్ రిజిస్ట్రీ కింద డాక్ నెం.1338/2014& MD/MODT: 803/2016. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- పంచాయతీ రోడ్డు (38 అడుగులు), దక్షిణం:- పొట్లూరి నారాయణరావు (58 అడుగులు), పశ్చిమం:- సూరపునేని శివ రాణి (38 అడుగులు), ఉత్తరం:- 4 గజాల వెడల్పు మార్గం (55 అడుగులు). **స్వాధీనం చేసుకున్న తేదీ: 15-10-2024.**
3	**రుణగ్రహీతల వివరాలు: ప్రధాన రుణగ్రహీత: సూరపనేని శివ రాణి, W/o శివాజీ రావు (లేట్). డిమాండ్ నోటీసు తేదీ:** 27-05-2024. **బకాయి మొత్తం రూ.5,49,868/-** ది.1.05.2024 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **హనుమాన్‌జంక్షన్ బ్రాంచ్** నందలి **లోన్ నెం. 06-2213-000173**లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్: సూరపనేని శివ రాణి** డోర్ నెం.6-50, సాయిబాబా టెంపుల్ దగ్గర, వేలేరు, బాపులపాడు మండలం, కృష్ణాజిల్లా-521105. సర్వే నెం.266/6లో 279 చ.గజాల ఆస్తిలో పూరి ఇల్లు ఉంది. అసెస్‌మెంట్ నం.538. కనుమోల్ సబ్ రిజిస్ట్రీ కింద డాక్ నెం.3163/2012 & MD/MODT:374/2015. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- పంచాయతీ రోడ్డు (75 లింకులు), దక్షిణం:- పొట్లూరి నారాయణరావు (196 లింకులు), పశ్చిమం:- ప్రాథమిక పాఠశాల (79 లింకులు), ఉత్తరం:- కావూరి మోహనరావు (203 లింకులు) **స్వాధీనం చేసుకున్న తేదీ: 15-10-2024.**

ది.21-10-2024, స్థలం : విజయవాడ
సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, ది గాంధీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

equitas
Equitas Small Finance Bank

(గతంలో ఈక్విటాస్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడేది)
కార్పొరేట్ ఆఫీస్ : నెం. 769, స్పెన్సర్స్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్ -II, అన్న సాలై, చెన్నై-600 002.

స్వాధీనతా ప్రకటన (సెక్షన్ రూల్ 8 (1) క్రింద) స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువ సంతకందారు మెసర్స్ ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటీ అండ్ రీఎన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని (రూల్ 3)తో చదవగల సెక్షన్ 13(12) కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారాములతో సదరు నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తమును, దానిపై వడ్డీతో కలిపి చెల్లించవలసినదిగా ఈ క్రింది పేర్కొనబడిన రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేయడమైంది. రుణగ్రహీతలు సదరు బకాయి సొమ్మును తిరిగిచెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూలు 8 ప్రకారము క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనంలోకి తీసుకోవడమైనదని ఈ క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతలు మరియు యావన్మంది ప్రజానీకమునకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతలు సాధారణ ప్రజానీకమును ఇందుమూలంగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తులతో జరిపే ఏ లావాదేవీలైనా క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతల బాకీ మొత్తమునకు, వడ్డీ, ఇతర ఖర్చులు మొదలైనవి మెసర్స్ ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లింపులకు లోబడి ఉంటాయి. చట్టంలోని సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8)పకారం రుణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోడానికి శ్రద్ధ వహించవలెను.

క్ర. సం.	రుణగ్రహీతలు / హామీదారుల పేర్లు	సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ (స్థిరాస్తి)	డిమాండ్ నోటీసు తేది మరియు బకాయి	స్వాధీనంలోకి తీసుకున్న తేది
1	బ్రాంచ్ -గుంటూరు రుణ నెం : SEGNTUR0339949 రుణగ్రహీత - శ్రీ దమ్మలపాటి బాజీ సహ-రుణగ్రహీత - శ్రీ దమ్మలపాటి శ్రీను, శ్రీమతి దమ్మలపాడు పార్వతి	**ఐటం-1 :** పెదకూరపాడు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, పెదకూరపాడు మండలం, రిజిస్ట్రేషన్ జిల్లా నర్సరావుపేట లోని డి.నెం. 450/2 లోగల ఎక 57.29 సెంట్ల విస్తీర్ణంనకుగాను 100 చ.గ.లు లేదా 84.00 చ.మీ.ల విస్తీర్ణంతో అసెస్‌మెంట్ నెం.1239, డోర్ నెం.7-39 కలిగిన నివాసిత ఇల్లు. దిగువ సరిహద్దులు : ఆర్‌సిసి 680 చ.అడుగులు. ఉత్తరం : పంచాయతీ బజార్ 18.00 అ.లు, దక్షిణం : షేక్ మస్తాన్ వాలి ఆస్తి సరిహద్దు 18.00 అ.లు, తూర్పు : షేక్ అక్బర్ వలి 50-00 అ.లు, పడమర: షేక్ సైదా ఆస్తి 50-00 అ.లు. కొలతలు : 100 చదరపు గజాలు లేదా 84.00 చదరపు మీటర్లు విస్తీరంతో పెదకూరపాడు మరియు రిజిస్ట్రేషన్ జిల్లా నర్సరావు పేట సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో కలదు.	27-01-2024 & 800573	18-10-2024
2	బ్రాంచ్ - గుంటూరు రుణ నెం : SEGNTUR0391807 రుణగ్రహీత - శ్రీ దేగల హనుమంత రావు సహ-రుణగ్రహీత - శ్రీమతి దేగల వెంకటరమణ	తాళ్లూరు గ్రామం & గ్రామ పంచాయతీ, ఫిరంగిపురం మండలం, ఫిరంగిపురం ఎస్ఆర్ఓ, గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, గుంటూరు రెవెన్యూ జిల్లా పరిధిలోని ఆర్.ఎస్. నెం.222/బి లోని 8.03 సెంట్ల విస్తీర్ణంనకుగాను 94.7చ.గ.లు లేదా 79.263 చ.మీ.ల విస్తీర్ణపు పాత అసెస్‌మెంట్ నెం.188/9, న్యూ అసెస్‌మెంట్ నెం.674, డోర్ నెం.3-1 కలిగిన నివాసిత ఇల్లు, దిగువ సరిహద్దులను కలిగి ఉంది: ఆర్‌సిసి 2/7 చ.అ.లు, 133చ.అ.లు, ఏసిఇ 30చ.అ.లు, ఏసిఇ స్ట్రిమ్. ఉత్తరం: దేగల సురేష్ ఆస్తి సరిహద్దు 52.06 అ.లు, దక్షిణం: ఉమ్మడి గోడఆస్తి సరిహద్దు 52.06 అ.లు, తూర్పు : దేగల సాంబశివరావు 16-06 అ.లు అమ్మిన ఆస్తి, పడమర: పసుపులేటి వెంకయ్యమ్మ ఆస్తి సరిహద్దు 16-00 అ.లు. కొలతలు: 94.7 చదరపు గజాలు లేదా 79.263 చదరపు మీటర్ల విస్తీర్ణంతో ఫిరంగిపురం మరియు రిజిస్ట్రేషన్ జిల్లా గుంటూరులో సబ్-రిజిస్ట్రేషన్ జిల్లాలో కలదు.	02-06-2023 & 387715	18-10-2024
3	బ్రాంచ్ - విజయవాడ రుణ నెం : SEVJAWD0302132 రుణగ్రహీత - శ్రీ వాణిమి రెడ్డి పవన్ కుమార్ సహ-రుణగ్రహీత - శ్రీమతి వాణిమి రెడ్డి పద్మ	కొండపల్లి గ్రామం & గ్రామ పంచాయితీ, ఇబ్రహీంపట్నం మండలం, కృష్ణా రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని ఆర్.ఎస్.నెం.388/2లోని 72.5చ.గ.లు లేదా 60.61 మీటర్లు లేదా 652 చ.అ.ల విస్తీర్ణంతో అసెస్‌మెంట్ నెం.3814, డోర్ నెం. 28-44 కలిగిన నివాసిత ఇల్లు, దిగువ సరిహద్దులను కలిగి ఉంది. ఉత్తరం : వానిమిరెడ్డి సత్యవతి, వాణిమి మణికంఠ సెటిల్డ్ ఆస్తి, దక్షిణం : యతిరాజుల వెంకటేశ్వరరావు ఆస్తి, తూర్పు : పంచాయత్ రోడ్, పడమర యతిరాజుల అర్జునరావు ఆస్తి. కొలతలు : 72.5 చదరపు గజాలు లేదా 60.61 చ.మీ.ల విస్తీర్ణంతో సబ్-రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ ఆఫ్ ఇబ్రహీంపట్నం మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కృష్ణా పరిధిలోకలదు.	11-04-2023 & 649124	18-10-2024
4	బ్రాంచ్ - విజయవాడ రుణ నెం : SEVJAWD0396333 రుణగ్రహీత - శ్రీమతి యామినేని వేంకటేశ్వరమ్మ సహ-రుణగ్రహీత - యామినేని శివప్రసాద్	**ఐటం-1 :** దావులూరు గ్రామం, దావులూరు గ్రామపంచాయతీ ప్రాంతం, కొల్లిపర సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా పరిధిలోని డి.నెం.375/బి6లోని 230.0 చ.గ.ల విస్తీర్ణపు ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులుగా: ఉత్తరం: మోరియా వెంకటేశ్వరులు ఆస్తి 105.0 లింకులు, దక్షిణం : మోరియా నల్లయ్య ఆస్తి, 105.0లింక్‌లు, తూర్పు : పంచాయతీ బజార్-43 లింకులు, పడమర: ఇతరుల ఆస్తి 44.0 లింకులు. కొలతలు : 230.0 చ.గ.ల విస్తీర్ణంతో కొల్లిపర మరియు రిజిస్ట్రేషన్ జిల్లా గుంటూరులోని సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో కలదు.	27-01-2024 & 1045448	19-10-2024

తేది : 22-10-2024
ప్రదేశం : క్రిష్ణ, గుంటూరు
ధీకృత అధికారి
ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

ఓంకార అసెట్స్ రికన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్

OMKARA Assets Reconstruction Pvt. Ltd.

రిజిస్టర్డు ఆఫీసు: 9, ఎం.పి.నగర్, 1వ వీధి, కొంగు నగర్ ఎక్స్‌టెన్షన్, తిరుపతి-641607.
కార్పొరేట్ ఆఫీసు: కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి.కెల్కర్ మార్గ్, ఆర్.జి.గడ్కరి చౌక్, దాదర్ (వెస్ట్), ముంబయి-400028.

స్వాధీనతా ప్రకటన
అనుబంధం-4 (స్థిరాస్తి కొరకు) రూల్ 8(1)

ఏదైతే, క్రింది సంతకందారు **ఓంకార అసెట్స్ రికన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (ఓఎఆర్‌పిఎల్)** యొక్క అధీకృత అధికారిగా, కంపెనీ అనునది కంపెనీల చట్టం, 1956 యొక్క నియమాల క్రింద ఇన్‌కార్పొరేట్‌చేయబడినది మరియు ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ("ది సార్ఫసీ యాక్ట్, 2002") యొక్క సెక్షన్ 3 క్రింద అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ)తో నమోదుచేసుకొని ఉన్నది, దాని సిఐఎన్ నం.:యు67100టిజడ్2014పిటిసి020363 కలిగియుండి మరియు దాని రిజిస్టర్డు ఆఫీసు: **9, ఎం.పి.నగర్, 1వ వీధి, కొంగు నగర్ ఎక్స్‌టెన్షన్, తిరుపూర్-641607** మరియు కార్పొరేట్ ఆఫీసు: కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి.కెల్కర్ మార్గ్, ఆర్.జి.గడ్కరి చౌక్, దాదర్ (వెస్ట్), ముంబయి-400028 వద్ద కలిగియుండి, ఓంకార పిఎస్-26/2021-22 యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యంతో వ్యవహరిస్తూ, **అసైన్‌మెంట్ అగ్రిమెంట్ తేది 25.01.2022** ఆధారంగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 5 క్రింద పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పిహెచ్‌ఎఫ్‌ఎల్)(గతంలో మగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) నుండి క్రింది సెక్యూరిటీస్‌తో దిగువ పేర్కొన్న **బ్రహ్మేశ్వర రావు యాల్లమంద తిరివీది (రుణగ్రహీత)మరియు హిమ బిందు తిరివీధి (సహ-రుణగ్రహీత)** పూర్తి బకాయి యొక్క అన్ని హక్కులు, టైటిల్స్& వడ్డీని ప్లస్ దానిపై వాస్తవ వడ్డీ/రియలైజ్డ్ వడ్డీతో ట్రస్ట్ సేకరిస్తుంది.

మరియు ఏదైతే, ఒంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (ఓఎఆర్‌పిఎల్) యొక్క అధీకృత అధికారి, ఒంకార పిఎస్ 26/2021-22 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యం మేరకు బకాయి మొత్తాలను రికవరీచేయుటకు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని మరియు ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద **తేది: 15.06.2024 నాటి డిమాండ్ నోటీసు** జారీచేసి, నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా చెల్లించు తేదీ వరకు ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొ॥వాటితోపాటు కాంట్రాక్చువల్ రేటున, వాస్తవ వడ్డీ/దానిపై రియలైజ్డ్ వడ్డీని తిరిగి చెల్లించవలసిందిగా **బ్రహ్మేశ్వర రావు యాల్లమంద తిరివీది (రుణగ్రహీత)మరియు హిమ బిందు తిరివీధి (సహ-రుణగ్రహీత)** లను నోటీసులో పేర్కొనబడిన **15.06.2024** నాటికి సరాసరి మొత్తాలు **రూ. 52,75,635 పై.లు (రూపాయలు యాభై రెండు లక్షల డెబ్బై ఐదు వేల ఆరు వందల ముప్పై ఐదు పైసలు మాత్రమే)లు** ప్లస్ ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొ॥వాటిని పూర్తి చెల్లించువరకు వడ్డీతో చెల్లించవలసిందిగా కోరబడినది.

రుణగ్రహీత& సహ-రుణగ్రహీత సార్ఫసీ యాక్టు యొక్క సెక్షను 13(2) క్రింద **తేది: 15.06.2024 నాటి నోటీసు** ప్రకారం మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, **ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి, సార్ఫసీ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (12) క్రింద అపాయింట్‌చేసి, దిగువ పేర్కొన్న తేదీలలో ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించినట్లుగా ఆస్తిని **19 అక్టోబర్, 2024**న స్వాధీనంచేసుకున్నారు.

ప్రత్యేకించి రుణగ్రహీత& సహ-రుణగ్రహీతలు మరియు సర్వజనులును ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు అట్టి ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **ఓంకార అసెట్సు రీకనుస్ట్రక్షను ప్రైవేటు లిమిటెడు** దీని సామర్థ్యంలో ఓంకార పిఎస్-26/2021-22 ట్రస్ట్‌గా, కార్పొరేట్ ఆఫీసు: కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి.కెల్కర్ మార్గ్, ఆర్.జి.గడ్కరి చౌక్, దాదర్ (వెస్ట్), ముంబయి-400028 వారికి **15.06.2024** నాటికి **రూ. 52,75,635 పై.లు (రూపాయలు యాభై రెండు లక్షల డెబ్బై ఐదు వేల ఆరు వందల ముప్పై ఐదు పైసలు మాత్రమే)లు** ప్లస్ అక్యూర్డ్ వడ్డీ/రిలీజ్‌కాని దానిపై వడ్డీ, కాంట్రాక్చువల్ రేట్లుతోపాటు ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొ॥వాటితో చెల్లించుటకులోబడి ఉంటుంది.

రుణగ్రహీత& సహ-రుణగ్రహీతలు సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులో గల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ 8 యొక్క నియమాలపై శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

పై ఖాతాలో & ఎవరైతే స్వాధీనంచేసుకున్న మా కంపెనీకి హైపోతికేటెడ్/ అసైన్డ్/ చార్జ్‌డ్/తాకట్టు ఆస్తులు/ అసెట్స్ వివరాలు ఇందు దిగువ పేర్కొనబడినవి.

షెడ్యూలు ఎ- ఆస్తి యొక్క షెడ్యూలు

స్థిరాస్తి వివరాలు: చిరునామా: డోర్ నం.4-8-306/2, డి.నం.226, కొరిటిపాడు, టి.ఎస్.నం.335, బ్లాక్ నం.6, పాత ఎంపిఎన్ నం.1, పాత అసెస్మెంట్ నం.7297/డి, కొత్త అసెస్మెంట్ నం.37073, గుంటూరు మున్సిపల్ పరిధులు, గుంటూరు-522005. యజమాని: బ్రహ్మేశ్వర రావు యలమంద తిరివీధి.

అధీకృత అధికారి
తేది: 19.10.2024
ప్రదేశం: గుంటూరు
ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున
(దీని సామర్థ్యంతో ఓంకార పిఎస్ 26/2021-22 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తుంది)

భౌతిక స్వాధీనత నోటీసు

ICICI Bank


శాఖ కార్యాలయం : ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హళ్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560 068

ఏదైతే దిగువసంతకందారు అయిన ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్తి దిగువసంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర సం.	రుణగ్రహీత పేరు / లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ / భౌతిక స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది / డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	చింత రాంబాబు / చింత భవాని / LBGTR00005710674	(లోన్ డాక్యుమెంట్/ఆస్తి డాక్యుమెంట్‌లో వివరించిన ప్రకారం గుంటూరు జిల్లా- 522017, పొన్నూరు రోడ్డు, ఎల్‌పిడి కాలనీ మెయిన్ రోడ్డు, పొన్నూరు రోడ్డు, 6వ లైన్, ఎల్‌పిడి కాలనీ, డో.నం.1171, కొత్త డో.నం.70-9-1349 వద్ద దక్షిణం వైపు ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ బేరింగ్ డో.నం.1171 మింజుమోల్ నం.21, పట్టా 9-04 సెంట్లు. గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, సిటీ ప్లానర్స్ రీ సర్వే టిఎస్ఎ నం.6302/2020-21/జి1, ఎఫ్ఎల్ఆర్ నం.1061/2020 ఎండోర్స్‌మెంట్ డో.నం.1171/1, గుంటూరు జిల్లా, గుంటూరు ఉపజిల్లా, గుంటూరు సిటీ, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో కలపబడని మరియు టౌన్ సర్వే నిర్వహింబడని ఐ.పి.డి. క్రింది విధమైన హద్దులు : (కొలిచే ఏరియా తో కలిపి అన్నీ సౌలభ్య హక్కులు ఈ సరిహద్దుల పరిధి 151 చ.గ.లు. లేదా 126.25 చ.మీ.లు. మీకు విక్రయించబడిన ఖాళీ స్టోరేజ్ ప్రదేశం మరియు స్వాదీనం చేసుకున్నది. ఉత్తరం : పమిడిది కృష్ణారావు స్థలం సరిహద్దు 50.9 అ.లు., దక్షిణం : పమిడి కృష్ణారావు స్థలం సరిహద్దు 50.3 అ.లు., తూర్పు : 25 అ.లు. వెడల్పు రోడ్డు 27 అ.లు., పడమర : కల్లా సరస్వతి ఆస్తి సరిహద్దు 27 అ.లు./ భౌతిక స్వాధీనత 16.10.2024	17/08/2023 Rs. 33,10,586.00/-	గుంటూరు

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.
తేది : 22 అక్టోబరు, 2024
ప్రదేశం : గుంటూరు
అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, తరపున





మీకోసం

బంగాళదుంపలను ఉడికించేటప్పుడు నీటిలో ఒక స్పూన్ నూనె వేస్తే త్వరగా ఉడుకుతాయి.

జీవన సౌరభం

ఇంటినిండా మంచి పుస్తకాలు ఉన్న ఇంట్లోని పిల్లలు ఎప్పటికీ పేదవారు కారు.

సింహం - తాబేలు



సింహానికి ఆకలి దంచేస్తుంది. వేటాడదామంటే ఎక్కడా జంతుసంచారం లేదు. బాగా దాహం వేసింది. చెరువు దగ్గరకు వెళ్లింది. అక్కడ నీళ్లు తాగుతుండగా తాబేలు కనపడింది. అది అప్పుడే చెరువులోంచి బయటకు వచ్చింది. ఆకలి మీదున్న సింహం తన పంజాతో దానిపై దాడి చేసింది. ప్రమాదాన్ని ముందే పసిగట్టిన తాబేలు చటుక్కున తల, కాళ్లను డొప్పలోకి దాచుకుంది. తాబేలు అలా లోపలికి వెళ్లిపోవడం సింహానికి అసలు నచ్చలేదు. ఎలాగైనా దాని అంతు చూడాలనుకుంది. పదే పదే డొప్పపై పంజా విసిరింది. ఎన్ని ప్రయత్నాలు చేసినా తాబేలు బయటికి రాలేదు.

తన గుహలోకి తీసుకెళ్లి ఇంకా బలంగా పంజా విసరాలని సింహం నిర్ణయించుకుంది. తాబేలును నోట కరుచుకుని గుహ వైపు దారితీసింది. తాబేలుకు భయం వేసింది. ఏం చేయాలో తోచలేదు. తాబేలును గుహలోకి తెచ్చిన సింహం, తాబేలును చంపాలని విశ్వప్రయత్నం చేసింది. పెద్ద పెద్ద జంతువులను చంపిన తనకు చిన్న ప్రాణిని చంపలేకపోవటం అవమానంగా అనిపించింది. ఎన్నిసార్లు ప్రయత్నించినా తాబేలును ఏమీ చెయ్యలేక అలసిపోయింది. బండపై విశ్రాంతి తీసుకోసాగింది.


పరిస్థితిని గమనించిన తాబేలు తలను కొద్దిగా బయటపెట్టింది. సింహాన్ని ఉద్దేశించి 'నిన్ను చూస్తుంటే జాలేస్తుంది. నువ్వు ఆకలి తీర్చుకోవటానికి నాలాంటి చిన్న ప్రాణే దొరికిందా! నువ్వు నన్ను చంపలేవు. ఈ డొప్ప మా జాతికి గొప్ప రక్షణ కవచం. నువ్వు మళ్లీ మళ్లీ ఎన్ని ప్రయత్నాలు చేసినా నన్నేమీ చేయలేవు. ఈ విషయం ఎవరైనా చూసినా .. విన్నా నవ్వుతారు. నన్ను చంపటంలో విఫలమయ్యావని మిగతా జంతువులకు తెలిస్తే అడవిలో చులకన అయిపోతావు. ఏ జంతువూ నిన్ను లెక్కచేయదు. నీ పరువు పోతుంది. ఆలోచించుకో!' అన్నది.

తాబేలు మాటలకు సింహం ఆలోచనలో పడింది. 'అయితే ఏం చెయ్యమంటావు' అని అడిగింది. దానికి తాబేలు 'నువ్వు నన్ను గుహలోకి తేవటం ఏ జంతువూ చూడలేదు. తక్షణం నన్ను చెరువు వద్ద వదిలిపెట్టి నీ పరువు కాపాడుకో!' అన్నది. సింహానికి దాని మాటలు నిజమే అనిపించాయి. తాబేలును చెరువులో వదిలెయ్యటమే మంచిదనుకుంది. ఎలాగైతే దానిని తీసుకొచ్చిందో అలాగే ఎవరూ చూడకుండా చెరువులో వదిలిపెట్టింది.

– తమ్మవరపు వెంకట సాయి సుచిత్ర,
94923 09100.


దారి చూపండి

పిల్లలూ, గోపీ తన ఫ్రెండ్స్‌తో బయలుదేరి మధ్యలో దారి తప్పిపోయాడు. కాస్త అతనికి దారి చూపి సాయం చేయరూ!



నేను గీసిన బొమ్మ






జె.ఛరీష్ రెడ్డి,
6వ తరగతి,
అరవింద హైస్కూల్,
కుంచనపల్లి, గుంటూరు జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

అవగాహన కల్పించాలని..



కలలుగన్న జీవితం కళ్లముందే కుప్పకూలిన యువతులు అక్కడ ఎందరో ఉన్నారు. వారంతా యాసిడ్ దాడి బాధితులు. దాడి చేసిన గాయం కంటే దాని తాలూకు చికిత్సలు, వాటి వల్ల ఏర్పడిన మచ్చలే వారి ఒంటిని కప్పేశాయి. మెడ, మొండెం కలిసిపోయి, కన్నంతా లొట్టిపోయి, మూతంతా వంకరపోయి.. శరీరమంతా ముడతలుగా కూడుకుపోయి .. అటువంటి వారి సాధారణ జీవితం కోసం అహర్నిశలు పాటుపడుతోంది 'ఛాన్స్' అనే ఓ స్వచ్ఛంద సంస్థ. యాసిడ్ దాడుల నిర్మూలనకై పదేళ్లుగా విస్తృతంగా కృషి చేస్తున్న ఆ సంస్థ తాజాగా ఓ ప్రతిపాదన చేస్తూ బాధితులందరినీ ఒక్కచోట చేర్చింది. ఇక నుండి అంటే 2025 ఫిబ్రవరి 4 నుండి ప్రతి ఏడాది యాసిడ్ దాడుల అవగాహన దినోత్సవాన్ని నిర్వహించుకోవాలని అక్కడ హాజరైనవారంతా తీర్మానించుకున్నారు. ఆ సమావేశంలో ఒక్కొక్కరిది ఒక్కో కథ. ఆ కథల మధ్య ఎన్నో కఠోర వాస్తవాలు ప్రతి ఒక్కరినీ ఆలోచనల్లో పడేస్తాయి.



జూలీకి ఐదేళ్లప్పుడు తనపై యాసిడ్ దాడి జరిగింది. అది అనుకోకుండా జరిగిన ప్రమాదం. భార్యపై కోపంతో ఉన్న భర్త ఆమెపై యాసిడ్ పోయాలనుకున్నాడు. కానీ అది జూలీపై పడింది. 'అమ్మ మీద కోపంతో నాన్న ఆ రోజు రాత్రి ఇంటికి వచ్చాడు. మద్యం మత్తులో ఉన్న నాన్న నిద్రపోతున్న నన్ను చూసి అమ్మ అనుకుని యాసిడ్ పోశాడు. బాధ తట్టుకోలేక బాగా ఏడ్చాను' అని చెబుతున్న జూలీకి దాడి వల్ల మెడ, మొండెం కలిసిపోయాయి. ఆ చిన్నారి శరీరం ఎన్నో శస్త్రచికిత్సలు భరించాల్సి వచ్చింది. ఇప్పటికీ జూలీ పూర్తిగా కోలుకోలేదు. మెరుగైన వైద్యం కోసం 'ఛాన్స్' తనని నోయిడాలోని ఫతేపూర్‌కి తరలించింది.



ఆశ కోల్పోలేదు..

కాజల్.. ఉత్తరప్రదేశ్ నివాసి. చిన్నప్పటి నుండి ఐఎఎస్ అధికారి కావాలని కలలు కంది. కానీ, రెండేళ్ల క్రితం తను పదో తరగతి చదువుతున్నప్పుడు స్నేహితుడు తనపై యాసిడ్ దాడి చేశాడు. ప్రేమించాలని వెంటపడుతూ, కాదంటోందని ఓ అర్ధరాత్రి తన ఇంటికి వెళ్లి మరీ ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు.

ఆ గాయాల నుండి కాజల్ ఇంకా కోలుకోలేదు. చదువు అర్థంతరంగా ఆగిపోయింది. అయినా తను జీవితం మీద ఆశలు కోల్పోలేదు. ఎలాగైనా చదువుకోవాలనుకుంటోంది. తన అభిలాషని అర్థం చేసుకున్న అధికారులు ఇటీవల అంటే అక్టోబరు 14న ఓ కార్యక్రమంలో భాగంగా తనని ఒక్క రోజు జిల్లా మెజిస్ట్రేట్ బాధ్యతల్లో ఉంచారు.

కాజల్‌కి ఇది గొప్ప అవకాశం. 'దాడి జరిగిన రోజు నేను చాలా భయపడ్డాను. కానీ ఏ రోజూ నా ఆశను చంపుకోలేదు. ఎప్పటికైనా నా కల నెరవేర్చుకుంటాను' అని కాజల్ ఆ రోజు చెప్పిన మాటలు అక్కడ ఉన్నవారందరితో కరతాళధ్వనులు చేయించాయి.

గది నుండి బయటికి రావడం లేదు

రూప ఒంటరి మహిళ. కూతురే ఆమె సర్వస్వం. ఫరీదాబాద్‌లో నివసిస్తోంది. తనపై జరిగిన దాడిని ఆమె ఇలా వివరిస్తోంది. 'నా సొంత కుటుంబసభ్యులే మాపై దాడి చేశారు. నా ముఖం వాళ్లకి చూపించకుండా, అక్కడి నుండి పారిపోవాలని అలా చేశారు. కానీ నేను వాళ్ల కళ్లముందే తిరుగుతున్నాను. దాడి చేసిన వాళ్లు సిగ్గుపడేలా ధైర్యంగా జీవిస్తున్నాను. కానీ నా కూతురు ఆ బాధ నుండి తేరుకోవడం లేదు. బాగా చదువుకునేది. గాయాలతో పాడైపోయిన ముఖంతో స్కూలుకు రావద్దన్నారు. దీంతో తన గది నుండి బయటికి రావడం లేదు' అని చెబుతూ కన్నీళ్లపర్యంతమైంది రూప.

ఎన్నో విషయాలు.. మరెన్నో వాస్తవాలు..

ఆ సమావేశానికి హాజరైనవారందరిదీ ఒక్కో దీనగాథ. బాధితుల పక్షాన నిలబడిన సంస్థ నిర్వాహకులు ఆశిష్ శుక్లా తమ పరిశీలనకొచ్చిన పలు అంశాలను సమావేశంలో ఇలా వివరించారు. 'చాలా మంది బాధితులంతా శారీరక గాయాల కంటే మానసిక గాయాలతో కుంచించుకుపోతున్నారు. వారికి గొప్ప మద్దతు కల్పించాలి. న్యాయపరంగా, మానసికంగా అండగా నిలబడాలి. సమాజంలో వారిని చూసే దృష్టికోణం మారాలి' అంటున్నారు.

బాధితుల్లో ఎక్కువ మంది పేదలే..

బాధితుల్లో ఎక్కువశాతం మంది మహిళలే. దాడి జరుగుతున్నప్పుడు చేతులు అడ్డుపెట్టుకోవడం వల్ల, ముఖం, చేతులు బాగా దెబ్బతింటున్నాయి. చాలా కేసుల్లో బాధితులు వరుసగా శస్త్రచికిత్సలు చేయించుకోవాలి. వీటికి బాగా ఖర్చు అవుతుంది. ఒక్క హాస్పటల్లోనే ఈ సదుపాయాలన్నీ ఉండవు. రాష్ట్రాలు మారి మరీ వైద్యం చేయించుకోవాలి. ప్రభుత్వం అందించే రూ.3 లక్షల నష్టపరిహారం వారి ప్రాథమిక పరీక్షలకే సరిపోతోంది. ఆ తరువాత బాధితు లంతా తమ సొంత ఖర్చులతోనే నెట్టుకురావాలి. ఈ నేపథ్యంలో 'ఛాన్స్' చేసిన సర్వేలో కొన్ని వాస్తవాలు ముందుకొచ్చాయి. 200 మంది బాధితుల్లో 93 శాతం మంది వార్షిక ఆదాయం రూ.లక్షన్నరకి మించి లేదు. 83 శాతం మంది 35 ఏళ్ల లోపువారే. 85 శాతం మంది బాధితులు మహిళలు, పిల్లలు. వీరంతా సాధారణ జీవితం గడపాలంటే ఎంత డబ్బు! ఎన్ని సంవత్సరాలు వెచ్చించాలి!



సుప్రీం తీర్పు ఏం చెబుతోంది..

2013లో సుప్రీంకోర్టు బహిరంగ యాసిడ్ అమ్మకాలను నిషేధిస్తూ తీర్పు చెప్పింది. ఈ మార్గదర్శకాలు కచ్చితంగా పాటించాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. యాసిడ్ క్రయవిక్రయాల దగ్గర ఐడి ప్రూఫ్ తప్పనిసరి చేయాలని చెప్పింది. అయితే.. తీర్పు వచ్చి ఇన్నేళ్లయినా దాడులు ఆగడం లేదు. యాసిడ్ ఎప్పుడు పడితే అప్పుడు, ఎక్కడ పడితే అక్కడ చాలా సునాయసంగా లభించేస్తోంది. ఈ తీవ్ర పరిణామాలపై అవగాహన కల్పించేందుకే 'ఛాన్స్' వచ్చే ఏడాది నుండి యాసిడ్ దాడి అవగాహన దినోత్సావాలు జరుపుకోవాలని పిలుపునిచ్చింది.

పక్కా ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు యాప్ ద్వారా సర్వే

- ఐదు రాష్ట్రాల ప్రాంతీయ సదస్సులో కేంద్రమంత్రి పెమ్మసాని
- యూనిట్ కాస్ట్‌ను కేంద్రం పెంచాలి : రాష్ట్ర మంత్రి పార్థసారథి

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

దేశంలో గృహ నిర్మాణ లబ్ధిదారులను గుర్తించేందుకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ ప్లస్ యాప్‌ను తీసుకొచ్చామని, ఈ యాప్ ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు సర్వే నిర్వహిస్తామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. పిఎం ఆవాస్ యోజనపై గుంటూరులోని ఒక హోటల్లో ఐదు రాష్ట్రాల ప్రాంతీయ సదస్సు సోమవారం జరిగింది. ఈ సదస్సులోనూ, అనంతరం విలేకర్ల సమావేశంలోనూ ఆయన మాట్లాడారు. ఐదు రాష్ట్రాల్లో పిఎం ఆవాస్ యోజన-గ్రామీణ పథకం కింద మంజూరైన రెండు కోట్ల గృహాలకు సంబంధించి లబ్ధిదారులను గుర్తించేందుకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ ప్లస్ యాప్‌తో సర్వే చేపడతారని తెలిపారు. నూతన టెక్నాలజీ ద్వారా అర్హులకు మాత్రమే లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోబోతున్నామని చెప్పారు. యాప్‌పై అధికారులకు అవగాహన కల్పిస్తామని, గత ఐదేళ్లలో నిలిచిపోయిన గృహాలను పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తామని తెలిపారు. ఇందుకు సంబంధించి సిబ్బందికి సాంకేతిక అంశాలపై శిక్షణ ఇస్తామన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ గృహ నిర్మాణ వ్యయం పెరిగినందున రాష్ట్రంలో ఉన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా యూనిట్ కాస్టు పెంచాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. క్షేత్ర స్థాయిలో గృహ నిర్మాణంలో కొంత ఇబ్బందులు ఉన్నాయని, దానికి ముఖ్య కారణంగా 2014లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇళ్ల నిర్మాణానికి రూ.2.50 లక్షలు ఇవ్వడంతోపాటు, ఎస్‌సి, ఎస్‌టిలకు అదనం రూ.50,000 నుంచి రూ 1,00,000 వరకు అందించారని తెలిపారు. గత ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలకు తగ్గించడంతోపాటు ఎస్‌సి, ఎస్‌టిలకు అదనపు ఆర్థిక సహాయాన్ని రద్దు చేసిందన్నారు. దీంతో, గృహనిర్మాణాలు కుంటుపడ్డాయన్నారు. గృహ నిర్మాణ మెటీరియల్ ధరలు పెరిగినందున కేంద్ర ప్రభుత్వం ఇచ్చే యూనిట్ కాస్ట్‌ను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏర్పడిన కాలనీల్లో మౌలిక సౌకర్యాల సమస్యలు ఉన్నాయని, వీటిని త్వరగా పరిష్కరిస్తామని చెప్పారు. ఇళ్ల నిర్మాణాలకు సిమెంట్‌ను రాయితీపై బస్తా సుమారు రూ.280కు అందిస్తున్నామని, ఇసుకను ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. ఈ సదస్సులో కేంద్ర గామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి సైలేష్‌కుమార్ సింగ్, రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్, రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ఎండి రాజాబాబు, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ చైర్మన్ తాతబ్బాయి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, మన రాష్ట్రంతో పాటు, తెలంగాణ, ఒడిశా, జార్ఖండ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల గృహనిర్మాణ శాఖ అధికారులు పాల్గొన్నారు.



ఐదు రాష్ట్రాల ప్రాంతీయ సదస్సు లో మాట్లాడుతున్న కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

విషమంగానే సహన పరిస్థితి

ప్రజాశక్తి-తెనాలి (గుంటూరు జిల్లా)



ఘటనకు బాధ్యుడైన నవీన్

ప్రేమికుడి చేతిలో దాడికి గురై అపస్మారకస్థితికి చేరిన యువతి పరిస్థితి ఇంకా విషమంగానే ఉంది. గుంటూరు జిల్లా వైద్యశాలలో చికిత్స పొందుతోంది. తెనాలి పట్టణంలోని ఐతానగర్‌కు చెందిన మధిర సహన... ఆమె ప్రియుడు కొల్లిపర మండలం వల్లభాపురానికి చెందిన నవీన్ చేతిలో దాడికి గురై ఆస్పత్రి పాలైన విషయం తెలిసిందే. బాధితురాలి తల్లి అరుణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు సోమవారం గుంటూరు జిల్లా వైద్యశాలకు వెళ్ళి సహన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితురాలి ఒంటిపై గాయాలను గుర్తించారు. ఘటన జరిగిన రోజున బాధితురాలి ఒంటిపై ఉన్న వస్త్రాల కోసం గాలిస్తున్నారు. నిందితుడు ఉపయోగించిన కారు, ఆ రోజు ఎక్కడికి వెళ్లారు, వారి మధ్య ఏం జరిగింది, భౌతిక దాడితోపాటు లైంగిక దాడి కూడా జరిగిందా? అనే కోణంలో విచారణ చేపట్టినట్లు సమాచారం.

ఎల్‌ఒసి జారీ కోర్టు ధిక్కారమే

- హైకోర్టులో సజ్జల పిటిషన్

ప్రజాశక్తి-అమరావతి

టిడిపి ఆఫీసుపై దాడి కేసులో తనపై కఠిన చర్యలేవీ తీసుకోవద్దని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిన తర్వాత పోలీసులు లుక్ ఔట్ సర్క్యులర్ (ఎల్‌ఒసి) నోటీసులు జారీ చేయడం కోర్టు ధిక్కారమే అవుతుందని వైసిపి నేత సజ్జల రామకృష్ణారెడ్డి సోమవారం కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేశారు. హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్, డిజిపి ద్వారకా తిరుమలరావు, గుంటూరు ఎస్‌పి ఎస్ సతీష్ కుమార్, మంగళగిరి రూరల్ సిఐ శ్రీనివాసరావును కోర్టు ధిక్కరణ కింద శిక్షించాలంటూ వారందరినీ వ్యక్తిగత ప్రతివాదులుగా పేర్కొన్నారు. ఎల్‌ఒసి జారీ కోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. కఠిన చర్యలు తీసుకోవద్దని తాను ఉత్తర్వులు జారీ చేసినందున, ఈ పిటిషన్‌ను మరో బెంచ్ విచారించడం సబబుగా ఉంటుందని జస్టిస్ బొప్పన వరాహ లక్ష్మీనరసింహ చక్రవర్తి అభిప్రాయపడ్డారు. పిటిషన్‌ను తగిన బెంచ్ ముందుంచాలని రిజిస్ట్రీని ఆదేశించారు.

చట్టసభ సభ్యులపై కేసుల సత్వర విచారణకు సూచనలు చేయండి

ప్రజా ప్రతినిధులపై కేసులను వేగంగా విచారణ జరిగేందుకు తగిన సూచనలు తెలియజేయాలని ఎజిని హైకోర్టు కోరింది. ఎంపి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర చట్ట సభ సభ్యులపై దాఖలైన కేసుల సత్వర విచారణకు సలహాలివ్వాలని కోరింది. కొన్ని కేసుల్లో హైకోర్టు స్టేలు ఉన్నందున వాటిలో ఏం చేయాలో చెప్పాలంది. ఆ స్టే ఎత్తివేత కోసం పిటిషన్లు దాఖలు చేయాలంది. విచారణను రెండు వారాలకు వాయిదా వేస్తూ జస్టిస్ కంచిరెడ్డి సురేష్ రెడ్డి, జస్టిస్ కొనకంటి శ్రీనివాసరెడ్డితో కూడిన ధర్మాసనం ఆదేశించింది. సుప్రీంకోర్టు ఇటీవల పలు మార్గదర్శకాల జారీ నేపథ్యంలో ప్రజాప్రతినిధులపై కేసులను ప్రత్యేక కోర్టుల్లో జరిగే విచారణ తీరును పర్యవేక్షించేందుకు హైకోర్టు బెంచ్ ఏర్పాటైంది. విజయవాడ ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టులో 78 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. వాటి విచారణ వివిధ దశల్లో ఉన్నాయని తెలిపింది. పలు కేసుల్లో హైకోర్టు స్టేలు ఇచ్చిందని గుర్తు చేసింది. దీంతో పైవిధంగా హైకోర్టు ప్రభుత్వాన్ని వివరణ కోరింది.

సత్తా చాటిన యువ భారత్

- యుఎఇపై ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం
- ఎమర్జింగ్ ఆసియాకప్

మస్కట్(ఒమన్): ఎమర్జింగ్ ఆసియా కప్‌లో భారత-ఎ జట్టు వరుసగా రెండో మ్యాచ్‌లోనూ విజయం సాధించింది. పాకిస్తాన్‌పై బోణీ కొట్టిన భారత-ఏ జట్టు సోమవారం యుఏఇపై ఏడువికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన యుఎఇ జట్టును భారత యువ బౌలర్లు కట్టడి చేశారు. రిషిక్ సలామ్(3/15), రమణ్‌దీప్ సింగ్(2/7) దెబ్బకు యుఎఇ జట్టు 16.5ఓవర్లలో 107పరుగులకే కుప్పకూలింది. యుఎఇ జట్టులో రాహుల్ చోప్రా(50) అర్ధసెంచరీకి తోడు కెప్టెన్ బసిల్ హమీద్(22) బ్యాటింగ్‌లో రాణించారు. ఆఖర్లో కెప్టెన్ బసిల్ హమీద్ రాణించడంతో యూఏఈ ఆ మత్రం స్కోర్ చేయగలిగింది. ఆ లక్ష్యాన్ని ఇండియా-ఎ జట్టు 10.5 ఓవర్లలో కేవలం మూడు వికెట్లు కోల్పోయి 111పరుగులు చేసి గెలిచింది. ఓపెనర్ అభిషేక్ శర్మ(58) అర్ధ సెంచరీకి తోడు కెప్టెన్ అభిషేక్ శర్మ(21) బ్యాటింగ్‌లో రాణించారు. చివర్లో బడోనీ(12నాటౌట్; 9బంతుల్లో ఫోర్, సిక్సర్) మ్యాచ్‌ను ముగించారు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన యుఎఇ 11 పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయింది. ఓపెనర్ మయాంక్ రాజేశ్ కుమార్(10)ను అన్షుల్ కాంబోజ్ పెవిలియన్ పంపాడు. ఆ తర్వాత రసిక్ దార్ సలాం, రమణ్‌దీప్ సింగ్‌లు యూఏఈ బ్యాటర్లను వణికించారు. ఈ ఇద్దరి జోరుతో 39 పరుగులకే సగం వికెట్లు పడ్డాయి. ఓవైపు వికెట్లు పడుతున్నా రాహుల్ చోప్రా(50; 50బంతుల్లో 2ఫోర్లు, 3సిక్సర్లు) అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. అతడికి కెప్టెన్ బసిల్ హమీద్ చక్కని సహకారం అందించాడు. దాంతో, యూఏఈ స్కోర్ వంద పరుగుల మార్క్ దాటింది. అయితే.. అర్ధ శతకం బాదిన రాహుల్‌ను నేహల్ వధేరా ఔట్ చేయడంతో 107 వద్ద ఆ జట్టు ఇన్నింగ్స్ ముగిసింది. ఈ గెలుపుతో భారత-ఎ జట్టు గ్రూప్-బిలో 4పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. బుధవారం జరిగే చివరి లీగ్ మ్యాచ్‌లో భారత యువ జట్టు ఆతిథ్య ఓమన్‌తో తలపడనుంది.



రమణ్‌దీప్ సింగ్‌ను అభినందిస్తున్న కెప్టెన్ తిలక్ వర్మ

రంజీల్లో పుజారా రికార్డు 'డబుల్'



పుజారా(234 పరుగులు)

రాజ్‌కోట్: టీమిండియా సీనియర్ ఆటగాడు ఛటేశ్వర్ పుజారా రంజీ ట్రోఫీల్లో డబుల్ సెంచరీలతో అదరగొడు తున్నాడు. భారతజట్టుతో పునరాగమనంపై కన్నేసిన నయావాల్ రంజీ ట్రోఫీలో రికార్డులు బద్ధలు కొడుతున్నాడు. సౌరాష్ట్ర తరఫున ఆడుతున్న పుజారా ఛత్తీస్‌గఢ్ బౌలర్లపై విరుచుకుపడి తొమ్మిదో డబుల్ సెంచరీ సాధించాడు. 348 బంతుల్లో 22 ఫోర్లతో పుజారా రెండొందలు కొట్టేసి.. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 18వ సారి ఆ ఘనతను సాధించాడు. పుజారా(234; 383బంతుల్లో 25ఫోర్లు, సిక్సర్)తో మెరిసాడు. ఈ క్రమంలోనే రంజీల్లో 9వ డబుల్ సెంచరీని పూర్తి చేసి రికార్డు పుటల్లోకెక్కాడు. తద్వారా హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన మాజీ ఆటగాడు పరాస్ డొగ్రా పేరిట ఉన్న రికార్డును సమం చేశాడు. అయితే.. న్యూజిలాండ్‌తో చివరి రెండు టెస్టులకు సెలెక్టర్లు అదే స్క్వాడ్‌ను కొనసాగించడంతో పుజారాకు అకవాశం లేనట్టే అనిపిస్తోంది. ఒకవేళ పుణేలోనూ పరిస్థితులు అనుకూలించని పక్షంలో.. ఢిల్లీ టెస్టుకు, ఆపై ఆస్ట్రేలియా పర్యటనకు పుజారాను ఎంపిక చేసినా చేయొచ్చు. ఛత్తీస్‌గడ్-సౌరాష్ట్ర జట్ల మధ్య జరిగిన రంజీ మ్యాచ్ డ్రా అయ్యింది. ఛత్తీస్‌గడ్ తొలి ఇన్నింగ్స్‌లో 7వికెట్ల నష్టానికి 578పరుగుల వద్ద ఇన్నింగ్స్‌ను డిక్లేర్డ్ చేయగా.. సౌరాష్ట్ర జట్టు చివరి రోజు ఆట ముగిసే సమయానికి 8వికెట్ల నష్టానికి 478పరుగులు చేసింది.

ఇక ఆంధ్రప్రదేశ్ జట్టు అనూహ్యంగా వికెట్ తేడాతో గుజరాత్ చేతిలో పరాజయాన్ని చవిచూసింది. 144పరుగుల లక్ష్యంతో చివరిరోజు బ్యాటింగ్‌ను ఆరంభించిన గుజరాత్ జట్టు 9వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఎలైట్ గ్రూప్-బిలో హైదరాబాద్ జట్టు కూడా 78పరుగుల తేడాతో ఉత్తరాఖండ్ చేతిలో ఓడింది.

దీపిక కుమారికి రజతం

ఫైనల్లో చైనా ఆర్చర్ చేతిలో ఓటమి



న్యూఢిల్లీ: భారత స్టార్ మహిళా ఆర్చర్ దీపికా కుమారి ఆర్చరీ వరల్డ్‌కప్ రజత పతకాన్ని కైవసం చేసుకుంది. సోమవారం జరిగిన మహిళల రికర్వ్ ఈవెంట్ ఫైనల్లో దీపిక కుమారి చైనాకు చెందిన అర్చర్ లి జియామన్ చేతిలో 0-6 తేడాతో ఓటమిపాలైంది. దీంతో రజత పతకానికే పరిమితమైంది. ఆర్చరీ వరల్డ్‌కప్ టోర్నీలో దీపికాకు ఇది ఐదో రజత పతకం కాగా.. 9పర్యాయాల్లో మొత్తం ఆరు పతకాలతో సత్తా చాటింది. 2011, 2012, 2013, 2015, 2024 ఎడిషన్లలో దీపికా రజత పతకాలు సాధించగా.. 2018 ఎడిషన్‌లో కాంస్యం సొంతం చేసుకుంది.

2025లో భారత్‌లో మూడు ఎటిపి ఛాలెంజర్ టూర్స్

బెంగళూరు: వచ్చే ఏడాది భారత్ వేదికగా మూడు ఏటిపి ఛాలెంజర్స్ టూర్ టోర్నమెంట్‌లు జరగనున్నట్లు భారత టెన్నిస్ సమాఖ్య(ఎఐటిఎ) ప్రకటించింది. బెంగళూరు వేదికగా ఫిబ్రవరి 10-16న, పూణేలో ఫిబ్రవరి 17-23న ఢిల్లీలో ఫిబ్రవరి 24 నుంచి మార్చి వరకు ఈ టోర్నమెంట్‌లు జరగనున్నట్లు ట్విటర్(ఎక్స్)లో సోమవారం పోస్ట్ చేసింది. చెన్నై వేదికగా తొలి టోర్నమెంట్ ఫిబ్రవరి 3నుంచి జరగనున్నట్లు ఆ ప్రకటనలో తెలిపింది. ఇక సుమిత్ నాగల్ చెన్నై ఓపెన్ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగనున్నాడు. ఎటిపి-100 ఈవెంట్‌లో 100లోపు ర్యాంక్ ఆటగాళు పాల్గొనున్నట్లు, విజేతకు 17,500 అమెరికన్ డాలర్ల ప్రైజ్‌మనీ, ఎటిపి-75 ఈవెంట్ విజేతకు 11,200 అమెకన్ డాలర్ల ప్రైజ్ మనీ అందజేయనున్నట్లు తెలిపింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68